సూర్య 18వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
బుధవారం | 11 సెప్టెంబర్ 2024 | విజయవాడ
సంపుటి 17 | సంచిక 281
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - వర్ష ఋతువు, భాద్రపద మాసం శుద్ధ అష్టమి సా.6.16, జ్యేష్ఠ సా.5.26, వర్జ్యం రా.1.38 నుంచి 3.16 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.30 నుంచి 12.18 వరకు

## పర్యావరణ హితానికి
# ప్రాధాన్యత



- ఆటోమొబైల్ ఉత్పత్తిదారుల సదస్సులో ప్రధాని మోడీ
- భారత ఆటోమొబైల్ రంగం ఇతరులకు ఆదర్శంగా నిలవాలి
- అధిక ఆర్థిక వృద్ధికి ఊతం, ఉత్తేజం కల్పించాలి
- 5లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రూపొందించడమే లక్ష్యం

వివరాలు-6లో

## 10 రోజుల సీఎం
# సుడిగాలి పర్యటన

- సహాయక చర్యలు
- బాధితులకు భరోసా
- వరద నష్టంపై కేంద్రానికి రూ. 6,880 కోట్లతో ప్రాథమిక నివేదిక
- సీఎం చంద్రబాబు నాయుడు

*భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో 10 రోజులు పాటు సీఎం చంద్రబాబు నాయుడు వరద ప్రభావిత ప్రాంతాల్లో సుడిగాలి పర్యటనలు చేసి, నిర్విరామంగా సహాయక చర్యలు చేపట్టి లక్షలాది మంది ప్రజలను భారీ విపత్తు నుండి కాపాడారు. విజయవాడ, గుంటూరు నగరాల్లో 37 సెం.మీల అసాధారణ వర్షపాతం నమోదైన నేపథ్యంలో ఓర్వకల్లులో పెన్షన్ల పంపిణీ పర్యటన రద్దు చేసుకొని ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని ముఖ్యమంత్రి కార్యాలయంగా మార్చుకొని 24/7 మంత్రులు, సిఎస్, డీజీపీ, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు సహా ఆయా శాఖల అధికారులతో సమీక్షిస్తూ ఎప్పటికప్పుడు సహాయ, పునరావాస చర్యలపై దిశానిర్ధేశం చేశారు.*



2లో



6లో

## సీతారాం ఏచూరి ఆరోగ్య పరిస్థితి విషమం

- ఎయిమ్స్‌లో వెంటిలేటర్‌పై ట్రీట్‌మెంట్
- ఆగస్టు 19 నుంచి చికిత్స పొందుతున్న సీతారాం ఏచూరి
- ఏచూరిని నిరంతరం పర్యవేక్షిస్తున్న డాక్టర్ల బృందం
- ఎక్స్ వేదికగా వెల్లడించిన సీపీఎం పార్టీ
- చికిత్సకు సానుకూలంగా స్పందిస్తున్న సీతారాం ఏచూరి

## అంతరిక్షం నుంచి మాట్లాడనున్న సునీత

- 13న ఎర్త్ టు స్పేస్ కాల్
- అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో న్యూస్ కాన్ఫరెన్స్ ఏర్పాటు
- జూన్ 5వ తేదీన అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకున్న సునీత
- జూన్ 14న తిరుగుపయనం కావాల్సి ఉండగా వ్యోమనౌకలో బయటపడ్డ లోపాలు
- మరింత కాలం అంతరిక్ష కేంద్రంలోనే గడపాల్సిన పరిస్థితిలో వ్యోమగాములు



6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## ఏలేరు వరద ముంపు ప్రాంతాల్లో
# పకడ్బందీగా సహాయక చర్యలు


- రైతులకు భరోసా కల్పించండి
- వైద్య సేవలపై ప్రత్యేక దృష్టిపెట్టాలి
- కాకినాడ జిల్లా అధికారులతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



2లో

*ఏలేరు వరద ముంపు ప్రభావితమైన 21 మండలాల్లోని 152 గ్రామాల్లో సహాయక చర్యలను పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కాకినాడ జిల్లా అధికారులను ఆదేశించారు. వరద ఉధృతిపై మంగళవారం జిల్లా కలెక్టర్, ఇతర అధికారులతో చర్చించారు. గొల్లప్రోలు ప్రాంతంలోని ముంపు, వరదలో చిక్కుకున్న రాజుపాలెం, కోలంక, సోమవరం, ఎస్.తిమ్మాపురం, వీరవరం, కృష్ణవరం, రామకృష్ణాపురం గ్రామాల్లోని పరిస్థితిపై పవన్ కళ్యాణ్ ఆరా తీశారు.*

## వచ్చే ఐదేళ్లలో...
# 5వేల సైబర్ కమాండోలు రెడీ



6లో

- సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ తొలి ఆవిర్భావ దినోత్సవంలో అమిత్ షా
- సీఎఫ్ఎంసీని జాతికి అంకితం చేసిన అమిత్ షా
- సైబర్ క్రైమ్ అరికట్టేందుకు అందుబాటులోకి నాలుగు ప్లాట్‌ఫామ్‌లు
- సైబర్ భద్రత లేకుండా దేశాభివృద్ధి సాధ్యం కాదు: అమిత్ షా

## ప్రజలు జలసమాధి కావాలని
# జగన్ కుట్ర

- వైసీపీ నాయకులు మాపైన తప్పుడు ప్రచారం
- అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయేలా పక్కా ప్లాన్ చేసిన వైసీపీ
- ప్రకాశం బ్యారేజ్ గేట్లను పడవలతో ఢీకొట్టాలని జగన్ ప్లాన్
- సంచలన వ్యాఖ్యలు చేసిన లోకేష్



2లో

## అంతా ఇంతే!





నెంబర్ వన్ స్థానానికి తీసుకు వస్తామన్న మీ మాట హుళక్కేనా?

## టీడీపీ - వైసిపి
# బురద రాజకీయాలు



3లో

- బుడమేరు వరదకు ఇద్దరు కారణమే
- ఒకరు కాంట్రాక్టులు ఇచ్చారట. మరొకరు వాటిని రద్దు చేశారట
- ఒకో కుటుంబానికి లక్ష పరిహారం ఇవ్వాలి-వైఎస్ షర్మిల రెడ్డి

## ఎట్టకేలకు పడవల
# తొలగింపు



3లో

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కృష్ణమ్మ ఎగువ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున వచ్చిన వరదల్లో బ్యారేజీ వద్దకు కొట్టుకువచ్చిన పడవుల తొలగింపు కార్యక్రమాన్ని అధికారులు ముమ్మరం చేశారు. ఈనెల 1వ తేదీన సుమారు 20 నుండి 50 టన్నుల బరువు ఉండే ఐదు పడవలు వరదనీటిలో కొట్టుకువచ్చి బ్యారేజీ వద్ద ఉన్న 67, 69, 70 గేట్లను బలంగా ఢీకొట్టాయి. పడవలు బలంగా 67, 69, 70 గేట్ల ఢీకొట్టడంతో అక్కడ ఉన్న కౌంటర్ వైట్లు దెబ్బతిన్నాయి.

## త్వరలో ఇరిగేషన్ కాలువల
# సమగ్ర సర్వే

- ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రత్యేక చొరవ
- విజయవాడ వరదల నేపథ్యంలో కాలువలు, డ్రైన్ల ప్రక్షాళనపై ప్రత్యేక దృష్టి
- చేపట్టాల్సిన పనులపై ప్రతిపాదనలు రూపొందించాలని ఇప్పటికే ఇరిగేషన్ అధికారులను ఆదేశించిన ముఖ్యమంత్రి
- రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ

వివరాలు-3లో





# రైల్వే మంత్రితో బండి సంజయ్ అత్యవసర భేటీ!

న్యూఢిల్లీ బ్యూరో ప్రతినిధి: హైదరాబాద్ లోని ఉప్పల్ రైల్వే స్టేషన్ ను అప్ గ్రేడ్ చేయాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కేంద్ర మంత్రి బండి సంజయ్ కోరారు. ఈ సందర్భంగా ఢిల్లీలో రైల్వే మంత్రి ని స్వయంగా కలిసి, వినతి పత్రం ను అందజేశారు బండి సంజయ్. ఈ భేటీలో ఉప్పల్ రైల్వే స్టేషన్ అప్ గ్రేడ్‌లో భాగంగా రైల్వే స్టేషన్ భవనం తో పాటు, ప్లాట్ ఫామ్ ను ఆధునీకరించాలని, ప్రయాణీకుల రాకపోకలకు సంబంధించిన సౌకర్యాలను మెరుగుపర్చాలని కోరారు.అలాగే, స్టేషన్లో సోలార్ ప్యానెల్ లను విస్తరించాలని, పార్కింగ్ సౌకర్యాలను ఎక్స్ ప్యాన్షన్ చేయాలని కోరారు. టికెట్ కౌంటర్, లగేజీ నిర్వహణ వ్యవస్థను కూడా మెరుగుపర్చాలని ఆ లేఖలో పేర్కొన్నారు. ప్రజలకు మేలు చేకూర్చే ఉప్పల్ స్టేషన్ ని త్వరగా ఆధునీకరించాలని, దానికి సంబంధించిన నిధుల ను కూడా విడుదల చేయాలని బండి సంజయ్ రైల్వే మంత్రిని కోరారు. దీంతో పాటు కరీంనగర్ నుండి హసన్ పర్తి వరకు 61.8 కిలోమీటర్ల మేర చేపట్టే కొత్త రైల్వే లైన్ కు రూ.1415 కోట్ల వ్యయం అవుతుందని, దీనికొరకు డీపీఆర్ కూడా సిద్ధం అయిందని మంత్రి తెలిపారు.అయితే ఈ అంశం రైల్వే బోర్డులో పెండింగ్ లో ఉందని, తక్షణమే ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలపాలని బండి సంజయ్ రైల్వే మంత్రిని కోరినట్లు తెలుస్తోంది.ఈ రైల్వే లైన్ పూర్తయితే కరీంనగర్ పార్లమెంటు పరిధిలో ఉన్న ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. దీంతో పాటు కరీంనగర్ నుంచి వరంగల్ మధ్య వాణిజ్య రవాణాకు సంబంధించి కనెక్టివిటీ పెరిగి ఆర్థికాభివృద్ధికి ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. దీంతో పాటు జమ్మికుంట స్టేషన్ వద్ద సౌత్ ఎక్స్ ప్రెస్ రైలు ఆగేలా తక్షణమే రైల్వే అధికారులను ఆదేశించేలా చర్యలు తీసుకోవాలని రైల్వే మంత్రిని బండి సంజయ్ కోరారు.

# 10 రోజుల సీఎం సుడిగాలి పర్యటన

● సహాయక చర్యలు ● బాధితులకు భరోసా

● వరద నష్టంపై కేంద్రానికి రూ. 6,880 కోట్లతో ప్రాథమిక నివేదిక ● సీఎం చంద్రబాబు నాయుడు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో 10 రోజులు పాటు సీఎం చంద్రబాబు నాయుడు వరద ప్రభావిత ప్రాంతాల్లో సుడిగాలి పర్యటనలు చేసి, నిర్విరామంగా సహాయక చర్యలు చేపట్టి లక్షలాది మంది ప్రజలను భారీ విపత్తు నుండి కాపాడారు. విజయవాడ, గుంటూరు నగరాల్లో 37 సెం.మీల అసాధారణ వర్షపాతం నమోదైన నేపథ్యంలో ఓర్వకల్లులో పెన్షన్ల పంపిణీ పర్యటన రద్దు చేసుకొని ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని ముఖ్యమంత్రి కార్యాలయంగా మార్చుకొని 24/7 మంత్రులు, సిఎస్, డీజీపీ, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు సహా ఆయా శాఖల అధికారులతో సమీక్షిస్తూ ఎప్పటికప్పుడు సహాయ, పునరావాస చర్యలపై దిశానిర్దేశం చేశారు. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా రికార్డు స్థాయిలో ప్రకాశం బ్యారేజ్ కు 11.43 లక్షల క్యూసెక్కుల వరద నీరు రావడం, బుడమేరుకు గండ్లు పడి విజయవాడ నగరంలోని 32 వార్డుల్లో పలు కాలనీలు నీట మునగడం బాధ కలిగించే విషయమే. కానీ సంక్షోభాన్ని సవాలుగా తీసుకొని సీఎం సమస్యకు పరిష్కారం చూపారు.. 9 రోజుల్లోనే విజయవాడ నగరాన్ని సాధారణ స్థితికి తీసుకురావడంలో సఫలీకృతమయ్యారు. సహాయక చర్యల పర్యవేక్షణ కోసం 32 డివిజన్లకు 32 మంది సీనియర్ ఐఏఎస్ అధికారులు, 179 సచివాలయాల్లకు 179 మంది ఇన్‌ఛార్జ్‌ల్ని నియ్మించి బాధితులకు అండగా నిలిచారు. 74 ఏళ్ల వయసును లెక్క చేయకుండా స్వయంగా వరద ప్రభావిత ప్రాంతాల్లో బోట్లు, జేసీబీల్లోనూ, కాలినడకన బురదలో పర్యటించి ప్రభుత్వం బాధితులకు అండగా ఉంటుందన్న సంకేతం పంపించారు. 2014లో విశాఖపట్నంలో హుద్ హుద్ తుఫాన్ సమయంలో అనుసరించిన ఉత్తమ విధానాలను అవలంభించి ఎప్పటికప్పుడు బాధిత ప్రజలతో స్వయంగా సమస్యలు తెలుసుకొని ఆ దిశగా పరిష్కారం చూపి బాధితుల్లో ఆత్మస్థైర్యం నింపారు.10 రోజుల పాటు నిరంతరాయంగా వరద ముంపునకు గురైన ప్రాంతాల ప్రజలందరికీ అల్పాహారం, మధ్యాహ్న, రాత్రి భోజనం, వాటర్ బాటిళ్లు, పాల ప్యాకెట్లు, బిస్కట్ ప్యాకెట్లు వంటివి మూడు పూటల పంపిణీ చేశారు. 30 ఆగస్టున ప్రారంభమైన భారీ వర్షాలు, వరదలపై వెంటనే అప్రమత్తమైన సీఎం రాష్ట్ర అధికార యంత్రాంగాన్ని పూర్తి సన్నద్ధం చేసి ప్రజలకు తగు సూచనలు చేస్తూ, అవసరమైన సహాయక చర్యలను చేపట్టి ప్రజలకు భరోసా కల్పించారు. పొంగే నదులు, వాగులు, వంకల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రజలను ప్రమాదాల బారిన పడకుండా కాపాడారు. భారీ వర్షాలు పడే ప్రాంతాలకు విపత్తు నిర్వహణ సంస్థ ద్వారా ప్రజల ఫోన్ లకు మెసేజ్ అలెర్ట్ పంపించి అప్రమత్తం చేశారు. ప్రభుత్వం చేపట్టిన తక్షణ ముందస్తు చర్యలవల్ల ఆస్తి, ప్రాణ నష్టాన్ని కనిష్టస్థాయికి నివారించగలిగారు. దురదృష్టవశాత్తు 31 మంది చనిపోయినప్పటికీ ఆయా కుటుంబాలకు త్వరితగతిన రూ. 5 లక్షల చొప్పున పరిహారం ప్రకటించి అండగా నిలిచారు. సహాయ పునరావాస చర్యల నిమిత్తం జిల్లాకు రూ.3 కోట్లు విడుదలకు చేపట్టిన చర్యలు సత్ఫలితాన్ని ఇచ్చాయి. గన్నవరం ఎయిర్ పోర్టు నుంచి బుడమేరు వరద ముంపు ప్రాంతాల్లోని కొల్లేరు వరకు సీఎం హెలికాప్టర్ లో ఏరియల్ సర్వే నిర్వహించారు. బుడమేరు, కొల్లేరు, ప్రకాశం బ్యారేజ్ దిగువ ప్రాంతాల్లో కృష్ణా నదీ లంక గ్రామాలను ఏరియల్ సర్వే చేసి సమస్య పునరావృతం కాకుండా వరద సమస్యలకు శాశ్వత పరిష్కారానికి ప్రణాళిక రూపొందిస్తున్నారు. ప్రకాశం బ్యారేజీ వద్ద 15 లక్షల క్యూసెక్కుల నీటి ప్రవాహానికి అనుగుణంగా బ్యారేజ్ సామర్థ్యాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పడం శుభ పరిణామం.

ప్రధాని నరేంద్ర మోదీతో హామీ ద్వారా రాష్ట్రానికి సాయం అందుతుందన్న భరోసాను బాధితుల్లో కల్పించారు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతో మాట్లాడి పదుల సంఖ్యలో పవర్ బోట్లు, డ్రోన్లు, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, నేవీ సిబ్బందిని రప్పించి సహాయక చర్యలను ముమ్మరం చేశారు. ఇతర రాష్ట్రాల నుండి కూడా అగ్నిమాపక వాహనాలను రప్పించి, అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో సహాయక చర్యలు చేపట్టి బాధితుల పక్షాన నిలిచారు. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ స్వయంగా వరద ప్రాంతాలను సందర్శించి ముఖ్యమంత్రి నేతృత్వంలో అధికార యంత్రాంగం చేపట్టిన సహాయ, పునరావాస చర్యలను ప్రత్యేకంగా అభినందించారు. కేంద్ర బృందం కూడా ముంపు ప్రాంతాల్లో పర్యటించి వరద వల్ల జరిగిన నష్టాన్ని స్వయంగా పరిశీలించింది. ఈ నేపథ్యంలో వరద నష్టంపై కేంద్రానికి రూ. 6,880 కోట్లతో ప్రాథమిక నివేదిక పంపించింది రాష్ట్ర ప్రభుత్వం. వరద ప్రభావిత ప్రాంతాల్లో హెలికాప్టర్లు, డ్రోన్ల ద్వారా బాధిత ప్రజలకు ఆహార పొట్లాలు, బిస్కట్లు, వాటర్ బాటిళ్లు, పాలు, మెడికల్ కిట్లు తదితర వస్తువులను సీఎం సరఫరా చేయించారు.. ప్రతి కుటుంబానికి 25 కిలోల బియ్యం, కిలో కందిపప్పు, కిలో చక్కెర, లీటర్ పామాయిల్, 2 కిలోల ఉల్లిపాయలు, 2 కిలోల బంగాళదుంపలు అందించాలని ఆదేశాలు జారీ చేసి ఉపశమన చర్యలు చేపట్టారు. కూరగాయ్ల ధరల పెరుగుదల నియంత్రణకు చర్యలు తీసుకొని రూ.2, రూ.5, రూ. 10 కే బాధితులకు కూరగాయలు అందించారు. వరదల సమయంలో ప్రజలు ఏం చేయాలి, ఏం చేయకూడదన్న అంశాలపై అవగాహన కల్పించేలా 5 లక్షల కరపత్రాల పంపిణీ చేసి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారు. ఫుడ్ స్టాక్ పాయింట్ గా ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంను వేదికగా చేసుకొని రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి కలెక్టర్లు, దాతలు, స్వచ్ఛంద సంస్థలు సమకూర్చిన ఆహారం, ఇతర వస్తువులను చిట్ట చివరి ప్రాంతంలోని చివరి వ్యక్తి వరకు సాయం అందించేందుకు పటిష్ట చర్యలు చేపట్టారు. వరదలు, భారీ వర్షాల వల్ల గృహాల్లో దెబ్బతిన్న వివిధ రకాల ఎలక్ట్రానిక్ వస్తువులను, ఇతర గృహోపకరణాలను మరమ్మత్తు చేసేందుకు అర్బన్ యాప్ కంపెనీ సహాయంతో చర్యలు ప్రారంభించింది. సంక్షోభాన్ని అవకాశంగా మలుచుకొని గిగ్ ఎకానమీ మరియు గ్రామస్థాయి టెక్నాలజీ బృందంతో కొత్తగా డిజిటల్ ఎంపవర్ మెంట్ సాధించాలని సీఎం వినూత్నంగా ఆలోచించి విజయవాడలో శ్రీకారం చుట్టాలని భావించారు. డ్రోన్ల సాయంతో వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించి నష్టం వివరాలను అంచనా వేయడం, నిఘా ఉంచడం, ఎక్కడెక్కడ గండ్లు పడ్డాయో గుర్తించి పూడ్చడం, బాధితులకు ఆహారం సరఫరా చేయడం, ప్రభావిత ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టడం, నష్టపోయిన వివరాలకు సంబంధించిన ఫోటోతో కూడిన ఆధారాలు బీమా సంస్థకు అందించేందుకు డ్రోన్లు వినియోగించారు. 40 కిలోల బరువును మోయగల డ్రోన్ లను తీసుకువచ్చి నిత్యావసర సరుకులు సైతం పంపిణీ చేయడం విశేషం. ఇతర జిల్లాల నుండి వచ్చే ఫుడ్ స్టాక్ ను ఎక్కడ స్వీకరించాలి? ఎక్కడెక్కడికి పంపించాలి? ఏ ఏ ప్రాంతాల్లో వాటి అవసరం ఉంది? ఇంటింటికి ఎలా పంపించాలి వంటి అంశాలన్నీ రియల్ టైమ్ లో ఆన్‌లైన్ కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షిస్తూ బాధిత ప్రజలకు అందించారు. ఐవీఆర్ఎస్ ద్వారా బాధితులకు అందుతున్న సహాయక చర్యలపై ప్రతిరోజూ ప్రజాభిప్రాయం స్వీకరించి సంతృప్తి స్థాయిని తెలుసుకొని తదనుగుణంగా చర్యలు చేపట్టారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షించేందుకు ప్రత్యేక అధికారులను నియమించి, ప్రత్యేక యాప్ ను అందుబాటులోకి తీసుకువచ్చి నిరంతరం సహాయక చర్యలను పర్యవేక్షించారు. వరదలతో ప్రజలు తీవ్రంగా నష్టపోయిన పరిస్థితుల్లో సాయం చేసేందుకు బ్యాంకర్లు, ఇన్సూరెన్స్ ఏజెన్సీలతో సమావేశం నిర్వహించి దెబ్బతిన్న వాహనాలకు త్వరితగతిన బీమా ఇవ్వాలని కోరారు. ప్రజలు కొనుగోలు చేసిన వస్తువులపై ఈఎంఐ విషయంలో బ్యాంకర్ల నుంచి ఒత్తిడి చేయకుండా ఆపగలిగారు. బీమా కంపెనీలు 10 రోజుల్లో క్లెయిమ్స్ పూర్తి చేసేలా సూచించారు. బుడమేరు వరద కారణంగా వేలాది ఇళ్లు, నీట మునిగిన వాహనాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు కోల్పోయిన వారికి భరోసా కల్పించారు. రాష్ట్రంలో భారీ వర్షాలు, వరద పరిస్థితులపై రాజ్ భవన్ కు వెళ్లి రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ను కలిసి వరద పరిస్థితిని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సహాయ, పునరావాస చర్యలను ముఖ్యమంత్రే స్వయంగా పర్యవేక్షించడాన్ని గవర్నర్ సైతం మెచ్చుకోవడం విశేషం. భారీ వర్షాలు, బుడమేరు గండ్లను విజయవంతంగా పూడ్చి బుడమేరు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా సీఎం చర్యలు తీసుకున్నారు. ప్రభుత్వ చర్యలను చెన్నై, సికింద్రాబాద్ నుండి వచ్చిన ఆర్మీ ఇంజనీరింగ్ విభాగం సైతం ప్రశంసించేలా శ్రమించారు. ప్రకాశం బ్యారేజీని అనుమానాస్పదంగా 5 పడవలు వెళ్లి బలంగా ఢీకొట్టడంతో కౌంటర్ వెయిట్లు విరిగాయి. అప్రమత్తమైన ప్రభుత్వం జలవనరుల శాఖ నిపుణుడు కన్నయ్యనాయుడును రప్పించి 15 రోజుల్లో పూర్తవుతుందనుకున్న కౌంటర్ వెయిట్లు ఏర్పాటు ప్రక్రియను కేవలం వారం లోపే చేపట్టి విజయవంతంగా పూర్తి చేసింది. ఈ సందర్భంగా బోటు ఘటనను సీరియస్ గా తీసుకుని దర్యాప్తుకు ఆదేశించి అనుమానితులను అరెస్ట్ చేసింది. భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో ముంపు ప్రాంతాల్లో విద్యుత్ బిల్లుల చెల్లింపులు, బకాయిల వసూలు ఒక నెల వాయిదాకు ఆదేశించారు. అదే విధంగా నష్టపోయిన ప్రతి ఇంటికి నష్టపరిహారం అందించేలా ఎన్యూమరేషన్ ప్రక్రియ ప్రారంభించి ప్రజలను ఆదుకునేందుకు సీఎం సర్వశక్తులు ఒడ్డుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి తోడ్పాటునిస్తూ వరద బాధితులను ఆదుకునేందుకు తమ వంతు సాయంగా ముఖ్యమంత్రి సహాయనిధికి రాష్ట్ర, రాష్ట్రేతర ప్రాంతాలతో సహా ఎన్ ఆర్ఐలు, రాజకీయ, వాణిజ్య, వ్యాపార, స్వచ్ఛంధ సంస్థలు, సినీ ప్రముఖులు, పలు కంపెనీలు, ఉద్యోగ సంఘాలు, మీడియా సంస్థలు, జర్నలిస్టు సంఘాలు, పాఠశాల విద్యార్థులు, ప్రజలు, ఇతర దాతలు పెద్ద ఎత్తున ముందుకు వచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తరవున దాతలందరికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. వరద సహాయక చర్యల్లో పాలుపంచుకున్న రాష్ట్ర మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు రాష్ట్ర అధికార యంత్రాంగానికి, కేంద్ర సిబ్బంది, ఆర్మీకి, రాష్ట్ర ప్రజలకు, మీడియా సిబ్బందికి మనస్ఫూర్తిగా ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలిపారు.

# దేశాభివృద్ధిలో తెలంగాణ కీలకం

● రుణ భారంతో ఇబ్బందులు ● దేశంలోనే తెలంగాణ యంగెస్ట్ ● ది ఫ్యూచర్ స్టేట్ ● కేంద్ర పన్నుల్లో రాష్ట్ర వాటాగా 41 శాతం నుండి 50 శాతానికి పెంచాలి

● ఎకానమీ పెంచడంలో కేంద్రానికి సహకరిస్తాం

● సీఎం రేవంత్ రెడ్డి




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: దేశంలోనే తెలంగాణ యంగెస్ట్ స్టేట్‌అని మా రాష్ట్రాన్ని ది ఫ్యూచర్ స్టేట్గా పిలుస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజాభవన్లో జరిగిన 16వ ఆర్థిక సంఘం సమావేశంలో రేవంత్ మాట్లాడుతూ దేశంలోనే తెలంగాణ వేగంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రమని పేర్కొన్నారు. మన దేశాభివృద్ధిలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. బలమైన పునాదులు, చక్కటి ఆర్థిక వ్యవస్థ ఉన్నప్పటికీ ఆర్థికంగా తెలంగాణ అనేక సవాళ్లను ఎదుర్కొంటోందన్నారు. భారీ రుణ భారం తెలంగాణకు సవాల్గా మారిందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. గత ఆర్థిక సంవత్సరం చివరి నాటికి రుణ భారం రూ.6.85 లక్షల కోట్లకు చేరుకుందన్నారు. ఇందులో బడ్జెట్ రుణాలతో పాటు ఆఫ్-బడ్జెట్ రుణాలు ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గత పదేళ్లలో మౌలిక ప్రాజెక్టులకు నిధుల సమీకరణకు ప్రభుత్వం భారీగా అప్పులు తీసుకుందని పేర్కొన్నారు. దీంతో ఇప్పుడు రాష్ట్ర ఆదాయంలో ఎక్కువ భాగం రుణాన్ని తిరిగి చెల్లించడానికే వెచ్చించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రుణాలు, వడ్డీ చెల్లింపులు సక్రమంగా నిర్వహించకపోతే రాష్ట్ర పురోగతిపై ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో రుణాల సమస్యను పరిష్కరించేందుకు మాకు తగిన సహాయం, మద్దతు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. రుణాన్ని రీ స్ట్రక్చర్ చేసే అవకాశం ఇవ్వాలని.. లేదా మాకు అదనపు ఆర్థిక సహాయాన్ని అందించాలని రేవంత్ పేర్కొన్నారు. కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు పంపిణీ చేసే నిధుల వాటాను 41% నుంచి 50%కి పెంచాలన్నారు. అన్ని రాష్ట్రాల తరవున ఈ డిమాండ్ను మీ ముందు ఉంచుతున్నామన్నారు. ఈ డిమాండ్ ను మీరు నెరవేర్చితే దేశాన్ని 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చాలని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఎంచుకున్న లక్ష్య సాధనకు తాము సంపూర్ణంగా సహకరిస్తామన్నారు. తెలంగాణను తాము ఒక ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామని రేవంత్ అన్నారు. తెలంగాణకు తగినంత సహాయం అందించాలని.. దేశాన్ని ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చడంలో మా వంతు బాధ్యతను నెరవేరుస్తామన్నారు. ఫిస్కల్ ఫెడరలిజాన్ని బలోపేతం చేయడంలో మీ మద్దతు కోరుతున్నామని తెలిపారు. తెలంగాణ ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేందుకు మీ సిఫారసులు ఉపయోగపడతాయని మేం నమ్ముతున్నామని రేవంత్ పేర్కొన్నారు.

# తెలంగాణ ఆర్థిక అభివృద్ధికి సహాయం అందించండి

● కేంద్ర ప్రయోజనాలు పొందడంలో రాష్ట్రాలకు ఇబ్బంది ● సర్ సెర్చ్ చార్జీల్లో వాటా ఇవ్వండి

● మౌలిక సదుపాయాలకు, సంక్షేమానికి సహకరించండి ● 41 శాతం నుండి 50 శాతానికి పెంచండి ● ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి సహాయం అందించాలని డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క 16వ ఆర్థిక సంఘాన్ని కోరారు. నేడు ప్రజా భవన్లో నిర్వహిస్తున్న 16వ ఫైనాన్స్ కమిషన్ సమావేశంలో భట్టి మాట్లాడుతూ.. పన్నుల నుంచి తెలంగాణకు వచ్చే ఆదాయం వాటాను 41% నుంచి 50% పెంచాలని కోరారు. రైతు భరోసా, రైతు రుణమాఫీ రాష్ట్రానికి జీవరేఖ లాంటివని.. ఈ రాష్ట్ర ప్రజలకు ఆర్థిక భరోసాలు, అధిక భద్రతను కల్పిస్తాయన్నారు. కేంద్ర పథకాలను వినియోగించుకోవాలంటే తరచూ కఠినమైన నిబంధనలు విధిస్తున్నారన్నారు. ఫలితంగా కేంద్ర ప్రాయోజిక పథకాలను పొందడంలో రాష్ట్రాలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయన్నారు. రాష్ట్రాలు తమ అవసరాలు కనుగుణంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను రూపొందించడానికి స్వయం ప్రతిపత్తిని అందించాలని భట్టి కోరారు. తెలంగాణ రాష్ట్రం కీలక దశలో ఉన్నదని... వేగంగా అడుగులు వేస్తోందన్నారు. గత ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి 6.85 లక్షల కోట్లకు పైగా రుణపాతంతో సతమతం అవుతున్నదన్నారు. సెస్సు, సర్ చార్జీల్లో రాష్ట్రాలకు వాటా ఇవ్వాలన్నారు. స్థూల పన్ను ఆదాయంలో రాష్ట్రాల వాటా తక్కువగా ఉన్నదని పేర్కొన్నారు. సంక్షేమ కార్యక్రమాలను బలోపేతం చేయడం మౌలిక సదుపాయాల కల్పన ద్వారా అంతరాలను పరిష్కరించడానికి అవకాశం ఉందన్నారు. ఇది తెలంగాణ డిమాండ్ కాదని.. అన్ని రాష్ట్రాలకు సంబంధించినదని పేర్కొన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రమని... చారిత్రిక కారణాల వల్ల అసమాన అభివృద్ధి ఇక్కడ ఉన్నదని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. తలసరి ఆదాయం ఎక్కువ ఉన్నప్పటికీ సంపద, ఆదాయం మధ్య పెద్ద అంతరం ఉందని వెల్లడించారు. ఇలాంటి అసమానతల మూలంగానే రాష్ట్ర సాధన ఉద్యమం ప్రారంభమైందన్నారు. సమానతల పరిష్కారానికి మౌలిక సదుపాయాలు, సంక్షేమ రంగంపై గణనీయంగా ఖర్చు చేయాల్సి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.

# ప్రజలు జలసమాధి కావాలని జగన్ కుట్ర

● వైసీపీ నాయకులు మాపైన తప్పుడు ప్రచారం ● అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయేలా పక్కా ప్లాన్ చేసిన వైసీపీ

● ప్రకాశం బ్యారేజ్ గేట్లను పడవలతో ఢీకొట్టాలని జగన్ ప్లాన్ ● సంచలన వ్యాఖ్యలు చేసిన లోకేష్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: మాజీ ముఖ్యమంత్రి వైసీపీ, అధినేత వైయస్ జగన్ పై ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్ సంచలన వ్యాఖ్యలు చేశారు. లక్షలాదిమంది ప్రజలను జల సమాధి చేసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంపై పగ తీర్చుకోవాలని జగన్ ప్రయత్నాలు చేశారని మంత్రి నారా లోకేష్ సంచలన వ్యాఖ్యలు చేశారు. జగన్ అనుకుంటే ఎంతకైనా తెగిస్తాడని, ఎంతకైనా ఒడిగడతాడని మంత్రి నారా లోకేష్ ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ లోనిన కూటమి ప్రభుత్వంపై విషం కక్కుతున్న వైసీపీ నాయకులు మాపైన తప్పుడు ప్రచారం చెయ్యడానికి సిద్ధం అయ్యారని మంత్రి నారా లోకేష్ మండిపడ్డారు. వైసీపీ కుట్రలు బయటపడకుండా ఆ పార్టీకి చెందిన నాయకులు ఇలా మా ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి నారా లోకేష్ ఆరోపించారు. లక్షలాది మంది జలసమాధి అయ్యేలా జగన్ కుట్ర పన్నారని అధికారుల దర్యాప్తులో బట్టబయలు అయ్యింద మంత్రి నారా లోకేష్ ఆరోపించారు.ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్ ఎక్స్‌లో చేసిన పోస్టు కలకలం రేపుతుంది. వైసీపీ పాలనలో అధికారం అడ్డం పెట్టుకున్న జగన్ ఇసుక మాఫియా కోసం అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయేలా చేసి సుమారు 50 మందిని చంపేశారని, అ ప్రాంతంలోని ఐదు ఊర్లు నామరూపాలు లేకుండా చేశారని ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్ ఆరోపించారు. అన్నమయ్య డాం కొట్టుకుపోయేలా పక్కా ప్లాన్ చేసిన వైసీపీ నాయకులు ఇప్పుడు అదే తరహాలో ప్రకాశం బ్యారేజ్ గేట్లను డీకొట్టడానికి పడవలు నదిలో వదిలేశారని మంత్రి నారా లోకేష్ ఆరోపించారు. విజయవాడతో పాటు పలు లంక గ్రామాలను నామరూపాలు లేకుండా చేసి లక్షలాది మంది ప్రజలను జల సమాధి చేయడానికి జగన్ చేసిన కుట్ర బట్టబయలు అయ్యిందని మంత్రి నారా లోకేష్ ఆరోపించారు. ప్రకాశం బ్యారేజ్ గేట్లను పడవలతో ఢీకొట్టాలని జగన్ ప్లాన్ చేస్తే ఆ ప్లాన్ ను వైసీపీ మాజీ ఎంపీ నందిగం సురేష్, వైసీపీ ఎమ్మెల్సీ తలశిల రఘురాం వాటిని అమలు చేశారని ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్ ఆరోపించారు. ప్రకాశం బ్యారేజ్ గేట్లను సంబంధించి విజయవాడ పోలీసులు ఇప్పటికే రామ్మోహన్, ఉషాద్రి అనే ఇద్దరిని అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి వైసీపీ నాయకుల ప్రమేయం ఉందా లేదా ? అని దర్యాప్తు చేస్తున్నామని ఇప్పటికే విజయవాడ పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తు జరుగుతున్న సమయంలో టీడీపీ సీనియర్ నాయకుడు, మంత్రి నారా లోకేష్ వైయస్ జగన్ పైన సంచలన వ్యాఖ్యలు చేయడం కలకలం రేపుతోంది.

ఏలేరు వరద ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలు

# పకడ్బందీగా చేపట్టాలి

● రైతులకు భరోసా కల్పించండి ● వైద్య సేవలపై ప్రత్యేక దృష్టిపెట్టాలి

● కాకినాడ జిల్లా అధికారులతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏలేరు వరద ముంపు ప్రభావితమైన 21 మండలాల్లోని 152 గ్రామాల్లో సహాయక చర్యలను పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కాకినాడ జిల్లా అధికారులను ఆదేశించారు. వరద ఉధృతిపై మంగళవారం జిల్లా కలెక్టర్, ఇతర అధికారులతో చర్చించారు. గొల్లప్రోలు ప్రాంతంలోని ముంపు, వరదలో చిక్కుకున్న రాజుపాలెం, కోలంక, సోమవరం, ఎస్.తిమ్మాపురం, వీరవరం, కృష్ణవరం, రామకృష్ణాపురం గ్రామాల్లోని పరిస్థితిపై శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆరా తీశారు. మాధవపురం, నవఖండ్రవాడల్లోని ప్రజలను అప్రమత్తం చేయడంతోపాటు సహాయక కేంద్రాలకు తీసుకువెళ్లాలని స్పష్టం చేశారు. పంచాయతీరాజ్, ఆర్. అండ్ బి. శాఖల పరిధిలో దెబ్బ తిన్న రహదారులకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేసేందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. వైద్య ఆరోగ్య సేవల సిబ్బందిని అప్రమత్తంగా ఉంచడంతోపాటు, తగినన్ని ఔషధాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అంటువ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాణ నష్టం కలగకుండా తగిన చర్యలు చేపట్టాలన్నారు. పంటలు మునిగిన రైతులకు అధికారులు భరోసా ఇచ్చి ధైర్యం చెప్పాలని, ముంపు తగ్గాక నష్టం వివరాల నమోదును వేగంగా చేయాలని స్పష్టం చేశారు. పశు సంపదకు నష్టం కలగకుండా చూడాలన్నారు.వరద తీవ్రతకుపడ్డ గండ్లు, ఫలితంగా పంట పొలాల మునకపై అధికారులు వివరాలు అందించారు. అధికార యంత్రాంగం చేపడుతున్న చర్యలను తెలిపారు. ప్రాథమికంగా ఉన్న అంచనా మేరకు 5485 హెక్టార్లలో వరి, 90.4 హెక్టార్లలో పత్తి పంటలు నీట మునిగాయని వివరించారు. ఇప్పటి వరకూ 2 వేల మందిని ముంపు ప్రాంతాల నుంచి సహాయక శిబిరాలకు, సురక్షిత ప్రాంతాలకు తరలించామన్నారు. అవసరమైన ఆహారం, తాగునీరు, మందులు అందించే ఏర్పాట్లు చేశామని వివరించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కార్యాలయం అధికారులు సోమవారం రాత్రి నుంచి ప్రతి గంటకు ఒకసారి వరద ఉధృతిపై సమాచారం తీసుకొంటూ పర్యవేక్షణ చేస్తున్నారు.

పీఏసీ చైర్మన్ నియామకంపై

# మంత్రి శ్రీధర్ ఆసక్తికర వ్యాఖ్యలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: పీఏసీ చైర్మన్గా అరికపూడి గాంధీ నియామకం పట్ల మంత్రి శ్రీధర్ బాబు ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుడిని పీఏసీ చైర్మన్గా నియమించినట్టు అర్థం చేసుకుంటున్నామన్నారు. రాజ్యాంగ స్ఫూర్తితో, రూల్ బుక్ ప్రకారమే స్పీకర్ నిర్ణయం తీసుకున్నారని భావిస్తున్నామన్నారు. స్పీకర్ నిర్ణయంలో తాము జోక్యం చేసుకోమన్నారు. స్పీకర్ విషయంలో కూడా అడ్డగోలుగా మాట్లాడడం మంచి పద్ధతి కాదన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలను బీఆర్ఎస్ ప్రభుత్వం కూల్చేసిందని వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వం పీఏసీ చైర్మన్గా ఎవరిని నియమించిందో అందరికీ తెలుసన్నారు. తాను బీఆర్ఎస్ పార్టీ సభ్యుడిని అని గాంధీ చెప్పుకున్నారని తాను బీఆర్ఎస్ నాయకుడిని అని గాంధీ చెప్తుంటే కాదని బీఆర్ఎస్ నాయకులు చెబుతున్నారన్నారు. ఆ పార్టీ నాయకుల మధ్య సఖ్యత లేకపోతే తాము ఏం చేస్తామన్నారు. పీఏసీ చైర్మన్కు ఆ పార్టీ నాయకులకు ఏమైనా సమస్యలు ఉన్నాయో తమకేం తెలుసని వ్యాఖ్యలు చేశారు. నియోజకవర్గ అభివృద్ధి కోసమే తాను సీఎంని కలిశా అని గాంధీ చెప్పారన్నారు. పొద్దున, మధ్యాహ్నం తేడా లేకుండా మాట్లాడేది ఇద్దరే అని కేటీఆర్, హరీష్ తప్పా ఆ పార్టీలో మాట్లాడే నాయకులే లేరా అని ప్రశ్నించారు. అసలు బీఆర్ఎస్ పార్టీలో ప్రజాస్వామ్యం ఉందా అని ప్రశ్నించారు. ఆ పార్టీలో ఇద్దరు తప్పా నాయకులు ఎవరూ లేరా అని నిలదీశారు. ఎమ్మెల్యే పార్టీ మార్పుపై హైకోర్టు ఇచ్చిన తీర్పుపై శ్రీధర్ బాబు స్పందిస్తూ.. కోర్టు పరిధిలో ఉన్న అంశాలని తాము మాట్లాడలేం కదా. కోర్టులను మేం తప్పకుండా గౌరవిస్తాం. ఏం చేయాలో హైకోర్టు చెప్పలేదు. నాలుగు వారాల్లో ప్రక్రియ మొదలు పెట్టాలని చెప్పింది. లెజిస్లేచర్ వ్యవస్థలో న్యాయ వ్యవస్థ జోక్యం ఎంత వరకు ఉంటుంది అనే అంశంపై చర్చ జరుగుతోంది.10 షెడ్యూల్ ప్రకారం ఇంత టైంలో నిర్ణయం జరగాలని చెప్పలేదు అని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

కాగా అసెంబ్లీ ప్రజా పద్దుల కమిటీ (పీఏసీ) చైర్మన్గా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ నియమితులయ్యారు. ఆయనతో పాటు అంచనాల కమిటీకి కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డిని, ప్రభుత్వరంగ సంస్థల కమిటీకి షాద్నగర్ ఎమ్మెల్యే కె.శంకరయ్యను చైర్మన్లుగా అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్కుమార్ నియమించారు. తెలంగాణ శాసనసభ, శాసనమండలి బిజినెస్ రూల్స్ ప్రకారం ఈ మూడు కమిటీలకు ఎన్నికలు జరిగినట్లు అసెంబ్లీ కార్యదర్శి నర్సింహాచార్యులు వెల్లడించారు. ప్రతి కమిటీకి శాసనసభ నుంచి 9 మంది, శాసనమండలి నుంచి నలుగురు ఎన్నికైనట్లు పేర్కొన్నారు. పీఏసీకి ఎన్నికైన సభ్యుల నుంచి అరికెపూడి గాంధీని, అంచనాల కమిటీకి ఎన్నికైన సభ్యుల నుంచి నలమాద పద్మావతిరెడ్డిని, ప్రభుత్వరంగ సంస్థల కమిటీకి ఎన్నికైన సభ్యుల నుంచి కె.శంకరయ్యను ఆయా కమిటీలకు చైర్మన్లుగా స్పీకర్ ప్రసాద్కుమార్ నియమించినట్లు తెలుపుతూ సోమవారం బులెటిన్ విడుదల చేశారని తెలిపారు.

# సభ్యత్వ నమోదును ప్రారంభించిన బిజెపి ఎంపీలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి; భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని భారతీయ జనతా పార్టీ ఎంపీలు డీకే అరుణ ఈటెల రాజేందర్ లు ప్రారంభించారు. భారతీయ జనతా పార్టీ మేడ్చల్ మల్కాజ్ గిరి (అర్బన్ ) జిల్లా సభ్యత్వ నమోదు ప్రారంభోత్సవ కార్యక్రమం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బాచుపల్లి కమ్యూనిటీ హాల్ లో జిల్లా కన్వీనర్ డాక్టర్ మల్లారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు ఎంపీ డి కె అరుణ, మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ లు ముఖ్య అతిధులు గా హాజరై సభ్యత్వ నమోదును ప్రారంభించారు. సమాజం లో ఉన్నతమైన వృత్తి లో ఉన్నవారు మరియు వివిధ కాలనీ అసోసియేషన్ సభ్యులు, ఆటో డ్రైవర్లు, యువత విద్యార్థులు పెద్ద ఎత్తున విచ్చేసి సభ్యత్వం తీసుకొని ముఖ్య అతిధుల నుండి సభ్యత్వ కార్డులు తీసుకోవడం జరిగింది.ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ ప్రతి భూత్ లో ఉన్న మొత్తం ఓట్ల ల్లో 70% ఓట్లు సభ్యత్వ నమోదు చేయవలసిన బాధ్యత ప్రతి కార్యకర్త పైన ఉంది అని తెలియ చేయడం జరిగింది. మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ ఎలక్షన్ సమయం లో ఎలా అయితే ఓటరు ఇల్లు ఇల్లు తిరుగుతారో అవిధంగా ఇప్పుడు ప్రతి ఒక్కరి ఇంటి కి వెళ్లి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొనాలని కోరడం జరిగింది. ఎంపీ డి కె అరుణ , ఎంపీ ఈటల రాజేందర్ కార్యకర్తలకు సభ్యత్వ నమోదు కార్యక్రమం పై దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ జనార్ధన్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు కొల్లి మాధవి, జయశ్రీ, డాక్టర్ ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పా రెడ్డి,ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శులు గిరివర్ధన్ రెడ్డి, నరహరి తేజ, విగ్నేష్ వివిధ రాష్ట్ర,జిల్లా పధాధికారులు, జిల్లా మాజీ అధ్యక్షులు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు పడవల తొలగింపు

**ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కృష్ణమ్మ ఎగువ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున వచ్చిన వరదల్లో బ్యారేజీ వద్దకు కొట్టుకువచ్చిన పడవుల తొలగింపు కార్యక్రమాన్ని అధికారులు ముమ్మరం చేశారు. ఈనెల 1వ తేదీన సుమారు 20 నుండి 50 టన్నుల బరువు ఉండే ఐదు పడవలు వరదనీటిలో కొట్టుకువచ్చి బ్యారేజీ వద్ద ఉన్న 67, 69, 70 గేట్లను బలంగా ఢీకొట్టాయి. పడవలు బలంగా 67, 69, 70 గేట్ల ఢీకొట్టడంతో అక్కడ ఉన్న కౌంటర్ వైట్లు దెబ్బతిన్నాయి. నీటి ప్రవాహం కూడా సుమారు 11 లక్షల 47 వేల క్యూసెక్కులకు చేరుకున్న నేపథ్యంలో దెబ్బతిన్న కౌంటర్ వైట్లు పునరుద్దించడం అధికారులకు కష్టంగా మారింది. నీటి ప్రవాహం పూర్తిగా తగ్గి రెండు లక్షల క్యూసెక్కుల లోపు చేరుకున్న నేపథ్యంలో సుమారు 17 టన్నుల బరువు ఉండే 3 కౌంటర్ వైట్లను తిరిగి యధాస్థానంలో కొత్త వాటిని బిగించారు. సలహాదారుడు కన్నయ్య నాయుడు పర్యవేక్షణలో డ్యామ్ సేఫ్టీ అధికారులు, ఇంజనీర్లు, బ్యారేజీ అధికారులు సిబ్బంది పర్యవేక్షణలో హైదరాబాద్ కు చెందిన ఒక ప్రైవేట్ సంస్థ ఈ కౌంటర్ వైట్లను బిగించింది. బ్యారేజీ వద్దకు వచ్చి బలంగా ఢీకొట్టిన పడవల అంశం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంసమైన నేపథ్యంలో పోలీసులు కేసు నమోదు చేసి, ఇందులో దాగి ఉన్న కుట్ర కోణాన్ని బయటకు తీసి ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. ఇదే సందర్భంలో బ్యారేజీ నీటి ప్రవాహానికి అడ్డంగా ఉన్న పడవలను తొలగించే కార్యక్రమాన్ని అధికారులు మంగళవారం చేపట్టారు. బ్యారేజీ వద్దకి ఐదు బొట్లు కొట్టుకుని రాగా, అందులోని ఒక చిన్న బోటు నీటి ప్రవాహంలో కిందుకు వెళ్లిపోయింది. ప్రస్తుతం ఉన్న నాలుగు బోట్లలో మూడు భారీ బోట్లు కాగా, ఒకటి మధ్య స్థితిగా ఉందని అధికారులు చెబుతున్నారు. నీటి ప్రవాహానికి అడ్డంగా ఉన్న పడవలు ఒక్కొక్కటి 20 నుండి 50 టన్నుల బరువు ఉన్న నేపథ్యంలో రెండు భారీ క్రేన్ల సహాయంతో వీటిని తొలగించే ప్రయత్నం చేశారు. డ్యామ్ సేఫ్టీ అధికారులు, అపార అనుభవం ఉన్న ఇంజనీర్ల, బ్యారేజీ అధికారుల సమక్షంలో 50టన్నుల బరువు ఉండే రెండు క్రేన్ల సహాయంతో బోట్లు తొలగించే కార్యక్రమం ముమ్మరంగా సాగుతోంది. ఈ బోట్లను మూడు విధాలుగా తొలగించేందుకు అధికారులు ప్లాన్లను సిద్ధం చేశారు.

ప్రస్తుతం బ్యారేజీకి అడ్డంగా ఉన్న బొట్లను సరిచేసి, గేట్ల ద్వారా దిగువకు పంపించే ప్రయత్నం చేస్తున్నారు. ఒకవేళ అది సాధ్యపడని పక్షంలో పడవులను రెండు భాగాలుగా గ్యాస్ కట్టర్లతో విభజించి వరద నీటిలో దిగువకు పంపించే ప్రయత్నం చేయనున్నారు. ఇది కూడా సాధ్యపడని పక్షంలో మూడవ ప్రయత్నంగా భారీ పంతులను తీసుకువచ్చి పడవలను కృష్ణానది ఎగువ ప్రాంతానికి లాక్కెళ్లే ప్రయత్నం చేయనున్నారు. మంగళవారం రాత్రి సమయానికి బోట్ల తొలగింపు ప్రక్రియ పూర్తి కాగలదని అధికారులు చెబుతున్నారు..

# త్వరలో ఇరిగేషన్ కాలువల సమగ్ర సర్వే

● గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రత్యేక చొరవ ● విజయవాడ వరదల నేపథ్యంలో కాలువలు, డ్రైన్ల ప్రక్షాళనపై ప్రత్యేక దృష్టి.
● చేపట్టాల్సిన పనులపై ప్రతిపాదనలు రూపొందించాలని ఇప్పటికే ఇరిగేషన్ అధికారులను ఆదేశించిన ముఖ్యమంత్రి
● రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ.

**ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి:** 200 ఏళ్ల కాలంలో ఎప్పుడూ లేని విధంగా భారీ వర్షాలు, కృష్ణానదికి పోటెత్తిన వరద, బుడమేరుకు పడిన గండ్లు.. వీటి కారణంగా విజయవాడ నగరంలో చాలా ప్రాంతాలు ముంపునకు గురయ్యాయని.. ఈ అనుభవం నేపథ్యంలో గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు త్వరలో ఇరిగేషన్ కాలువల సమగ్ర సర్వేను చేపట్టనున్నట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. మంగళవారం ఆయన ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్లోని మీడియా పాయింట్ వద్ద విలేకరులతో మాట్లాడారు. విజయవాడ వరదల నేపథ్యంలో కాలువలు, డ్రైన్ల ప్రక్షాళనకు పటిష్ట చర్యలు తీసుకోనున్నట్లు వివరించారు. అదేవిధంగా కాలువలు, డ్రెయిన్ల ఆధునీకీకరణకు చేపట్టాల్సిన పనులపై ప్రతిపాదనలు రూపొందించాలని ఇరిగేషన్ శాఖ అధికారులను ఇప్పటికే ఆదేశించడం జరిగిందని తెలిపారు. ఆక్రమణల తొలగింపునకు చట్ట ప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు వివరించారు. తగిన చర్యలు తీసుకునేందుకు ఇప్పుడున్న చట్టం సరిపోతుందని.. అవసరమైతే కొత్త చట్టం అయినా చేసేందుకు సిద్ధమన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో జరిగిన నష్టాలను అంచనా వేసేందుకు ప్రత్యేక బృందాలు ఎన్యూమరేషన్ చేస్తున్నాయని.. అవసరమైతే మరిన్ని బృందాలను పెట్టి త్వరితగతిన ప్రక్రియను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఒకవేళ ఎవరైనా ఇళ్ల వద్ద లేకపోతే వారు తిరిగి వచ్చిన తర్వాత ఎన్యూమరేషన్ చేయడం జరుగుతుందని.. ఎలాంటి ఆందోళన అవసరం లేదని స్పష్టం చేశారు. అన్ని ప్రాంతాలకు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడం జరిగిందని మంత్రి నారాయణ తెలిపారు.

**ఇంకా ఏమన్నారంటే...** పది రోజుల క్రితం విజయవాడ, పరిసర గ్రామాలు వరద ప్రభావానికి గురయ్యాయి. నగరంలోని 64 డివిజన్ల లో 32 డివిజన్లు ముంపునకు గురయ్యాయి. కొన్ని డివిజన్లలో 10 అడుగులు, 8 అడుగులు, ఆరడుగులు, నాలుగు అడుగుల వరకు నీళ్లు వచ్చాయి. - 200 సంవత్సరాలలో ఎన్నడూ లేని విధంగా ఒకేసారి ఇంత వర్షం రావడం, కృష్ణానదికి 11.43 లక్షల క్యూ సెక్కుల నీళ్లు రావడం, బుడమేరు గండ్ల ద్వారా వచ్చిన నీళ్లతో నగరానికి భారీ ఎత్తున నీళ్లు వచ్చి మనకకు గురైంది. స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కలెక్టర్ కార్యాలయంలోనే ఉండి సహాయక చర్యలకు మార్గ నిర్దేశం చేయడంతో పాటు ఎప్పటికప్పుడు వరద ప్రభావిత ప్రాంతాల్లో తిరిగి స్వయంగా పర్యవేక్షించారు. సహాయక చర్యల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేశారు. సింగ్ నగర్ వరద ముంపు ప్రాంతాన్ని పర్యటించినప్పుడు ప్రజలు ఇబ్బందులను గమనించి నగరం మళ్లీ సాధారణ స్థితికి చేరేవరకు విజయవాడ కలెక్టరేట్లోనే ఉంటానని చెప్పి.. రాత్రింబవళు పనిచేశారు. 32 డివిజన్లలో ఇప్పటికే 26 డివిజన్లలో నీళ్లు క్లియర్ చేశామని ఇంకా ఆరు డివిజన్లలో కొన్ని నీళ్లు ఉన్నాయి. ఈ డివిజన్లలో రేపు ఉదయం కల్లా నీళ్లు



పూర్తిగా పోయేలా అధికారులు, సిబ్బంది స్పెషల్ డ్రైవ్ కింద కృషి చేస్తున్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 7,500 మంది శానిటేషన్ వర్కర్స్, నగరంలో 3,000 మంది మొత్తం కలిపి 10,000 మంది శానిటేషన్ వర్కర్స్ రేయింబవళ్ళు పనిచేస్తున్నారు. అంత వరద నీరు వచ్చినా ప్రభుత్వం ప్రత్యేక చర్యలతో నష్టాన్ని చాలా వరకు తగ్గించగలిగింది. రోజుకు 12 లక్షల ఆహార ప్యాకెట్లు బాధితులకు అందించామని, ఒక్కో రోజు 8 లక్షలు, ఇంకో రోజు 6 లక్షలు నిన్న కూడా 3 లక్షల ఫుడ్ ప్యాకెట్స్ అందించాం. మొదట్లో 30 లక్షల వాటర్ బాటిళ్ళు, ఇంకో రోజు 26 లక్షలు, 20 లక్షలు, నిన్న 10 లక్షలు అందించాం. బిస్కెట్ ప్యాకెట్స్ మొదట్లో 12 లక్షలు, 10 లక్షలు, 8 లక్షలు, నిన్న 3 లక్షలు అందించాం. విద్యుత్తు, మంచినీటి సరఫరాను పునరుద్ధరించాం. నిన్న ఇచ్చిన వాటర్ కనెక్షన్లకు సంబంధించి మాత్రం ఈ నెల 12వ తేదీ వరకు నీటిని తాగడానికి, వంటకు ఉపయోగించవద్దని మైకుల ద్వారా అవగాహన కల్పిస్తున్నాం.గౌరవ ముఖ్యమంత్రి ఐవీఆర్ఎస్ ద్వారా, ఫిజికల్ మార్గాల ద్వారా, స్వయంగా ఫీడ్ బ్యాక్ తీసుకొని.. సమస్యలు ఏమైనా ఉంటే వెంటనే పరిష్కరించేలా క్షేత్రస్థాయిలో అధికారులకు సిబ్బందికి మార్గనిర్దేశం చేస్తున్నారు.

## వరద బాధితులకు ఎక్సైజ్ శాఖ ఉద్యోగుల విరాళం



**ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి:** విజయవాడ వరద బాధితులకు ఎక్సైజ్ శాఖ ఉద్యోగులు భారీ విరాళం ప్రకటించారు. ఎక్సైజ్ శాఖ కమిషనర్ నిశాంత్ కుమార్ ఐఏఎస్.. విజయవాడ కలెక్టర్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసి రూ.2.70 కోట్ల చెక్కును అందించారు. బాధితులకు తోడుగా నిలవడంలో తమ వంతు బాధ్యతగా ఒక్క రోజు వేతనాన్ని విరాళంగా ప్రకటించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏపీ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాబ్జీరావు, ఏపీ ఎగ్జిక్యూటివ్ అసోసియేషన్ అధ్యక్షులు బి.నరసింహులు, ఏపీ కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్ అసోసియేషన్ అధ్యక్షులు కోటయ్య, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# టీడీపీ - వైసిపి బురద రాజకీయాలు

● బుడమేరు వరదకు ఇద్దరు కారణమే ● ఒకరు కాంట్రాక్టులు ఇచ్చారట. మరొకరు వాటిని రద్దు చేశారట
● ఒకో కుటుంబానికి లక్ష పరిహారం ఇవ్వాలి-వైఎస్ షర్మిల రెడ్డి



**ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి** బుడమేరు వరద కారణంగా దాదాపు 7 లక్షల మంది నిరాశ్రయులయ్యారని, వారిని ఆదుకోవాలని ఏపీసీసీ చీఫ్ షర్మిల రెడ్డి డిమాండ్ చేశారు. వరదలకు రూ. 6800 కోట్లు నష్టం జరిగిందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఛెబుతున్నారని, అయితే కేంద్రం నుంచి ఇంత వరకు రూపాయి కూడా వరద సాయం అందలేదని మంగళవారం మీడియాకు వివరించారు. బీహార్ రాష్ట్రానికి రోడ్ల కోసం అని 10 వేల కోట్లు ఇచ్చారని, మరి ఆంధ్ర మీద కేంద్రానికి ఎందుకు సవతి తల్లి ప్రేమ అని ప్రశ్నించారు. ఇంతా నష్టం జరిగితే ప్రధాని మోడీ కనీసం రాలేదన్నారు. ఆయన దేశాలు పట్టుకొని తిరుగుతున్నారని, ఆంధ్ర ఎంపీలతో మోడీ అధికారం అనుభవిస్తున్నారని, ఇలాంటి విపత్తులో మోడీ కనీసం స్పందించలేదన్నారు.

**బీజేపీ చేసిన మోసం పై చంద్రబాబు సమాధానం చెప్పాలి**

బుడమేరు వరదకు టీడీపీ - వైసిపి లు బురద రాజకీయాలు చేస్తున్నాయని, వైఎస్ఆర్ హయాంలో బుడమేరు కి వరద రాకుండా ఆపరేషన్ కొల్లేరు చేపట్టారని, బుడమేరు కట్టలకు మరమత్తులు చేశారని చెప్పారు. వైఎస్ఆర్ మరణం తర్వాత బుడమేరు ను పట్టించుకున్న వాళ్ళు లేరన్నారు. ఇప్పుడు ఆపద వచ్చిందని ఒకరి మీద ఒకరు బురద జల్లుకుంటున్నారని విమర్శించారు. చంద్రబాబు మొదటి 5 ఏళు బుడమేరు ను ఎందుకు పట్టించుకోలేదన్నారు. చంద్రబాబు ఇచ్చిన కాంట్రాక్టు లను జగన్ ఎందుకు రద్దు చేశాడని ప్రశ్నించారు. బుడమేరు బురదకు ఇద్దరూ కారణమేన్నారు. ప్రతి ఇంటికి కనీసం లక్ష సహాయం ఇవ్వాలని కాంగ్రెస్ తరఫున డిమాండ్ చేస్తున్నానని చెప్పారు. చంద్రబాబు చిన్నపిల్లల దగ్గర నుంచి డబ్బులు తీసుకోవడం మానేసి కేంద్రం నుంచి 10 వేల కోట్లు సహాయం తీసుకు రావాలని కోరారు. .

## ఉచితంగా గ్యాస్ స్టవ్ ల మరమ్మతులు




**ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి:** రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో వంట గ్యాస్ సరఫరా సంస్థలు వరద బాధితుల కోసం విజయవాడ నగరం వరద ప్రభావిత ప్రాంతాలలో ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేశాయి. ఈ కేంద్రాల్లో వరద ముంపు ఇళ్లలోకి చేరడం వల్ల పాడయిన గ్యాస్ స్టవులను- గ్యాస్ సరఫరా సంస్థలకు చెందిన మెకానిక్స్ ఉచితంగా రిపేర్ చేస్తున్నారు. 6500 గ్యాస్ స్టవులను మరమ్మతు చేశారు. ఈ కేంద్రాలను రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పరిశీలించారు.

# వరద ప్రాంతాలలో ప్రైవేట్ మెడికల్ కాలేజీల సేవలు

● 5 ప్రైవేట్ మెడికల్ కాలేజీల యాజమాన్యాలతో ఎన్టీఆర్ కలెక్టరేట్లో సమావేశమైన మంత్రులు నారాయణ, సత్యకుమార్ యాదవ్
● ఒక్కొక్క మెడికల్ కాలేజీ నుండి 42 మంది డాక్టర్లు, స్పెషలిస్టులు, పీజీ స్టూడెంట్లను పంపించేందుకు అంగీకారం ● వారం రోజుల పాటు ప్రత్యేక వైద్య శిబిరాల్లో సేవలందించనున్న ప్రైవేట్ మెడికల్ కాలేజీలు ● ఇప్పటికే ఒక్కొక్క మెడికల్ కాలేజీ నుండి 30 మంది చొప్పున వరద బాధిత ప్రాంతాల్లో సేవలు

**ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి** వరద బాధిత ప్రాంతాల్లో స్పెషలిస్టు డాక్టర్ల సేవల్ని అందించేందుకు ప్రైవేట్ మెడికల్ కాలేజీలు ముందుకొచ్చాయి. ఇప్పటికే 30 మంది చొప్పున డాక్టర్లు, పీజీలు వరద బాధిత ప్రాంతాల్లో సేవలందిస్తుండగా అదనంగా మరో 42 మంది డాక్టర్లు, స్పెషలిస్టులు, సీనియర్ రెసిడెంట్లు, పీజీలను పంపించేందుకు అంగీకరించారు. ఎన్టీఆర్ కలెక్టరేట్లో మంగళవారం మునిసిపల్ శాఖా మంత్రి నారాయణ, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ నిర్వహించిన సమావేశంలో చిన్న అవుటుపల్లిలోని పిన్నమనేని సిద్దార్థ, చిన్న కాకానిలోని కాటూరి, ఏలూరులోని ఆశ్రమ్, మంగళగిరిలోని ఎన్ ఆర్ ఐ, ఇబ్రహీంపట్నంలోని నిమ్రా మెడికల్ కాలేజీల ప్రిన్సిపాళ్లు, కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతులు, ఆయా కాలేజీల ప్రతినిధులు పాల్గొన్నారు. వీరితో పాటు విజయవాడ సిద్ధార్థ మెడికల్ కాలేజీ, గుంటూరు జిజిహెచ్ కాలేజీల సూపరింటెండెంట్లు కూడా పాల్గొన్నారు. కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి నేతృత్వంలో జనరల్, పల్మనరీ, ఇఎన్టి, పిడియాట్రిక్స్, డెర్మటాలజీ కి చెందిన స్పెషలిస్టు డాక్టర్లు, పీజీలు, జనరల్ సర్జన్లతో కూడిన బృందాలు ప్రత్యేక వైద్య శిబిరాల్లో వరద బాధితుల కుటుంబాలకు 16 వార్డుల్లో వారం రోజుల పాటు సేవలందిస్తారు. ఒక్కో మెడికల్ కాలేజీకి రెండు వార్డులు చొప్పున కేటాయించారు. ఇప్పటికే కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్లు(సిహెచ్వోలు) వరద బాధిత ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి ఏయే ఆరోగ్య సమస్యలున్నాయో తెలుసుకునేందుకు సర్వే చేస్తున్నారు. మరో వైపు నీటి నిల్వల కారణంగా దోమల లార్వాలు వృద్ధి చెంది వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు యాంటీ లార్వా ఆపరేషన్ కూడా వైద్య ఆరోగ్య శాఖ చేపట్టింది. వరదలు ప్రారంభమైన నాటి నుండి ఉచిత వైద్య శిబిరాలు, 104 సంచార వాహనాల ద్వారా వైద్య సేవలతో పాటు ఇంటింటికీ అత్యవసర మెడికల్ కిట్లను కూడా వైద్య ఆరోగ్య శాఖ అందజేసింది. తాజాగా స్పెషలిస్టు డాక్టర్ల సేవల్ని కూడా అందించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వ మెడికల్ కాలేజీలతో పాటు ప్రైవేట్ మెడికల్ కాలేజీల సేవల్ని కూడా వినియోగించుకోవాలని నిర్ణయించింది. ఒక్కో ప్రైవేట్ మెడికల్ కాలేజీకి అనుబంధంగా ఉన్న నర్సింగ్ కాలేజీల నుండి 25 మంది చొప్పున నర్సింగ్ విద్యార్థుల సేవల్ని కూడా వినియోగించుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ నిర్ణయించింది. డాక్టర్లకు వీరు సహకరిస్తారు.

**వరద బాధితుల్లో మానసిక స్థైర్యాన్ని కలిగించాలి....మునిసిపల్ శాఖా మంత్రి నారాయణ** వరద బాధితుల్లో మానసిక స్థైర్యాన్ని కలిగించేలా వైద్యులు సేవలందించాలని మునిసిపల్ శాఖా మంత్రి నారాయణ ఈ సందర్భంగా కోరారు. ఎలాంటి ఆరోగ్య సమస్యలున్నా వైద్య సేవలందించేందుకు తామున్నామన్న భావన కల్పించాలన్నారు. ప్రైవేట్ మెడికల్ కాలేజీల యాజమాన్యాలు వరద బాధిత ప్రాంతాల్లో సేవలందించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. జక్కంపూడి, నున్న ప్రాంతాల్లో నెల్లూరు నారాయణ మెడికల్ కాలేజీ డాక్టర్లు, స్పెషలిస్టులు సేవలందిస్తారని మంత్రి తెలిపారు. డాక్టర్లు స్వయంగా వారి దగ్గరికి వెళ్లి సేవలందిస్తే 75 శాతం మేర వారికి మానసికంగా స్వాంతన కలుగుతుందని, మిగతా 25 శాతం మందుల వల్ల ఉపశమనం కలుగుందని మంత్రి అన్నారు.

**వార్డుకో స్పెషలిస్ట్ డాక్టర్ల బృందం....వైద్య తేరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్** 5 ప్రైవేట్ మెడికల్ కాలేజీల నుండి వచ్చే స్పెషలిస్టు డాక్టర్లు వార్డుకో బృందం చొప్పున సేవలందిస్తారని వైద్య సేవలందిస్తారని, దీన్ని బాధిత కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ కోరారు. ఆరుగురు స్పెషలిస్ట్ డాక్టర్లలో వార్డు సచివాలయానికొ ముగ్గురు స్పెషలిస్టులతో కూడిన బృందాలు సేవలందిస్తాయన్నారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం మేరకు వరద బాధిత ప్రాంతాల్లో వైద్య ఆరోగ్య శాఖ పూర్తి స్థాయిలో వైద్య సేవలందిస్తూ ముందుందన్నారు. ప్రైవేట్ మెడికల్ కాలేజీల స్పెషలస్టు డాక్టర్ల సేవల్ని అందించేందుకు యాజమాన్యాలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు మాట్లాడుతూ ప్రైవేట్ మెడికల్ కాలేజీలు తమవంతు సామాజిక బాధ్యతగా వరద బాధిత ప్రాంతాల్లో సేవలందించాలన్నారు. విపత్తులొచ్చినప్పుడు ప్రభుత్వ యంత్రాంగానికి ప్రైవేట్ యాజమాన్యాలు కూడా సహకరించాలన్నారు. సిహెచ్వోలు, ఏఎన్ ఎంలతో కూడిన బృందాలు ఇప్పటికే ఇంటింటి సర్వే చేస్తున్నాయని, ఈ సర్వే సమాచారం ఆధారంగా వైద్య శిబిరాల్లో స్పెషలిస్టు డాక్టర్లు చికిత్స అందిస్తారన్నారు. ఆరోగ్య కుటుంబ



సంక్షేమ శాఖ కమీషనర్ సి.హరికిరణ్ మాట్లాడుతూ ఆటోల ద్వారా స్పెషలిస్ట్ డాక్టర్లు ఏయే శిబిరాల్లో అందుబాటులో ఉంటారనే సమాచారాన్ని ఆయా వార్డు సచివాలయాల్లో తెలియజేస్తామన్నారు. వైద్య విద్య డైరెక్టర్ డాక్టర్ నరసింహం, ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ రాధికారెడ్డి, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్టేట్ నోడలాఫీసర్ విజయలక్ష్మి ఈ సమావేశంలో పాల్గొన్నారు.

**ఒక్కో మెడికల్ కాలేజీకి రెండేసి వార్డులు** ఏలూరు ఆశ్రమ్ మెడికల్ కాలేజీకి వార్డు నంబరు 60(వాంబే కాలనీ), వార్డు నంబరు 61( శాంతినగర్) లను, పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కాలేజీకి వార్డు నంబరు 56(చిట్టినగర్), వార్డు నంబరు 57(రాజరాజేశ్వరీ పేట), కాటూరి మెడికల్ కాలేజీకి వార్డు నంబరు 58(అజిత్ సింగ్ నగర్), వార్డు నంబరు 59(సింగ్ నగర్), ఎన్ ఆర్ ఐ మెడికల్ కాలేజీకి వార్డు నంబరు 62(ప్రకాష్ నగర్), వార్డు నంబరు 63(రాజీవ్ నగర్), నిమ్రా మెడికల్ కాలేజీకి వార్డు నంబరు 64(కండ్రిక), ఇబ్రహీంపట్నం, సిద్దార్ధ మెడికల్ కాలేజీకి వార్డు నంబరు 44(న్యూ జోజి నగర్), వార్డు నంబరు 45(రోటరీ నగర్), గుంటూరు ప్రభుత్వ మెడికల్ కాలేజీకి వార్డులు 46, 47(లంబాడీపేట), వార్డులు 54, 55 (వించిపేట) కేటాయించారు.

**ఉచిత వైద్య శిబిరాల్ని సందర్శించిన వైద్య తేరోగ్య శాఖ మంత్రి**

వరద ప్రభావిత ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాల్ని , 104 మొబైల్ మెడికల్ వాహనాన్ని మంగళవారం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సందర్శించారు. వాంబే కాలనీ హెచ్ బ్లాక్, పైపుల రోడ్ లలోని ఉచిత వైద్య శిబిరాలు , ఎన్టీఆర్ సర్కిల్ లో 104 మొబైల్ మెడికల్ వాహనాన్ని సందర్శించిన మంత్రి ఉచిత వైద్య శిబిరాలకు ఏయే ఆరోగ్య సమస్యలతో వస్తున్నారని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఆయాసం, దగ్గు, ఫంగల్ ఇన్ఫెక్షన్, చర్మ సంబంధిత సమస్యలతో బాధితులు వస్తున్నారని డాక్టర్లు మంత్రికి వివరించారు.

## చాకలి ఐలమ్మ స్ఫూర్తితో బీసీ ఉద్యమం

● దేశానికి స్వాతంత్రం వచ్చినాక బీసీలకు స్వతంత్రం పోయింది
● ఉస్మానియా యూనివర్సిటీ బీసీ పోరాటానికి కేంద్రం కావాలి



**తెలంగాణ బ్యూరో ప్రతినిధి:** సాకలి ఐలమ్మ స్ఫూర్తితో బీసీల రిజర్వేషన్ ఉద్యమానికి శ్రీకరం చుట్టాలని బీసీ ఆజాద్ యూత్ ఫెడరేషన్ అధ్యక్షుడు జక్కని సంజయ్ కుమార్ అన్నారు. మంగళవారం తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుల వేదిక ఆధ్వర్యంలో జరిగిన చాకలి ఐలమ్మ వర్ధంతి సభలో బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ హాజరై ప్రసంగించారు.కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో భాగంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని, బీసీ కుల గణన చేపట్టాలని తన ఆరోగ్య సూతిని లెక్కచేయకుండా ఆరోగ్య పరిస్థితి సహకరించకున్నా బీసీ రిజర్వేషన్ లక్ష్యంగా బీసీల హక్కులకై 9 రోజులు ఆమరణ నిరాహారదీక్షకు చేసిన బీసీ ఆజాద్ యూత్ ఫెడరేషన్ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ ని ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించినటువంటి చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి యువజన ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి హక్కులు మరియు బీసీల రిజర్వేషన్లపై కులగరణ చేపట్టాలని చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష మద్దతుగా మరియు భవిష్యత్తులో బీసీల హక్కులకై చేసే పోరాటాలకు సైతం మద్దతుగా ఉంటామని శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి యువజన నాయకులు కంచర్ల బద్రి, శంకర్,శరత్, ఉదయ్,చేరాల వంశీ తదితరులు పాల్గొన్నారు.

# మిలిటెంట్ ఉద్యమాలకు బీసీలు రెడి

● కులగణన జరిగితేనే బీసీలకు న్యాయం జరుగుతుంది ● రిటైర్డ్ ఐఏఎస్ అధికారి
● హైకోర్టు తీర్పుతోనైనా ప్రభుత్వం కళ్లు తెరవాలి ● బీసీ జనసభ అధ్యక్షుడు రాజారామ్ యాదవ్

**తెలంగాణ బ్యూరో ప్రతినిధి:** దేశవ్యాప్తంగా అనేకమంది బీసీలు ముఖ్యమంత్రి అయినప్పటికీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, కొత్తగా ఏర్పడిన తెలంగాణలో ఒక బీసీ కూడా ముఖ్యమంత్రి కాకపోవడం అత్యంత దురదృష్టకరమని జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య అన్నారు. మంగళవారం ఆర్మూరు పట్టణంలో ఎం.ఆర్. గార్డెన్స్ లో బీసీ చేసే రాష్ట్ర అధ్యక్షుడు రాజారాం యాదవ్ అధ్యక్షతన జరిగిన బీసీల సదస్సుకు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి.చిరంజీవిలతో పాటు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ కి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉండాలని అన్నారు. కామరెడ్డి బీసీ డిక్లరేషన్ హామీలను అమలు చేయించాలంటే బీసీలు ఐక్య పోరాటాలు చేయడమే ఏకైక మార్గమని చెప్పారు. బీసీలంతా ఐక్య పోరాటం చేస్తేనే సమగ్ర కులగణన, స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు సాధ్యమవుతాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కళ్ళు తెరిపించడానికి బీసీలంతా మిలిటెంట్ ఉద్యమాలకు సిద్ధం ఆయన పిలుపునిపించారు. దేశవ్యాప్తంగా కులగణన చేయకపోవడం వల్ల బీసీలు పెద్ద ఎత్తున నష్టపోయారని రిటైర్డ్ ఐ.ఏ.ఎస్. అధికారి టి.చిరంజీవులు అన్నారు. ఈ బీసీల జనాభా 50 శాతం ఉన్నప్పటికీ రిజర్వేషన్లు కల్పించడంలో ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యం చేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. పది శాతం కూడా జనాభా లేని ఒకటి, రెండు కులాలు 50 శాతం పదవులను అనుభవిస్తున్నాయని చిరంజీవులు ఈ సందర్భంగా గుర్తు చేశారు. జనాభా ప్రకారం న్యాయమైన వాటా బీసీలకు దక్కాలంటే సమగ్ర కులగణన ఒకటే మార్గమని అన్నారు. దీనికోసం కుల సంఘాలు, బీసీ సంఘాలు, వివిధ పార్టీలకు చెందిన బీసీ ప్రజా ప్రతినిధులు ఐక్య పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. రాబోయే 3 నెలల్లో సమగ్ర కులగణన చేయాలని హైకోర్టు ఇచ్చిన తీర్పు బీసీ జనసభ అధ్యక్షుడు రాజారామ్ యాదవ్ స్వాగతించారు. సమగ్ర కులగణన చేయాలని హైకోర్టు తీర్పు ఇవ్వడం.. గత మూడు నెలలుగా పోరాటం చేస్తున్న బీసీ జనసభ నాయకత్వానికి కొంత ఊరటనిచ్చిందని అన్నారు. బీసీల మద్దతుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాల్సిందేనని అన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయడంలో



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వచ్చిన నష్టమేంటని ఆయన ప్రశ్నించారు. గతంలో బీసీ రిజర్వేషన్లను అడ్డుకున్న చరిత్ర కాంగ్రెస్ పార్టీకి ఉందని అన్నారు. కాక కాలేల్కర్, మండల కమిషన్ రిపోర్టులను బుట్టదాఖలు చేసి, కాంగ్రెస్ ప్రధానులు నెహ్రూ ఇందిరాగాంధీ రిజర్వేషన్లను అడ్డుకున్న విషయాన్ని ఈ సందర్భంగా చేశారు. దీనివల్ల దేశంలో ఓబీసీలు పెద్ద ఎత్తున నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. మరోసారి బీసీలను మోసం చేసే కుట్రలు కాంగ్రెస్ పార్టీ చేస్తోందని అన్నారు. సముగ్ర కులగణన చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహిస్తే రాష్ట్రం అగ్నిగుండం అవుతుందని రాజారాం యాదవ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సమగ్ర కులగణన, స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్ల సాధన కోసం గత నాలుగు నెలలుగా రాజీలేని పోరాటం చేస్తున్న బీసీ జనసభతో కలిసి ఐక్య పోరాటానికి వివిధ సంఘాలు, పార్టీలకు చెందిన బీసీ ప్రజా ప్రతినిధులు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా 12 రోజులపాటు ఆమరణ నిరాహార దీక్ష చేసిన హిందూ బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్లను ఘనంగా సన్మానించారు.

## హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనానికి
# తెలంగాణ హైకోర్టు గ్రీన్ సిగ్నల్

● 'హైడ్రా'ను ప్రతివాదిగా చేర్చడానికి ఒప్పుకోని ధర్మాసనం

**హైదరాబాద్:** హైదరాబాద్‌లోని హుస్సేన్ సాగర్ లో వినాయక నిమజ్జనానికి తెలంగాణ హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఏటా తరహాలోనే ఈసారి కూడా హుస్సేన్ సాగర్‌లో గణేష్ నిమజ్జనాలను నిషేధించాలని మరోసారి హైకోర్టులో పిటిషన్ దాఖలైన సంగతి తెలిసిందే. ఈ మేరకు ఆ పిటిషన్‌పై మంగళవారం విచారణ జరిగింది. దీంతో హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనాలకు ధర్మాసనం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పిటిషన్ విచారణ సందర్భంగా హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనాలు చేయవద్దని, నీరంతా కలుషితం అవుతోందని పిటిషనర్ వాదనలు వినిపించారు. నిమజ్జనాల విషయంలో గతేడాది హైకోర్టు ఇచ్చిన తీర్పునే ఈసారి కొనసాగించాలని కోర్టును అభ్యర్థించారు. అంతేకాకుండా ప్రస్తుతం కీలకంగా ఉన్న 'హైడ్రా'ను కూడా ఇందులో ప్రతివాదిగా చేర్చాలని విన్నవించారు. అయితే, పూర్తి వాదనలు విన్న తర్వాత ధర్మాసనం 'హైడ్రా'ను ప్రతివాదిగా చేర్చడానికి ఒప్పుకోలేదు. చివరి నిమిషంలో కోర్టు ధిక్కరణ పిటిషనర్ సరికాదని కోర్టు తప్పుబట్టింది. అలాగే ఆ పిటిషన్‌ను ధర్మాసనం తిరస్కరించింది. దీంతో హుస్సేన్ సాగర్‌లో వినాయక నిమజ్జనాలకు గ్రీన్ సిగ్నల్ వచ్చినట్లు అయింది. "2021 ఆదేశాల ప్రకారం గణేష్ నిమజ్జనం చేయాలి. గత ఆదేశాల సమయంలో హైడ్రా లేదు. అలాంటప్పుడు ఇప్పుడెలా హైడ్రాను పార్టీ చేస్తాం. 2022 లో అధికారుల చర్యలపై తృప్తి చెంది రికార్డ్ చేసాం. పీవోపీతో విగ్రహాలు తయారు చేయడంపై నిషేధం ఇవ్వలేం. కానీ పీఓపీ విగ్రహాలు తాత్కాలిక పాండ్స్ లో నిమజ్జనం చేసుకోవచ్చు. పిటిషనర్ ప్రత్యేక ఆదేశాల కోసం రిట్ పిటిషన్ వేయవచ్చు" అని హైకోర్టు స్పష్టం చేసింది.

**ఉదయం నుంచి ఫ్లెక్సీలు** హైకోర్టు తీర్పు రాకముందే ట్యాంక్ బండ్‌పై కనిపిస్తున్న ఫ్లెక్సీలు ఉదయం నుంచి కలకలం రేపాయి. గణేష్ విగ్రహాల నిమజ్జనం హుస్సేన్ సాగర్‌లో చేయడం కుదరదని హుస్సేన్ సాగర్ రెయిలింగ్ కి ఫ్లెక్సీలు తగిలించారు. ఈ ఫ్లెక్సీలు తెలంగాణ పోలీసులు, జీహెచ్ఎంసీ కమిషనర్ ఏర్పాటు చేయించినట్లుగా అందులో ఉంది. ఇందులో భాగంగా ట్యాంక్ బండ్ మార్గంలో భారీగా ఇనుప కంచెలు కూడా భారీగానే ఏర్పాటు చేశారు. అక్కడికి క్రేన్లు, జేసీబీలు ఎలాంటి



అనుమతి లేదని స్పష్టం చేశారు. దీంతో వినాయక మండపాలు ఏర్పాటు చేసిన వారితో పాటు.. భక్తులు కూడా అయోమయానికి గురయ్యారు. తాజాగా హైకోర్టు నిమజ్జనాలకు అనుమతించడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.

ఒకప్పుడు ఊర్లను ఊర్లనే కబళించిన కలరా, క్షయ, రోగాలతోపాటు అంగవైకల్యం సంప్రాప్తించే పోలియో, కుష్టు రోగాలు, మరణానికి చేరువచేసే సిఫిలిసిస్, గనేరియా లాంటి వ్యాధులను సాంకేతికత అందుబాటులో లేని రోజుల్లో కూడా ఎంతో శ్రమపడి ఔషధాలు, టీకాలు కనుక్కొని వాటిని నిర్మూలించి ప్రాణాంతక వ్యాధులను నియంత్రణలోకి తేగలిగారు ఆనాటి విజ్ఞానులు. నేడు ప్రపంచదేశాల్లో చాలాచోట్ల నియంత్రణలేని ఆహారం, విచ్చలవిడి లైంగిక విధానం, అనేక రకాల పొల్యూషన్ల కారణంగా వైద్యానికి అందని కరోనా లాంటి కొత్త వైరస్లు పుట్టుకొచ్చి ప్రపంచ మానవాళి మనుగడకు సవాలు విసురుతున్నాయి. ఈ రోగాలన్నిటికీ ముఖ్య కారణమైన

## జీవన శైలి మార్చుకుంటేనే ఆరోగ్యం

శారీరక, పరిసరాల పరిశుభ్రతపై దృష్టి పెట్టక, జీవన విధానాన్ని ఆరోగ్యకరంగా మార్చుకోనివారు హాస్పిటల్స్లు లక్షలు ఖర్చుచేసుకుంటున్నారు. ఉదయం నిద్రలేచింది మొదలు రాత్రివరకు పరుగులు పెడుతున్న జీవన ప్రయాణంలో బ్రతుకు ప్రమాణాల గురించి పట్టించుకోకుండా కడుపే కైలాసంగా ఏది పడితే అది, ఎక్కడ పడితే అక్కడ తినడం, తినే ఆహారంలో పోషక విలువలను పాటించకపోవడంతో తాను కూర్చున్న కొమ్మను తానే నరుక్కున్నట్లుగా తమ ఆయుష్షు పరిధిని తామే తగ్గించుకుంటున్నారు. సాఫ్ట్వేర్ ఉద్యోగులైతే వర్క్ ఫ్రం హోమ్, మరికొంతమంది ఫోన్, లేదా టీ.వి.ల వీక్షణంతో అర్ధరాత్రిదాకా మేల్కొని నిద్రలేమితో వచ్చే విసుగుతో బి.పి, డిప్రెషన్ లాంటి వ్యాధుల బారిన పడుతున్నారు. దంతధావనంతో పనిలేని బెడ్ కాఫీలు, బయటినుంచి తెప్పుకుని తినే న్యాణ్యత లేని ఆయిల్తో చేసిన ఫాస్ట్ ఫుడ్స్ జీర్ణాశయ, గ్యాస్ సంబంధిత రోగాలు, నడకగాని, శారీరక శ్రమగాని చేయడానికి బద్ధకించే కొవ్వు పేరుకున్న ఊబకాయులు తెచ్చిన ఆర్థోపెడిక్ సమస్యలు, సమయం తీసుకోని హడావిడి స్నానం, అతిజాగ్రత్తలతో చర్మ సౌందర్యానికి వాడే అనేక రకాల సబ్బులు, కెమికల్ లోషన్స్ ద్వారా వచ్చే చర్మవ్యాధులు, రుచికోసం హోటల్స్ ద్వారా ఆర్డర్ పెట్టుకు తినే కల్తీ మసాలాతో తయారైన వంటకాలు, ఇవన్నీ మన మనో నియంత్రణ లేమి వల్ల వచ్చే వ్యాధులు. ఇక ధూమపానం, మద్యపానం, డ్రగ్స్ సేవనం లాంటి దుర్వ్యసనాలతో గుండె, ఊపిరి తిత్తులు, క్యాన్సర్, టి.బి. మధుమేహం. లాంటి వ్యాధులకు ఆహ్వానం పలుకుతున్నారు. ప్రాణం నిలుపుకోవడానికి లక్షలు ఖర్చుపెడుతున్నారు. ఇక ప్రభుత్వ పర్యవేక్షణ కొరవడి నల్లాల్లో ప్రవహిస్తున్న కల్తీ నీరు తాగడంతో డయేరియా, కలరా, డెంగీ, సరిపి లాంటి వ్యాధులు, దోమలవల్ల ప్రబలే వైరల్ జ్వరాలు శరీరాన్ని గుల్ల చేసి రక్తహీనత కలిగిస్తున్నాయి. ఇంటి పరిసరాల్లోనే చెత్త వేసుకోవడం, ఇంట్లో సామాన్లు ఎక్కడివక్కడ పడేయడం, వాడుకునే దుప్పట్లు, దిండ్లు, ధరించే బట్టల శుభ్రతను పాటించకపోవడం, మల మూత్ర విసర్జనలు సాఫీగా జరుగుతున్నది లేనిది గమనించలేకపోవడం అనేక వ్యాధులకు కారణం. ఆరోగ్యంగా బ్రతకడంపైన అవగాహన ఉంటే అనేక రోగాలకు దూరంగా ఉండవచ్చు. ముఖ్యంగా జిహ్వ చాపల్యాన్ని వదులుకోవాలి. మితాహారం తీసుకొని దానికి పరిమితమైన శ్రమ చేయాలి. ల్యాప్టాప్లు, కంప్యూటర్ల ముందు రోజుకు పన్నెండు గంటలకు పైగా పనిచేసేవారు కంటి జబ్బులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. చిన్న సమస్యను కూడా పెద్దదిగా చూసే మానసిక వత్తిడే కాకుండా పట్టించుకోనితనం కూడా అనారోగ్యానికి కారణమవుతుంది. రోగం వచ్చాక హాస్పిటల్ పాల్కై ఎన్ని లక్షలు ఖర్చుచేసినా పూర్తి ఆరోగ్యంగా ఉండలేము. మన శరీరం యొక్క పనితీరును, సామర్థ్యాన్ని మనమే గమనించుకోగలగాలి. వ్యక్తిగత దూరాన్ని పాటించాలి. డాక్టర్ సలహాలేని మందులు వాడడం మానేయాలి. భావోద్వేగాలను నియంత్రణలో ఉంచుకోవాలి. అనారోగ్యకర అసంబద్ధ నిర్ణయాలు మరణానికి చేరువ చేస్తాయి. శరీరం బాగా ఉండి మానసికంగా బలహీనంగా ఉన్నా సంపూర్ణ ఆరోగ్యం కాదు. శారీరక ఆరోగ్యం లేకపోతే మనకు మనశ్శాంతి కరువై, మన కుటుంబ సభ్యులు దానికి మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. దేనిలోనైనా పోటీతత్వంలో విజయాన్ని మాత్రమే కాంక్షిస్తే వత్తిడి తగ్గుతుంది. అసూయ అనేది అంటువ్యాధులకు మించిన రోగం. మనం ఆరోగ్యంగా ఉండడంతోపాటు సమాజ ఆరోగ్యాన్ని కాంక్షించినట్లయితే ప్రతి ఆరునెలలకు ఒకసారి అన్ని వైద్య పరీక్షలు చేయించుకుంటూ దురలవాట్లకు దూరంగా ఉంటూ, సోమరితనాన్ని వీడడం, టైమ్ సెన్స్ పాటించడం, పదుగురికి ఆదర్శంగా బ్రతకడం అలవాటుచేసుకుంటే అదే ఆరోగ్య భారతం!

**పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :**
**suryaeditpage@gmail.com**
SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బిసిలు కేవలం ఓటర్లేనా ?

- యూట్యూబ్ ఛానల్లు విమర్శలు చేయడాన్ని సహించమంటున్న కేటీఆర్
- ఆర్టీసీ బస్సుల్లో సీట్ల కోసం యూట్యూబ్ ర్ ల ప్రచారంపై అధికారపక్షం ఆగ్రహం
- ఇటీవల తెలంగాణ సీఎం ఈ ట్యూబ్, ఆ ట్యూబ్ అంటూ వ్యంగ్య అస్త్రాలు
- ఈ పరిస్థితుల్లో యూట్యూబ్ యూట్యూబ్ ర్లపై చర్యలు తప్పవా?

**కైలసాని శివప్రసాద్**
**9440203999**

నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వెనుకబడిన తరగతులకు చెందిన కులాల ప్రజల పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారయ్యింది.రాజకీయంగా,ఆర్థికంగా, సామాజిక పరంగా బిసిల పరిస్థితి నానాటికీ దిగజారిపోతుండడం బాధాకారం. రాజకీయ పార్టీలన్నీ బిసిలను ఓటర్లుగానే చూస్తున్నట్లు ప్రస్తుతం రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల వారి పరిస్థితి చూస్తే సామాన్యమానవునుకి సైతం అర్ధమవుతుంది. అందులో బిసిల పార్టీగా చెప్పుకునే తెలుగుదేశం పార్టీకి మినహాయింపు లేదనేది నిర్వివాదాంశం. తెలుగుదేశం పార్టీ ప్రారంభించిన నాటి నుంచి నేటి వరకు గత నలభై రెండు సంవత్సరాలుగా ఎన్నో వ్యయప్రయాసలకు లోనవుతూ కష్టనష్టాలకు వెరవకుండా బిసిలంతా మూకుమ్మడిగా సైకిల్ తొక్కుతున్న విషయం జగమెరిగిన సత్యం. నందమూరి తారక రామారావు 1982 లో తెలుగుదేశం పార్టీని స్థాపించారు. ఆసమయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 26 సంవత్సరాలుగా ఏకధాటిగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండేది.అదేసమయంలో రాష్ట్రంలో వాడ వాడలా కాంగ్రెస్ పార్టీతో పాటూ రెడ్డి సామాజిక వర్గ ఆధిపత్యం చాలా బలంగా ఉండేది.అప్పట్లో దేశంలోనే అత్యంత శక్తివంతమైన నాయకురాలిగా ప్రసిద్ధి చెందిన ఇందిరాగాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రాబల్యాన్ని మరియు రాష్ట్రంలో తిరుగులేని బలీయమైన శక్తిగా ఉన్న రెడ్డి సామాజిక వర్గ ఆధిపత్యాన్ని తట్టుకుని 1983 లో జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించింది. రాష్ట్రంలో సగానికి పైగా జనాభా ఉన్న వెనుకబడిన తరగతుల వారి సంపూర్ణ మద్దతే దానికి ప్రధాన కారణం. నాటి నుంచి నేటి వరకు దేశ రాజకీయలను శాసించే స్థాయికి తెలుగుదేశం పార్టీ చేరుకోవడం వెనుక ఉండే బలీయమైన శక్తి బిసిలే అని కచ్చితంగా చెప్పవచ్చు. అందువలనే తెలుగుదేశం పార్టీని బిసిల పార్టీగా సంభోదిస్తారు. అందుకు తగ్గట్టుగానే నందమూరి తారక రామారావు తన పాలనా సమయంలో బిసిలు రాజకీయంగా, ఆర్థికంగా,సామాజిక పరంగా బలపడేందుకు అనేక నూతన సంస్కరణలకు శ్రీకారం చుట్టడం విశేషం. రాజకీయంగా బిసిలకు రామారావు పెద్దపీట వేశారు. స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు కల్పించి యన్.టి.ఆర్ బిసిల హృదయాలలో శాశ్వితంగా నిలిచిపోయారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి పదవీ బాధ్యతలతో పాటూ తెలుదేశం పార్టీ పగ్గాలు 1995 లో నారా చంద్రబాబు నాయుడు చేపట్టారు. అప్పటి నుంచి కూడా బిసిలు గతంలో వలే తెలుగుదేశం పార్టీకి అండగా నిలబడ్డారు. నందమూరి తారకరామారావు నాయకత్వంలోని తెలుగుదేశం పార్టీకి బిసిలు 12 సంవత్సరాలు మద్దతు ఇవ్వగా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని టిడిపి కి గత మూడు దశాబ్దాలుగా బీసీలు నిరాటంకంగా మద్దతు ఇస్తూ ఉండడం గమనార్హం. యన్.టి.ఆర్ అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ ప్రారంభించిన నాటి నుంచి కే.ఇ.కృష్ణమూర్తి, యర్రం నాయుడు, యనమల రామకృష్ణుడు, చింతకాయల అయ్యన్న పాత్రుడు, దాడి వీరభద్రరావు, తూళ్ళ దేవేందర్ గౌడ్, తలసాని శ్రీనివాస యాదవ్ లాంటి శక్తివంతమైన బిసి నాయకులు అనేకమందికి ప్రభుత్వంలో, పార్టీలో అత్యధిక ప్రాధాన్యత ఉండేది. నారా చంద్రబాబు నాయుడు కూడా పార్టీ అధ్యక్షునిగా మరియు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి చాలా కాలం వరకు వారినే రాష్ట్రంలోని బిసిలకు ప్రతినిధులుగా మనుగడ సాగించారు. పర్యవసానంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా బిసిలు అప్పట్లో ఒక వెలుగు వెలిగారు.అసమయంలో బిసిలు అన్ని విషయాలలో ముందువరుసలో ఉండేవారు. అదేసమయంలో రామారావు బిసిల కొరకు అమలు చేసిన కార్యక్రమాలు కొనసాగించడంతో పాటూ వెనుకబడిన తరగతుల వారికి పార్టీలో, ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడూ అధిక ప్రాధాన్యతనిచ్చారు.2004 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఓటమి పొంది సుమారు పది సంవత్సరాలు పాటూ అధికారానికి దూరంగా ఉండింది.ఆసమయంలో జరిగిన 2004, 2009 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గౌరవప్రథమైన ఓటింగ్ శాతం, శాసనసభా స్థానాలు సంపాదించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బిసిలు అత్యధికంగా తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇవ్వడమే దానికి ప్రధాన కారణం అని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 2014 లో రెండుగా విడిపోయింది. ఆసమయంలో నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జరిగిన ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ బిసి డిక్లరేషన్ ప్రకటించి సంచలనం సృష్టించింది. బిసి డిక్లరేషన్ తోపాటూ చేనేత డిక్లరేషన్ కూడా టిడిపి ప్రకటించడం గొప్ప పరిణామం. రాష్ట్రంలో 52 శాతం పైగా ఉన్న బిసిలు అందరూ ఏకతాటికి వచ్చి బిసి డిక్లరేషన్ కు తద్వారా టిడిపికి తమ సంపూర్ణ మద్దతు తెలపడం గమనార్హం. పది సంవత్సరాల తరువాత గొప్ప మెజారిటీతో ఆఎన్నికల్లో విజయం సాధించి టిడిపి, బిజెపి కూటమి అధికారంలోకి వచ్చింది. అప్పట్లో బిసి డిక్లరేషన్,చేనేత డిక్లరేషన్ ద్వారా టిడిపి బిసిలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోని అనేక అంశాలపై అనేక హామీలు ఇచ్చింది.ఆ హామీలలో కేవలం ఒకటి,రెండు మాత్రమే అప్పట్లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అమలు చేసింది. మిగిలిన హామీలన్నీ టిడిపి ప్రభుత్వం అటకెక్కించడం శోచనీయం.కేంద్ర పరిధిలోని బిసిల అంశాలపై అప్పట్లో అనేక హామీలిచ్చిన టిడిపి ఆసమయంలో కేంద్రంలో భాగస్వామిగా ఉండి కూడా ఆహామీల అమలు కొరకు నామామాత్రంగానైనా ప్రయత్నించిన దాఖలాలు లేవు. రాష్ట్ర విభజన జరగడం మరియు శక్తివంతమైన పాతతరం బిసి నాయకులు అనేక కారణాలతో పార్టీకి దూరమవడంతో ఇటువంటి హామీల గురుంచి, బిసిల సమస్యల గురుంచి



అధిష్టానంపై ఒత్తిడి తెచ్చే వెనుకబడిన తరగతులకు చెందిన నాయకులే ప్రస్తుతం పార్టీలో కరువయ్యారు. ఒకరిద్దరు పాతతరం నాయకులు పార్టీలో ఉన్నా వారు బిసిల సమస్యల పరిష్కారానికి ఏమాత్రం కృషిచేయడం లేదు. వారంతా బిసి కార్డుతో పదవులు పొందుతూ వారికి,వారి కుటుంబ సభ్యులకు, వారి బందువులకు పదవులు పొందేందుకే కృషి చేస్తున్నారు. అదేవిధంగా ఎన్నికల సమయంలో, పార్టీకి బిసిలు అవసరమైనప్పుడు ఫ్రెస్మీట్లు పెట్టి బిసిలను మచ్చిక చేసుకునేందుకు మాత్రమే వారు పరిమితం అయ్యారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని తెలుగుదేశం పార్టీ పాతతరం నాయకులకు,వారి కుటుంబ సభ్యులకు, బంధువులకు మాత్రమే పధవులు, ఎన్నికల్లో టికెట్లు కేటాయిస్తూ కొత్తతరం బిసి నాయకులను తయారు చేయడంలో విఫలమయినట్లు స్పష్టంగా కనిపిస్తుంది. ఒకరిద్దరు బిసి నాయకులుగా కొత్తగా పార్టీలో తెరపైకి వచ్చినా వారు ఆర్థికంగా బలీయమైన వ్యాపారవేత్తలు కావడంతో వారు కులవృత్తులు చేసుకునే బిసి లకు ఏమాత్రం న్యాయం చేయలేకున్నారు. 2019 లో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాజ్యసభ, శాసనమండలి, నామినేటెడ్ పదవులలో బిసిలకు తగిన ప్రాధాన్యత ఇచ్చిందనడంలో ఎటువంటి సందేహం లేదు. అదేసమయంలో 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి వాటికి నిధులు ఇవ్వకుండా మునుపటి బిసి కార్పొరేషన్ ను నిర్వీర్యం చేసి కులవృత్తుల వారిని అనేక ఇబ్బందులకు గురిచేశారనే అపవాదు జగన్ మూటగట్టుకున్నారు. స్థానిక సంస్థలలో కూడా బిసిల రిజర్వేషన్లకు జగన్ కోత కోసారనే వార్తలు బలంగా వ్యాపించాయి.ఆఫీసులు, నిధులు,అధికారంలేని పధవులు ఇవ్వడం మరియు స్థానికంగా బిసి లు అత్యధికంగా ప్రాతినిధ్యం వహించే స్థానిక సంస్థలను నిర్వీర్యం చేయడంతో జగన్ ప్రభుత్వం పై బిసిలలో తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది. 2024 ఎన్నికల్లో టిడిపి,జనసేన,బిజెపి ల కూటమి అఖండ మెజారిటీతో ఘన విజయం సాధించి రాష్ట్రంలో తిరిగి అధికారం పొందింది. రాష్ట్రంలో కూటమి పార్టీలు సాధించిన పార్లమెంటు స్థానాలతోనే కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మనుగడ సాధిస్తుందని కచ్చితంగా చెప్పవచ్చు. పార్టీ ప్రారంభం నుంచి గత నాలుగు దశాబ్దాలుగా నిరంతరాయంగా పార్టీ జెండా మోస్తున్న వెనుకబడిన తరగలు వారి జీవన ప్రమాణాలు పెంచడంతో పాటూ వారిని రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా బలపడేటట్లు చేయవలసిన బాధ్యత తెలుగుదేశం పార్టీ అధినేత ఉంది. కనుక నారా చంద్రబాబు నాయుడు ఇప్పుడైనా గతంలో తాము ఇచ్చిన హామీల అమలుకు అనుగుణంగా కేంద్ర, రాష్ట్ర పరిదిలోని బిసిలకు సంభందించిన అంశాలను నెరవేర్చేందుకు కృషి చేసి వెనుకబడిన కులాల జీవితాలలో వెలుగులు నింపుతారని ఆశిద్దాం.

# విషం చిమ్మే యూట్యూబర్లపై చర్యలు తప్పవా?

- సామాజిక న్యాయానికి దూరమా?
- సామాజికపరంగా బీసీల పరిస్థితి దిగజారుతుంది
- అగ్రవర్ణాల ఆదిపత్యంతో బీసీలకు అన్యాయం
- గత మూడు దశాబ్దాలుగా టిడిపికి బీసీల మద్దతు
- గౌరవ ప్రధానమైన ఓట్లు బీసీలవి
- బీసీలకు ఇన్నాళ్లు ఈ అన్యాయం

**జంగిటి వెంకటేష్**
**9052889696**


సీఎం రేవంత్ రెడ్డి యూట్యూబ్ ఛానెళ్ల గురించి చేసిన కామెంట్లు కొందరికి మింగుడు పడటం లేదు. వాస్తవాలను గ్రహించే జర్నలిస్టులు మాత్రం సీఎం కామెంట్లో ఏకీభవిస్తున్నారు. సీఎం కట్టగట్టి అన్ని యూట్యూబ్ ఛానెళ్లను విమర్శించలేదు. భారాస అనుబంధంగా కొనసాగుతున్న పలు యూట్యూబ్ ఛానెళ్లు.. వాటిల్లో పనిచేసే రిపోర్టర్లు గులాబీ బాస్ గా బానిసలుగా కొనసాగుతూ...ప్రభుత్వంపై తప్పుడు కథనాలను ప్రసారం చేయడాన్ని దృష్టిలో పెట్టుకునే విమర్శించారు. ప్రతిపక్ష పార్టీ కార్యకర్తలుగా కొనసాగడం కరెక్టు కాదని... నిజమైన జర్నలిస్టులుగా గౌరవాన్ని పెంచుకోవాలని సీఎం సూచించారు. అట్లాగే తప్పు చేసేవారిపై చర్యలు తీసుకోవడాన్ని జర్నలిస్టులు తమకు ఆపాదించుకోవద్దని కూడా సీఎం సూచించారు. దీన్నిబట్టి ఏమర్ధం అవుతోంది. తప్పుడు కథనాలతో ప్రభుత్వాన్ని..ముఖ్యమంత్రిని బద్నాం చేయాలనుకునే ఛానెళ్లు.. రిపోర్టలపై ఖచ్చితంగా చర్యలు ఉంటాయని. ప్రభుత్వం చేసే మంచి పనులు కానరావా? ప్రభుత్వం ఎన్ని మంచి పనులు చేసినా...ఎన్ని సంక్షేమాభివృద్ధి పథకాలు అమలు చేసినా ప్రజలను మోసం చేస్తుందనే తప్పుడు ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి...కానీ అదే సమయంలో వ్యక్తులుగా గులాబీ నేతలతో పాటు పార్టీపై విమర్శలు చేస్తే.. ఆయా ఛానెళ్లను మూసివేయించాలి. ఇదీ భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విశోన్మాదతీరు. తమ పట్ల వ్యక్తులు కానీ.. యూట్యూబ్ ఛానెళ్లు కానీ విమర్శలు చేయడాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదంటున్న కేటీఆర్ కు... అదే సమయంలో ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాలు చేసే గులాబి సోషల్ మీడియా ఇన్చార్జులను పోలీసులు విచారించడం ప్రజాస్వామ్య విరుద్ధంగా కనిపించడం కరెక్టే. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఆరు గ్యారెంటీల అమలు.. రైతు రుణమాఫీ..హైడ్రా కూల్చివేతలు..ఇట్లా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు... అభివృద్ధి పనులు.. జైనూర్ లో ఆదివాసి మహిళపై అత్యాచారం అంశంలో మత ఘర్షణలను ప్రేరేపించేలా కొన్ని యూట్యూబ్ ఛానెల్స్ ఉద్దేశపూర్వకంగా తప్పుడు కథనాలను ప్రసారం చేస్తున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. జైనూర్ అంశంలో మీడియా..యూట్యూబ్ ఛానెళ్ల తీరు పట్ల ఉన్నత న్యాయ స్థానం కూడా ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆరు గ్యారెంటీల్లో భాగంగా అమలు చేస్తున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం విషయంలో... కొందరు మహిళలు బస్సుల్లో ప్రయాణిస్తూ..ఎల్లిగడ్డల పొట్టు తీస్తున్న వీడియోలు.. సీట్ల కోసం మహిళా ప్రయాణికులు కొట్టుకోవడం వంటి దృశ్యాలను చూపిస్తూ... ఈ పథకం వల్ల మహిళల పరిస్థితి దిగజారిపోయిందంటూ కొన్ని యూట్యూబ్ ఛానెల్స్ తప్పుడు కథనాలు ప్రసారం చేశాయి. కేటీఆర్ కూడా ఎల్లిగడ్డ పొట్టు తీయనీ.. రికార్డింగ్ డ్యాన్సులు కూడా చేసుకోనియ్ అంటూ మహిళలను కించపరిచే వాఖ్యలు చేయడం జరిగింది. ఇక రైతు రుణమాఫి అమలు విషయంలో సీఎం రేవంత్ రెడ్డి స్వ గ్రామమైన కొండారెడ్డి పల్లికి యూట్యూబ్ ఛానల్లకు చెందిన ఇద్దరు మహిళా జర్నలిస్టులు కవరేజీకి వెళ్లడం వివాదస్పదంగా మారింది. నిజానికి రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల మాదిరిగానే సీఎం స్వంత ఊళ్లో కూడా రైతు రుణమాఫీ అమలు అవుతోంది. అంతే తప్ప రాష్ట్రాన్ని వదిలేసి ఇక్కడ వంద శాతం అమలు చేయలేదు. అట్ల చేసి ఉంటే బీఆర్ఎస్ ..ఆ పార్టీ ఛానెళ్లు విమర్శించొచ్చు. కానీ.. సీఎం స్వంత ఊళ్లో కూడా సరిగ్గా అమలు చేయడం లేదంటూ ఇంటర్వ్యూలు తీసుకోవడం పట్ల ఆ ఊరి ప్రజలు జర్నలిస్టుల పట్ల ఆగ్రహానికి గురయ్యారు. హైదరాబాద్ పరిధిలోని చెరువులు..నాలాల ఆక్రమణలను 'హైడ్రా' తొలగించే విషయాన్ని కూడా సదరు యూట్యూబ్ ఛానెల్స్ అనవసరమైన వివాదాలను సృష్టించాయి. దుర్గం చెరువు ఎఫ్ టీఎల్..బఫర్ జోన్ పరిధిలో సీఎం సోదరుడు తిరుపతిరెడ్డి.. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి... సత్యం రామలింగరాజు తనయుడితో పాటు వందకు పైగా నివాసాలున్నాయి. వీటిని 2015లో అప్పటి హెచ్ఎండిఏ అధికారులు ఇచ్చిన అనుమతి మేరకు ఆయా వ్యక్తులు కొనుగోలు చేయడం జరిగింది తప్పితే వీటిని సదరు వ్యక్తులు ఆక్రమించి స్వంతంగా నిర్మాణాలు చేపట్టలేదు. అయినప్పటికీ సదరు యూట్యూబ్ ఛానెల్స్ రిపోర్టర్లు తిరుపతి రెడ్డి ఇంటి వద్దకు వెళ్లి రచ్చరచ్చ చేశారు. సీఎం సోదరుడి సిబ్బంది తమపై దాడి చేశారంటూ ప్రచారం చేశారు. నిజమైన రిపోర్టర్లు హెచ్ఎండిఏ అధికారులను కలిసి దుర్గం చెరువు ఎఫ్ టిఎల్ పరిధిలోని నిర్మాణాలకు అనుమతి ఉందా?.. లేదా?.. ఉంటే ఎవరు ఇచ్చారు?.. ఎట్లా ఇచ్చారు?... అనే వివరాలను అడిగి తెలుసుకుంటారు. అట్లాగే సదరు నిర్మాణాలను ఏ సంస్థ చేపట్టింది?... ఎవరెవరు కొనుగోలు చేశారు అనే వివరాలను రాబడతారు. అంతే తప్ప సీఎం సోదరుడి ఇళ్లు ఉందని అక్కడికి వెళ్లడం ఎంతవరకు కరెక్ట్?... 2015లో తిరుపతి రెడ్డి ఆ ఇంటిని కొనుగోలు చేసినప్పుడు రేవంత్ రెడ్డి సీఎం కాదు కదా?...ఎంపి కూడా కాదు కదా?..అయినా వివాదాలను సృష్టించడం ఎందుకు?. దాడి చేసింది ఎవరు? ఉమ్మడి ఖమ్మం...నల్గొండ జిల్లాల్లో వరద ముంపు బాధితులను కలిసేందుకు బీఆర్ఎస్ నేతలు హరీష్ రావు..సబితా ఇంద్రారెడ్డి వంటి వారు వెళ్లినప్పుడు స్థానికులెవరో రాళ్లు విసిరారు. కానీ ప్రభుత్వం బాధితులను ఆదుకోవడంలో విఫలమై... తాము బాధితులకు అండగా నిలుస్తున్నామనే కోపంతో మాపై దాడులు చేయించిందంటూ హరీష్ రావు..కేటీఆర్ లు విమర్శించడం.. ఆ కొన్ని యూట్యూబ్ ఛానెల్స్ వాటిని ప్రభుత్వాన్ని ఎండగట్టే విధంగా ప్రచారం చేయడం జరిగింది. నిజానికి పువ్వాడ అజెయ్ అనుచరుడే దాడిచేసినట్లు వీడియోల్లో కనిపించింది. యూట్యూబ్ ఛానళ్లపై కేటీఆర్ యుద్ధం: వ్యక్తిగతంగా తనను, తమ పార్టీని దెబ్బతీయాలనే కుట్రతో కొన్ని యూట్యూబ్ ఛానళ్ల వ్యవహరిస్తున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. అసత్యాలను ప్రచారం చేస్తున్న యూట్యూబ్ ఛానళ్లపై కేటీఆర్ అధికారికంగా గూగుల్కి ఫిర్యాదు చేశారు. ఇటువంటి ఛానళ్లను ఇక ఉపేక్షించేది లేదని న్యాయ పోరాటం చేస్తామని ప్రకటించారు. యూట్యూబ్ ఛానళ్లు బాధ్యతగా ఉండాల్సిందిపోయి ఆధారాలు లేకుండా అడ్డగోలుగా, అసత్యాలను పదేపదే ప్రసారం చేస్తున్నాయి. అలాంటి యూట్యూబ్ ఛానళ్లపైన కఠిన న్యాయపరమైన చర్యలు తీసుకుంటాం. ఈ ఛానళ్లపై పరువు నష్టం ధావాతోపాటు, కుట్రపూరితంగా వ్యవహరిస్తుండడంతో క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తాం' అని తెలిపారు. ప్రజలను తప్పుదోవ పట్టించేలా తంబ్నెయిల్స్ పెడుతూ, వార్తల పేరుతో శుద్ధ అబద్ధాలను చూపిస్తున్నాయని మండిపడ్డారు. అధికార పార్టీ ఇచ్చే డబ్బులకు ఆశపడి ఇలాంటి నేరపూరిత, చట్టవిరుద్ధ వీడియోలను, అసత్య వార్తలను ప్రచారం చేస్తున్నాయని వివరించారు. 'ఇది వ్యక్తిగతంగా నాతోపాటు, మా పార్టీని దెబ్బతీయాలనే కుట్రలో భాగంగానే జరుగుతున్నదని భావిస్తున్నా. ప్రజలను అయోమయానికి గురి చేసి, తప్పుదోవ పట్టించేందుకు చేస్తున్న చర్యగా భావిస్తున్నాం' అని కేటీఆర్ తెలిపారు. కేటీఆర్ సూచనలను పరిగణలోకి తీసుకోనున్న ప్రభుత్వం కేటీఆర్ ఇటీవల యూట్యూబ్ ఛానెళ్ల విషయంలో ప్రస్తావించిన పై అంశాలను ప్రభుత్వం పరిగణలోకి తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రధానంగా తమపై తప్పుడు ప్రచారాలు చేస్తున్న యూట్యూబ్ ఛానెళ్లను రద్దు చేయాలని కేటీఆర్ చేస్తున్న డిమాండ్ ప్రభుత్వానికి కూడా వర్తిస్తుంది. ఎందుకంటే?... ప్రభుత్వంపై గులాబి దండుకు చెందిన సోషల్ మీడియా..యూట్యూబ్ ఛానెళ్లు అయినదానికి కానిదానికి బురదచల్లుతున్నాయి.




తప్పుడు కథనాలతో ప్రజల్లో అయోమయానికి కారణం అవుతున్నాయి. కాబట్టి కేటీఆర్ అంటున్నట్లుగా ఆయా ఛానెళ్లను రద్దు చేయించడం..ఆ ఛానెళ్ల వెనుక ఉన్న అదృశ్యక్తుల ఆటకట్టించడం వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. కొణతం దిలీప్ అరెస్టుతో బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ కొణతం దీపక్ ను హైదరాబాద్ సైబర్క్రైమ్ పోలీసులు అదుపులోకి తీసుకోవడం ఇందులో భాగమే. కుమురంభీం జిల్లా జైనూరు మండలంలో మహిళపై అత్యాచారయత్నం, హత్యాయత్నం ఘటన నేపథ్యంలో సామాజిక మాధ్యమాల్లో మతపరమైన విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టు చేశారంటూ దిలీప్పై పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేశారు. "ఎక్స్లో తెలుగుస్క్రైబ్ పేరుతో ఉన్న హ్యాండిల్లో ఒక పోస్టు కనిపించింది. మతపరమైన ఉద్రికత్తలు రెచ్చగొట్టేలా.. మతసామరస్యాన్ని దెబ్బతీసేలా ఉన్న ఈ పోస్టు 'ఎక్స్'లో వైరల్ అవుతోంది. దీనికి బాధ్యులైనవారిపై తగిన చర్యలు తీసుకోవాలి" అని ఓ కానిస్టేబుల్ ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసిన సైబర్క్రైమ్ పోలీసులు దిలీప్ను అదుపులోకి తీసుకున్నారు. విచారించారణ అనంతరం నోటీసులిచ్చి ఆయనను విడుదల చేశారు. ప్రజాస్వామ్యంటే ఇదా?ఓ పక్క వ్యక్తిగతంగా తనపై.. తమ పార్టీ పై తప్పుడు ప్రచారం చేస్తున్న యూట్యూబ్ ఛానెళ్లను రద్దు చేయాలంటూ గూగుల్ కు ఫిర్యాదు చేసిన కేటీఆర్ సమాజంలో మత ఘర్షణలు ప్రేరేపించే పోస్టులకు కారణం అయిన వారిని పోలీసులు విచారించడాన్ని తప్పు పట్టడం విడ్డూరంగా ఉంది. అసమర్థతను ప్రశ్నించడాన్ని రేవంత్ ప్రభుత్వం తట్టుకోలేకపోతోందని, దిలీప్ గొంతు నొక్కాలన్న ఉద్దేశంతోనే అక్రమంగా అదుపులోకి తీసుకుందని కేటీఆర్ మండిపడటంలో అర్థం లేదు. ఎందుకంటే న్యాయం అందరికీ ఒకేలా వర్తించాలి. అది వ్యక్తులైనా.. వ్యవస్థలైనా. తనను తన పార్టీని మాత్రం ఎవరూ పల్లెత్తు మాట అనకూడదంటున్న కేటీఆర్ అదే ప్రభుత్వంపై తమ వర్గం ఎన్ని తప్పుడు కథనాలనైనా వండి వార్చొచ్చు. ప్రజాస్వామ్యమంటేనే ఇది.. అంటున్నారు కేటీఆర్. మీ దృష్టిలో ఇది ప్రజాస్వామ్యం కావొచ్చునేమో కానీ... దీన్ని మెదడున్న ఎవరైనా కుహనా ప్రజాస్వామ్యమనే అంటారు. మీరెట్లయితే మీకు వ్యతిరేకంగా కథనాలు ప్రసారం చేస్తున్న యూట్యూబ్ ఛానెళ్లను రద్దు చేయాలని..చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారో... ప్రభుత్వంపై తప్పుడు కథనాలతో బురద చల్లుతున్న గులాబి మీడియా దండుపై చర్యలు తీసుకునే అధికారం ప్రభుత్వానికి తప్పకుండా ఉంటుందనేది గుర్తిస్తే మంచిది. ఫేక్ న్యూస్ ఛానెళ్లను ఇట్లా రద్దు చేయొచ్చు ఫేక్ న్యూస్, విద్వేషాలు రెచ్చగొట్టేలా వీడియోలు పోస్ట్ చేస్తున్న పలు యూట్యూబ్ ఛానెళ్లపై ఇటీవల కేంద్రం ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఐటీ చట్టం 2021 నిబంధనల ప్రకారం.. 10 యూట్యూబ్ ఛానెల్సు సంబంధించిన 45 వీడియోలను కేంద్రం బ్లాక్ చేసింది. ఈ ఛానెళ్లు మార్ఫింగ్ వీడియోలు, ఫోటోలను ఉపయోగించి భారత జాతీయ భద్రతకు, విదేశీ సంబంధాలు దెబ్బతినేలా చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. అగ్నిపథ్, ఆర్మీ, కశ్మీర్ అంశాలపై తప్పుడు వార్తలు వ్యాప్తి చేస్తున్నట్లు గుర్తించి ఈ చర్యలు తీసుకున్నట్లు సమాచారం. సో ఇదే తరహాలో రాష్ట్రంలో ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాలు సాగించడం.. బురద చల్లడం పనిగా పెట్టుకున్న ఛానెళ్లను రాష్ట్ర ప్రభుత్వం కూడా రద్దు చేసే యోచనలో ఉన్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల మాట్లాడిన మాటలను బట్టి అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా గులాబీ నీడలో అవాస్తవాలే ఆధారంగా తప్పుడు కథనాలను వండివార్చే సదరు యూట్యూబ్ ఛానెళ్ల జర్నలిస్టులు భవిష్యత్ లో ఇబ్బందులు పాలవక తప్పదేమో.

# ప్రభుత్వ విద్యా సంస్థలకు ( పాఠశాలలకు) ఉచిత విద్యుత్తు చారిత్రాత్మక నిర్ణయం

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలకు ( పాఠశాలలకు) ఉచితంగా విద్యుత్తు సదుపాయం కల్పించడం చారిత్రాత్మక నిర్ణయం. ప్రభుత్వ పాఠశాలలకు, జూనియర్ కళాశాలలకు , డిగ్రీ కళాశాలలకు, విశ్వవిద్యాలయాలకు, రెసిడెన్షియల్ పాఠశాలలకు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించనున్నట్లు జీ.వో లో పేర్కొనడం జరిగింది మన దేశ తొలి ఉప రాష్ట్రపతి, రెండవ రాష్ట్రపతి భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినోత్సవ సందర్భంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా 5.9.2024 నాడు ప్రభుత్వ ఉత్తర్వులు ( జీ.వో 20 ) విడుదల చేయడం ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ కానుకగా భావించవచ్చు.గతంలో ప్రభుత్వ పాఠశాలల విద్యుత్తు బిల్లులను ప్రభుత్వమే చెల్లిస్తున్నప్పటికి సకాలంలో బిల్లులు మంజూరు కాక వేలకు వేలు లక్షలకు లక్షలు పెండింగ్ బిల్లులు ఉండడం ఎలక్ట్రిక్ డిపార్ట్మెంట్ వాళ్ళు వచ్చి కనెక్షన్ తీసివేయడం జరుగుతుండేది. తిరిగి కరెంట్ కనెక్షన్ తీసుకోవడానికి ఎలక్ట్రిక్ డిపార్ట్మెంట్ కార్యాలయాలకు తిరగాల్సి వచ్చేదని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలకు మంజూరు చేసే గ్రాంట్స్ ఎక్కువ శాతం కరెంట్ కనెక్షన్ లకు పోయి మిగతా వ్యవహారాలకు డబ్బులు లేక అష్టకష్టాలు ఎదుర్కొనవలసి వచ్చేది.తెలంగాణ రాష్ట్రం లోని ప్రభుత్వ విద్యా సంస్థలకు ఉచిత విద్యుత్ పంపిణీ చేయనున్నట్లు గతంలో ఉపాధ్యాయులతో ముఖాముఖి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి హైదరాబాద్ లోని లాల్ బహదూర్ స్టేడియంలో జరిగిన సమావేశంలో ఇంకా అనేక సందర్భాల్లో చెప్పిన దానికి కార్యరూపం ఇవ్వడం జరిగింది. గత ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యా సంస్థలకు (పాఠశాలలకు) కరెంట్ కనెక్షన్, ఫ్యాన్లు,బోర్ వెల్ మోటార్లు, కంప్యూటర్ లు,డి.వి.డి లు, టెలివిజన్ లు పంపిణీ చేసి డిజిటల్ పద్ధతిలో బోధన చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. కరెంట్ బిల్లు విషయంలో మాత్రం పట్టించుకోకపోవడం వల్ల కరెంట్ తిసి వేయడం ( కట్ చేయడం)వలన తెలంగాణ విద్యా సంస్థలలో పాఠశాలలలో, కళాశాలల్లో , విశ్వవిద్యాలయాలలో, రెసిడెన్షియల్ స్కూలల్లో కంప్యూటర్ లు, టెలివిజన్ లు ఉన్నప్పటికీ ప్రయోజనం ఉండేది కాదు. రేవంత్ సర్కార్ వచ్చిన తర్వాత ప్రభుత్వ విద్యా సంస్థలన్నింటి పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రభుత్వ పాఠశాలలకు పూర్వ వైభవం తేవడానికి కృషి చేయడం అభినందించదగిన విషయం. తెలంగాణ రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేయడం ఉపాధ్యాయులు కోర్టులకు వెళ్లకుండా సమస్యలు పరిష్కారం చేయడం గత మూడు దశాబ్దాలుగా పదోన్నతుల కోసం ఎదురు చూస్తున్న భాషోపాధ్యాయులకు పదోన్నతులు ఇవ్వడం, ఆదర్శ అమ్మ పాఠశాలల పేరిట ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుంది.విద్యారంగ సమస్యలు ఏవి ఉన్న పరిష్కారం చేస్తానని చెప్పడంతో ఉపాధ్యాయులు రెట్టింపు ఉత్సాహంతో విద్యార్థులకు పాఠాలను బోధిస్తున్నారు. రేవంత్ సర్కార్ వచ్చిన తర్వాత విద్యా శాఖను ఎవరికి కేటాయించక పోవడం విద్యా శాఖ స్వయంగా ముఖ్యమంత్రే పర్యవేక్షించడం వలన విద్యారంగ సమస్యలు సులభంగా పరిష్కారం అవుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యా సంస్థలలో పదోన్నతులు, బదిలీలు, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం కోసం మిగతా విద్యారంగంలో ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ ను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయడం దానిలో చైర్మన్ గా ఐ.ఎ.ఎస్ అధికారిని, ముగ్గురు సభ్యులను, ఒక మెంబర్ సెక్రటరీ ( ప్రధాన పోస్టుల్లో ఉన్న వారిని) మొత్తం ఐదు మందిని నియమించనున్నట్లు ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయడం ఉపాధ్యాయ, అధ్యాపకులలో , ఉపాధ్యాయ సంఘాల నాయకులు, అధ్యాపకుల సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉపాధ్యాయ శిక్షణ కళాశాలల్లో లెక్చరర్స్ పోస్టులను భర్తీ చేయాలి:- తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడానికి శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉండాలి.తెలంగాణ రాష్ట్రం లోని 33 జిల్లాలలో కేవలం 10 డైట్ కళాశాలలు ఉన్నాయి.పది డైట్ కళాశాలల్లో బోధించడానికి 170,180 మంది ఉపాధ్యాయులు, అధ్యాపకుల అవసరం ఉంది.మనస్తత్వ శాస్త్రం అభ్యసించిన అధ్యాపకుల అవసరం ఉంది.ప్రస్తుతం పది డైట్ కళాశాలల్లో 23,24 మంది అధ్యాపకులు మాత్రమే ఉన్నారు.మిగితా వారు కాంట్రాక్టు పద్ధతిలో తీసుకున్న అధ్యాపకులు,డిప్యూటేషన్ మీద తీసుకున్న ఉపాధ్యాయుల చేత పాఠాలను బోధిస్తున్నారు.ఒక డాక్టర్ సరైన శిక్షణ తీసుకోకుండా తప్పు చేస్తే ఒక రోగి ప్రాణం పోతుంది. ఒక ఉపాధ్యాయుడు తప్పు చేస్తే కొన్ని తరాల వరకు నష్టం కలుగుతుంది.ప్రతి సంవత్సరం డైట్ సెట్ నిర్వహించి అడ్మిషన్ల ప్రక్రియ ద్వారా



విద్యార్థులకు కౌన్సెలింగ్ ద్వారా ప్రవేశాలు కల్పిస్తున్నారు.అధ్యాపకులు లేకపోవడం వల్ల కొన్ని సంవత్సరాల నుండి శిక్షణ లేకుండానే ఛాత్రోపాధ్యాయులు పరీక్షలు రాసి ఉపాధ్యాయ శిక్షణను పూర్తి చేసి సర్టిఫికెట్ పొందుతున్నారు. గత ప్రభుత్వం విద్యారంగం మీద నిర్లక్ష్య, నిర్లిప్త ధోరణి అవలంబించడం వలన గత దశాబ్ద కాలంగా విద్యా రంగ సమస్యలు పరిష్కారం కాకుండా పెరుగుతూపోయాయి.

రేవంత్ సర్కార్ ప్రభుత్వ విద్యా సంస్థలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించడం వలన త్వరలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలకు ఉపకులపతులు రాబోతున్నారు.విశ్వవిద్యాలయాల్లో అధ్యాపకుల, ఉపన్యాసకుల, ఆచార్యుల పోస్టులు గత ఎన్నో సంవత్సరాలుగా భర్తీ కాకుండా పెండింగ్ లో ఉండటం వల్ల పరిశోధనలు సరిగ్గా జరగడం లేదు.త్వరలో విశ్వవిద్యాలయాలలో అన్ని పోస్టులను వీలైనంత త్వరగా భర్తీ చేసి తెలంగాణా రాష్ట్రం లోని ప్రభుత్వ విద్యా సంస్థలలో నాణ్యమైన విద్య అందుబాటులోకి తీసుకొని రావాలని ప్రజలంతా కోరుతున్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం తెలంగాణ రాష్ట్రంలోని ఒక జిల్లా కలెక్టర్ తమ కూతురును అంగన్వాడీ కేంద్రంలో చేర్పించి ఆదర్శం గా నిలిచారు.ప్రజాప్రతినిధులు, తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులు, నాయకులు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి సమన్వయంతో కృషి చేస్తున్నారు.ప్రభుత్వ పాఠశాలలలో ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన ప్రారంభించి డిజిటల్ విద్యా బోధనను అనుభవం కలిగిన ఉపాధ్యాయుల చేత పదవ తరగతి లో అందరూ మంచి గ్రేడ్ తో ఉత్తీర్ణత సాధించడానికి ఉపాధ్యాయులు రేయింబవళ్ళు కృషి చేస్తున్నారు.

**డాక్టర్. ఎస్. విజయ భాస్కర్, 9290826988**

## లాభాల్లో సూచీలు.. మళ్లీ 25 వేల ఎగువకు నిఫ్టీ

సెన్సెక్స్ 361, నిఫ్టీ 104 పాయింట్లు చొప్పున లాభం ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాల నేపథ్యంలో మన సూచీలు రాణించాయి. నిన్నటి అమెరికా మార్కెట్లు కోలుకోవడంతో ఆసియా మార్కెట్లు ఇవాళ లాభాల్లో ట్రేడయ్యాయి. దీనికి విదేశీ మదుపర్ల కొనుగోళ్లు తోడవ్వడంతో మన సూచీలు రాణించాయి. నిఫ్టీ మళ్లీ 25వేల మార్కు ఎగువన ముగిసింది. సెన్సెక్స్ ఉదయం 81,768.72 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,559.54) లాభాల్లో ప్రారంభమైంది. ఉదయం కాసేపు ఒడుదొడుకులు ఎదుర్కొన్నా.. తర్వాత లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 82,196.55 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 361.75 పాయింట్ల లాభంతో 81,921.29 వద్ద ముగిసింది. నిఫ్టీ 104.70 పాయింట్లు లాభపడి 25,041.10 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.97గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో 6 స్టాక్స్ మినహా అన్ని షేర్లు లాభపడ్డాయి. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, భారతీ ఎయిర్‌టెల్, టెక్ మహీంద్రా, ఎన్టీపీసీ, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. బజాజ్ ఫిన్సర్వ్, బజాజ్ ఫైనాన్స్, హిందుస్థాన్ యూనిలీవర్, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా మోటార్స్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 71 డాలర్లు వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 2536 డాలర్ల వద్ద కొనసాగుతోంది.



## గ్రీన్ ఫ్లేట్ ర్యాలీలో మోంట్రా ఎలక్ట్రిక్ సూపర్ ఆటో




124 ఏళ్ల మురుగప్ప గ్రూప్కు చెందిన అత్యాధునిక ఈవీ బ్రాండ్ మోంట్రా ఎలక్ట్రిక్, మొట్టమొదటి ప్యూర్ ఎలక్ట్రిక్ హెవీ డ్యూటీ ట్రక్ రైనో 5536e ఈ మరియు ప్యాసింజర్ త్రీ-వీలర్ సూపర్ ఆటోలను రెండవ ఎడిషన్లో ప్రదర్శించింది. సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మాన్యుఫ్యాక్చరర్స్ చే నిర్వహించబడిన గ్రీన్ ఫ్లేట్ ఈవీ ర్యాలీ లో దీనిని ప్రదర్శించారు. న్యూఢిల్లీలోని ప్రగతి మైదాన్లోని భారత్ మండపం వద్ద "భారతీయ మొబిలిటీలో విధుతీకరణ (విద్యుత్‌కరణ) బూస్టింగ్" అనే అంశంతో జరిగిన ఈ ర్యాలీని కేంద్ర మంత్రి, భారీ పరిశ్రమలు మరియు ఉక్కు మంత్రిత్వ శాఖ, హెచ్డి కుమారస్వామి జెండా ఊపి ప్రారంభించారు. భారతదేశం యొక్క. మోంట్రా ఎలక్ట్రిక్ యొక్క సూపర్ ఆటో మరియు రినో ఈవీ ట్రక్కులు ఈ ర్యాలీలో కీలకంగా పాల్గొన్నాయి, స్థిరమైన చలనశీలతకు బ్రాండ్ యొక్క నిబద్ధతను నొక్కిచెప్పాయి.

## కేనన్ నుంచి ఈఓఎస్ సి 80 డిజిటల్ సినిమా కెమెరా విడుదల



కేనన్ ఇండియా తన ఈఓఎస్ సి 80 డిజిటల్ సినిమా కెమెరా విడుదల చేస్తున్నట్టు ప్రకటించింది, ఇది సినిమా ఈఓఎస్ సిస్టం ఆఫ్ విజువల్ ప్రొడక్షన్ ఎక్విప్మెంట్ కోసం ఒక కొత్త ఉత్పత్తి, ఇది నవంబర్ 2024 ప్రారంభంలో అందుబాటులో ఉంటుంది. ఇది కాంపాక్ట్ మరియు కాంపాక్ట్ కారణంగా అధునాతన మొబిలిటీని కలిగి ఉంది. తేలికపాటి హౌసింగ్, 6కె పూర్తి-ఫ్రేమ్ సెన్సార్ మరియు మెరుగైన ఇంటర్ఫేస్ల సెట్. ఇది వీడియో ప్రొడక్షన్లో విస్తృతంగా ఉపయోగించే ఎస్డిఐతో సహా మెరుగైన ఇంటర్ఫేస్ల సెట్టును కలిగి ఉందిసినిమాలు మరియు టీవీ డ్రామాల నుండి వార్తా నివేదికలు మరియు ప్రత్యక్ష ప్రసారాల వంటి లైవ్ ఫుటేజ్ల నుండి అనేక రకాల దృశ్య కంటెంట్ ఉత్పత్తికి మద్దతు ఇవ్వడానికి మరియు అభివృద్ధి చెందిన మెటాడేటాను నిర్వహించడానికి కూడా అమర్చబడింది. వర్చువల్ ఉత్పత్తి. కెమెరా 4కె / 120పి మరియు 2కె / 180పి వరకు ఫ్రేమ్ రేట్ల వద్ద రికార్డింగ్ను నిర్వహించడానికి కూడా అమర్చబడి ఉంది మరియు ఆకట్టుకునే స్లో-మోషన్ ఫుటేజీని చిత్రీకరించగలదు.

## గది వాతావరణాన్ని మార్చే హ్యూగో టేబుల్ లాంప్



దేశంలోని ప్రముఖ ఫాస్ట్ మూవింగ్ ఎలక్ట్రికల్ గూడ్స్ (ఎఫ్ఎంఈజి) తయారీ సంస్థలలో ఒకటైన గోల్డ్మెడల్ ఎలక్ట్రికల్స్, హ్యూగో టేబుల్ ల్యాంప్ను విడుదల చేసింది, ఇది సాధారణ టేబుల్ ల్యాంప్ కంటే మెరుగైన పనితీరు అందించేలా ఇది రూపొందించబడింది. ప్లేబ్యాక్ సంగీతం యొక్క బీట్లతో కాంతిని సమకాలీకరించడానికి హ్యూగో టేబుల్ ల్యాంప్ నైపుణ్యంతో రూపొందించబడింది. 16 మిలియన్ల రంగు ఎంపికలు, సర్దుబాటు చేయగల బ్రైట్ నెస్ , అనుకూలీకరించదగిన వైట్ బ్యాలెన్స్ మరియు విభిన్న దృశ్య మోడ్లతో, మీరు మీ ఖచ్చితమైన ప్రాధాన్యతలకు అనుగుణంగా లైట్లను రూపొందించవచ్చు. సౌలభ్యం కోసం రూపొందించబడిన, హ్యూగో టేబుల్ ల్యాంప్ యుఎస్ బి కార్డ్ ద్వారా శక్తిని పొందుతుంది. ఈ ల్యాంప్ మీ అవసరాలకు అనుగుణంగా ఉంటుంది, మీరు చదువుతున్నా, విశ్రాంతి తీసుకుంటున్నా లేదా వినోదం కోరుకుంటున్నా మీ ప్రాంగణాన్ని మెరుగుపరుస్తుంది. గోల్డ్మెడల్ డైరెక్టర్ శ్రీ బిషన్ జైన్ మాట్లాడుతూ "హ్యూగో టేబుల్ ల్యాంప్తో మా లక్ష్యం గది సౌందర్యాన్ని మెరుగుపరచడమే కాకుండా స్మార్ట్, సహజమైన నియంత్రణను అందించే లైటింగ్ సొల్యూషన్ను రూపొందించడం. వాయిస్ నియంత్రణ, బహుళ దృశ్య మోడ్లు వంటి ఫీచర్లతో, మరియు స్మార్ట్ యాప్ ఇంటిగ్రేషన్, హ్యూగో టేబుల్ ల్యాంప్ మా కస్టమర్ల సౌలభ్యం కోసం ఆధునిక జీవనశైలికి సరిపోయేలా రూపొందించబడింది" అని అన్నారు. హ్యూగో టేబుల్ ల్యాంప్ ఇప్పుడు అమెజాన్లో కేవలం రూ. 9999/- లో లభిస్తుంది . అదనంగా, ఇది ఒక సంవత్సరం వారంటీతో వస్తుంది.

## మోటార్ ఇన్సూరెన్స్ స్కామ్‌కు వ్యతిరేకంగా అకూ




లక్షలాది బైక్ యజమానులను రక్షిస్తుంది మరియు అవగాహనను ప్రోత్సహిస్తుంది. బెంగుళూరు ప్రముఖ డైరెక్ట్-టు-కస్టమర్ బీమా సంస్థ అయిన అకూ ఆన్లైన్ మోటార్ ఇన్సూరెన్స్ స్కామ్ను ఛేదించింది. తమ ప్రైవేట్ ఫోర్-వీలర్ వాహనాలు, వాణిజ్య వాహనాలకు గాను తప్పుగా ద్విచక్ర వాహన బీమా పాలసీలను కొనుగోలు చేస్తున్న వ్యక్తులకు సంబంధించి 200 మోసపూరిత కార్యకలాపాలను కంపెనీ ఇప్పటివరకు గుర్తించింది. ఐపీసీ సెక్షన్ 420 (మోసం), ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం కింద దేశవ్యాప్తంగా ఈ మోసగాళ్లపై అకూ ద్వారా ఫిర్యాదులు నమోదు చేయబడ్డాయి. బీమా మోసానికి పాల్పడిన వ్యక్తులు జరిమానాలు, జైలు శిక్షతో సహా క్రిమినల్ ఆరోపణలను ఎదుర్కోవచ్చు. బీమాను కొనుగోలు చేసే టప్పుడు, క్లెయిమ్ చేసేటప్పుడు బీమా పరిశ్రమ పారదర్శకత, నమ్మకాన్ని కాపాడుకోవడానికి నిజాయితీ పద్ధతులకు కట్టుబడి ఉండటం చాలా అవసరం. భారతదేశంలోని దక్షిణ ప్రాంతాలలో, ముఖ్యంగా కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో డిజిటల్ మోటారు బీమా మోసాల కేసుల పెరుగుదలను అకూ గమనించింది. ఈ స్కామ్పై అకూ వీపీ (లిటిగేషన్ & ఇన్వెస్టిగేషన్) రాజేష్ ధానే వ్యాఖ్యానిస్తూ, "అకూలో మాకు వినియోగ దారుల హక్కులు, భద్రత చాలా ముఖ్యమైనవి. మేం కస్టమర్ల ప్రయోజనాలను పరిరక్షించడానికి, ఏవైనా మోసపూరిత బీమా కార్యకలాపాలను వెలుగులోకి తీసుకురావడానికి నిరంతరం కృషి చేస్తాం. తెరపైకి వచ్చి న ఇటీవలి కేసుల కోసం, అటువంటి మోసాలను గుర్తించడానికి, తొలగించడానికి మేం స్థానిక అధికారులకు చురుకుగా సహకరించాం. ఈ పద్ధతిని నిర్మూలించడాన్ని మేం విశ్వసిస్తున్నాం" అని అన్నారు.

# 'డిజిటల్ సురక్ష ఫర్ టీన్స్' మెటా రౌండ్ టేబుల్

హైదరాబాద్ : యువత శ్రేయస్సు పట్ల తమ నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ మెటా ఈరోజు హైదరాబాద్లో 'టాకింగ్ డిజిటల్ సురక్ష ఫర్ టీన్స్' పేరిట రౌండ్టేబుల్ను నిర్వహించింది. ఆన్లైన్ భద్రతపై మెటా యొక్క విధానంపై తల్లిదండ్రులకు అవగాహన పెంచడానికి మరియు డిజిటల్ ప్రపంచంలో టీనేజ్ శ్రేయస్సును రక్షించడానికి ఉత్తమ పద్ధతులను పంచుకోవడానికి 1ఎం1బి భాగస్వామ్యంతో పేరెంట్-ఎడ్యుకేటర్ ఫోరమ్ జరిగింది. నగరంలోని 10-15 ఎంపిక చేసిన పాఠశాలల నుండి ఎంపిక చేసిన విద్యావేత్తలు మరియు తల్లిదండ్రులు డిజిటల్ భద్రతా కార్యక్రమాల గురించి మరింత తెలుసుకోవడానికి మరియు వారి టీనేజ్ పిల్లల సోషల్ మీడియా ప్రయాణం యొక్క అనుభవాలను పంచుకోవడానికి రౌండ్ టేబుల్కు హాజరయ్యారు. మెటా తమ యాప్లు, ఫేస్ బుక్ మరియు ఇన్స్టాగ్రామ్ లో సమతుల్య అనుభవాన్ని అందించడానికి దాని భద్రత సాధనాలు మరియు ఫీచర్ల యొక్క వివరణాత్మక పరిజ్ఞానం ను అందించింది. తల్లిదండ్రులు మరియు అధ్యాపకులకు తమ పిల్లల సోషల్ మీడియా కార్యకలాపాలను బుద్ధిపూర్వకంగా నిర్వహించడం గురించి వారి అనుభవాన్ని మార్పిడి చేసుకోవడానికి ఈ సెషన్ ప్రత్యేక అవకాశాన్ని అందించింది. ఇన్స్టాగ్రామ్ వద్ద పబ్లిక్ పాలసీ ఇన్ ఇండియా, డైరెక్టర్ నటాషా జోగ్ టీనేజ్ సోషల్ మీడియా అనుభవంలో తల్లిదండ్రులు మరియు అధ్యాపకులు పోషిస్తున్న కీలక పాత్రను నొక్కిచెబుతూ "మా యాప్లలో మా వినియోగదారులకు సురక్షితమైన అనుభవాన్ని అందించడానికి మరియు ఆన్లైన్ లో ప్రమాదాలను నివారించడానికి మేము నిరంతరం కృషి చేస్తున్నాము. డిజిటల్ సురక్ష రౌండ్ టేబుల్ అనేది ఆన్లైన్లో సురక్షితంగా ఉండాల్సిన అవసరం గురించి తల్లిదండ్రులు మరియు



అధ్యాపకులకు అవగాహన కల్పించడానికి , మా యాప్లలో అందుబాటులో ఉన్న సాధనాల గురించి వారికి అవగాహన కల్పించటానికి చేస్తున్న ప్రయత్నం. కమ్యూనిటీ అభిప్రాయాన్ని పొందేందుకు , మా భద్రతా ప్రయత్నాలను తెలుసుకోవడానికి మరియు అభివృద్ధి చేయడానికి మేము నిరంతరం ఈ అవకాశం ఉపయోగిస్తాము" అని అన్నారు.

# 'ఈ-జియో'ను మహీంద్రా లాస్ట్ మైల్ మొబిలిటి లిమిటెడ్

ముంబయి : మార్కెట్లో అగ్రగామిగా ఉన్న తన ఈ3డబ్ల్యుఎస్తో లో భారతదేశంలో లాస్ట్ మైల్ మొబిలిటిని మార్చడంలో పయనీర్గా ఉన్న, మహీంద్రా లాస్ట్ మైల్ మొబిలిటి లిమిటెడ్ (ఎంఎల్ఎంఎంఎల్), ప్రపంచ ఈవీ దినోత్సవం సందర్భంగా తన సరికొత్త వాణిజ్య ఎలక్ట్రిక్ నాలుగు-చక్రాల వాహనం పేరును వెల్లడించింది. సుస్థిరమైన మొబిలిటిలో ఎంఎల్ఎంఎంఎల్ యొక్క అత్యాధునిక ఆవిష్కరణ అయిన సరికొత్త నాలుగు-చక్రాల ఎలక్ట్రిక్ని 'ఈ-జియో'గా పిలవడమైనది. 'ఈ-జియో' పూర్తి పేరు "జీరో ఎమిషన్ ఆప్షన్", ఇది ఎలక్ట్రిక్ వాహనాల వల్ల పర్యావరణానికి కలిగే ప్రయోజనాలను నిస్సందేహంగా తెలియజేస్తోంది. లాస్ట్- మైల్ రవాణాను ఎలక్ట్రిఫై చేయడం మరియు ఖాతాదారులు తమ జీవితాల్లో పురోగమించేలా సహాయపడాలన్న కంపెనీ లక్ష్యాన్ని ఇది ప్రతిధ్వనింపజేస్తోంది: సరికొత్త మహీంద్రా 'ఈ-జియో', ఐసిఇ ప్రాబల్యం గల ఎస్సివి కేటగిరిలో ఆకర్షణీయమైన ఈవీ ఆప్షన్ అవుతుంది. సర్వోత్తమ ఇంధన పొదుపు, అత్యధిక రేంజ్ మరియు వేగంగా చార్జింగ్ అయ్యే సమయం అందిస్తున్న 'ఈ-జియో' సమర్థవంతమైన హై-ఓల్టేజ్ ఆర్కిటెక్చర్తో వస్తోంది. దీనితో పాటు ఖర్చు తక్కువగా ఉండటం వల్ల వ్యాపారాలకు ఇది అనువైన ఎంపిక అవుతోంది. ప్రతి సంవత్సరం సెప్టెంబరు 9వ తేదీ జరుపుకునే ప్రపంచ ఈవీ దినోత్సవం, సుస్థిరమైన రవాణాకు విశ్వవ్యాప్త నిబద్ధతకు చిహ్నంగా ఉంటోంది. ఈ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్ళడానికి మరియు రవాణాను హరిత భవిష్యత్తులోకి తీసుకెళ్ళడానికి మహీంద్రాకు గల అంకితభావానికి 'ఈ-జియో' ఆవిష్కరణ తార్కాణంగా ఉంటోంది. మహీంద్రా లాస్ట్ మైల్ మొబిలిటి ఎండి మరియు సిఇఒ సుమన్ మిశ్రా, మాట్లాడుతూ, "లాస్ట్ మైల్ మూడు చక్రాల ఎలక్ట్రిక్ వాహనాల రంగంలో చార్జ్ తీసుకున్న మేము, ప్రపంచ ఈవీ దినోత్సవం సందర్భంగా మా నాలుగు-చక్రాల బ్రాండ్ పేరు 'ఈ-జియో'ను వెల్లడించడం మాకు ఎంతో సంతోషం కలిగిస్తోంది. ఈ పేరు మా ఉద్దేశాన్ని నిగూఢంగా ప్రతిబింబిస్తోంది మరియు ఈవీ వాహనాల వినియోగాన్ని, ప్రత్యేకించి ఉప-రెండు-టన్నుల




కేటగిరిలో, వేగవంతం చేసేందుకు అంతర్జాతీయ కృషితో మమేకమవుతోంది. మహీంద్రా పట్ల ఉన్న విశ్వాసంతో, 'ఈ-జియో' అర్బన్ లాజిస్టిక్స్ని మార్చడానికి మరియు మా ఖాతాదారులకు సౌభాగ్యాన్ని అందించడానికి సిద్ధంగా ఉంది." 'ఈ-జియో'ను అక్టోబరు 3, 2024న ప్రారంభించడం జరుగుతుంది, వాణిజ్య నాలుగు- చక్రాల ఈ-మొబిలిటి విప్లవంలో మహీంద్రాకు నవ తరం చిహ్నంగా ఉంది అన్నారు.

## రెన్యూవబుల్ ఎనర్జీ మానిటరింగ్ సెంటర్ కు లడఖ్‌లో శంఖుస్థాపన

పవర్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్, కాంప్లెక్స్లో జరిగిన ఈ కార్యక్రమంలో లెఫ్టినెంట్ గవర్నర్, లడఖ్ చోగ్లాంసర్ లేహ్ బి.డి. మిశ్రా (రిటైర్డ్) లడఖ్ యూనియన్ టెరిటరీలో స్టేట్ లోడ్ డెస్పాచ్ సెంటర్ కమ్ రెన్యూవబుల్ ఎనర్జీ మానిటరింగ్ సెంటర్ కి శంకుస్థాపన చేశారు, న్యాయవాది తాషి గ్యాల్సన్, గౌరవనీయమైన ఛైర్మన్/ చీఫ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్-లర్, , లేహ్, డా. పవన్ కొత్వాల్,ఐఏఎస్ ..త్యాగి సలహాదారు, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్, . నవీన్ శ్రీవాస్తవ, డైరెక్టర్ (ఆపరేషన్స్), పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, శ్రీ రామ్ నరేష్ తివారీ, శ్రీ చేతన్ బన్సీలాల్ కంకారియా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ యొక్క స్వతంత్ర డైరెక్టర్లు మరియు విక్రమ్ సింగ్ మాలిక్, ఐఏఎస్, అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ, పవర్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్, లడఖ్ . రాజేష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఎన్ఆర్టిఎస్-2, ఎస్హెచ్. విక్రమ్ సింగ్ భాల్, ఈడి సిఎంజి కోఆర్డినేషన్, ఈ కార్యక్రమంలో లడఖ్ జిల్లా పరిపాలన, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, పవర్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ ఆఫ్ లడఖ్ మరియు ఇతర ముఖ్యమైన విభాగాల



నుండి సీనియర్ అధికారులు డామన్ యాదవ్, ఇడి(జిఎ అండ్ సి) పాల్గొన్నారు.

# రియల్ మీ నార్జో 70 టర్బో 5జి వచ్చేసింది



న్యూఢిల్లీ, : యువతలో అత్యంత ప్రజాదరణ పొందిన స్మార్ట్ఫోన్ బ్రాండ్ రియల్మీ, రియల్మీ నార్జో 70 టర్బో 5జి మరియు రియల్మీ బడ్స్ ఎన్11లను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. రియల్మీ నార్జో సిరీస్ మరియు ఎలాట్ పరికరాలకు తాజా జోడింపులు వాటి సంబంధిత విభాగాలలో నాణ్యత ప్రమాణాలను పునర్నిర్వచించటానికి సెట్ చేయబడ్డాయి. రియల్మీ ప్రతినిధి మాట్లాడుతూ, "రియల్మీ నార్జో 70 టర్బో 5జి మరియు రియల్మే బడ్స్ ఎన్1లను మా ఉత్పత్తి పోర్ట్ఫోలియోకు పరిచయం చేయడం పట్ల మేము సంతోషిస్తున్నాము. ఈ పరికరాలు మా జెన్ జెడ్ వినియోగదారులకు అత్యాధునిక సాంకేతికత మరియు ప్రీమియం ఫీచర్లను అందించడంలో మా నిబద్ధతను కలిగి ఉన్నాయి. మేము మా పాదముద్రను విస్తరింపజేస్తూ, భారతదేశంలో 70 మిలియన్లకు పైగా వినియోగదారులను చేరుకుంటున్నందున, ఈ ఉత్పత్తులు స్మార్ట్ఫోన్ మరియు ఏఐటీ పరిశ్రమలో కొత్త బెంచ్మార్క్ను సెట్ చేస్తాయని మేము నమ్ముతున్నామన్నారు. మీడియాటెక్ మార్కెటింగ్ & కమ్యూనికేషన్స్ డైరెక్టర్ అనూజ్ సిద్ధార్థ్ మాట్లాడుతూ, "మీడియా టెక్ డైమెన్సిటీ 7300 ఎనర్జీ అనేది అధునాతన 4 ఎన్ఎం ప్రాసెస్ టెక్నాలజీని ఉపయోగించి ఫ్లాగ్షిప్-గ్రేడ్ చిప్సెట్. ఎస్ఓసి శక్తి సామర్థ్యంతో అధిక పనితీరును సజావుగా అనుసంధానిస్తుంది, తద్వారా ఎక్కువ కాలం పాటు స్థిరమైన మరియు మృదువైన అధిక-ఫ్రేమ్-రేటు గేమింగ్ను సులభతరం చేస్తుంది అన్నారు.

# గణేశ నిమజ్జనానికి వి తోడ్పాటు

వినాయక చవితి పండుగ సందర్భంగా సంస్కృతి/ధార్మిక ఆచారాలను పాటిస్తూనే పర్యావరణహితమైన విధంగా నిమజ్జనాన్ని జరుపుకోవాలని కోరుకునే భక్తుల ఆకాంక్షలను తీర్చేందుకు వి తోడ్పాటు అందించనుంది. ఇందులో భాగంగా ప్రత్యేకమైన నిమజ్జనం ట్యాంకుతో తీర్చిదిద్దబడిన వి వాహనాలు హైదరాబాద్లోని వివిధ ప్రాంతాల్లోని హౌసింగ్ సొసైటీలను సందర్శిస్తాయి. కుకట్పల్లి, కుషాయిగూడా, ఏఎస్ రావు నగర్, సనత్ నగర్, మూసాపేట్, కొండాపూర్, మదీనాగూడా, చందా నగర్, నిజాంపేట్, కేపీహెచ్బీ, అమీర్పేట్, కొంపల్లి, హయత్నగర్, సుచిత్ర, ఎల్బీ నగర్, మియాపూర్, తిరుమల్గిరి మొదలైన ప్రాంతాలు ఈ జాబితాలో ఉన్నాయి. స్థానికులు తమ ఇంటి వద్దే సురక్షితంగా, పర్యావరణహితంగా నిమజ్జనాన్ని నిర్వహించేందుకు ఈ వాహనాల్లో ప్రత్యేకంగా ట్యాంకులు ఏర్పాటు చేయబడ్డాయి. విషపూరితమైన పెయింట్స్, మట్టి మొదలైనవి పేరుకుపోవడం వల్ల నీటి వనరులు కలుషితం కాకుండా, చెరువులు వంటి వాటిల్లోని జీవరాశులకు హాని కలగకుండా ఉండేలా చూసేందుకు, అలాగే నిమజ్జనం కోసం రద్దీగా ఉండే ప్రాంతాలకు వెళ్లే అవసరాన్ని తగ్గించేందుకు ఈ కార్యక్రమం రూపొందించబడింది. "పండుగలను సంతోషంగా, బాధ్యతాయుతంగా జరుపుకోవాలని ఒక బ్రాండ్గా వి విశ్వసిస్తుంది. పండుగ వేడుకల్లో మేమూ పాలుపంచుకుంటున్నాం. అదే సమయంలో నిమజ్జనంతో పర్యావరణంపై పడే ప్రభావం గురించి కూడా మాకు అవగాహన ఉంది. ప్రస్తుతం ప్రజల్లో పర్యావరణంపై అవగాహన పెరిగింది. చెరువుల్లాంటివి కలుషితం గాకుండా చూసేందుకు పౌరులంతా ఇంటి దగ్గరే నిమజ్జనం చేపట్టాలంటూ ప్రభుత్వం కూడా కోరుతోంది. ఈ నేపథ్యంలో కొత్త తరం భారతీయుల ఆకాంక్షలను గుర్తించి, పర్యావరణ అనుకూలమైన విధంగా గణేశ నిమజ్జనం చేయడంలో ప్రజలకు తోడ్పాటు అందించే దిశగా వి ఒక అర్థవంతమైన ముందడుగు వేస్తోంది. నివాసితులందరు ఈ



కార్యక్రమంలో పాలుపంచుకోవాలని, స్వచ్ఛమైన, హరిత హైదరాబాద్ను ప్రమోట్ చేయడంలో భాగం కావాలని మేము ఆహ్వానిస్తున్నాం. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం" అని వొడాఫోన్ ఐడియా క్లస్టర్ బిజినెస్ హెడ్ (ఏపీ & తెలంగాణ, కర్ణాటక) ఆనంద్ దాని తెలిపారు.

## అవివా సిగ్నేచర్ ఇన్ క్రీజింగ్ ఇన్‌కమ్ ప్లాన్




న్యూఢిల్లీ : దేశం అత్యంతగా విశ్వశించే ప్రైవేట్ జీవిత బీమా బ్రాండ్ అవివా లైఫ్ ఇన్స్యూరెన్స్. ఇది నాన్-లింక్డ్, నాన్-పార్టిసిపేటింగ్, జీవిత బీమా సేవింగ్స్ ప్లాన్ అవివా సిగ్నేచర్ ఇన్ క్రీజింగ్ ఇన్ కమ్ ప్లాన్ ఆరంభాన్ని ప్రకటించింది. పోస్ట్-రిటైర్మెంట్ ఆదాయ ప్రవాహం గ్యారంటీగా మరియు అభివృద్ధి చెందడానికి మరియు కస్టమర్లు తమ బంగారు సంవత్సరాలలో స్వేచ్ఛగా తమ చలిస్టైఫ్ లో సహాయపడటానికి ప్రత్యేకించి ఈ ప్లాన్ రూపొందించబడింది. జీవించే కాలం పెరుగుతుండటం, పెరుగుతున్న జీవన వ్యయంతో రిటైర్మెంట్ లో ఆర్థిక భద్రత అనేది ఇంతకు ముందు కంటే చాలా కీలకంగా మారింది. అవివా సిగ్నేచర్ ఇన్ క్రీజింగ్ ఇన్ కమ్ ప్లాన్ ఈ సమస్యలను పరిష్కరించింది మరియు మార్కెట్ లో ప్రత్యేకంగా నిలిచే వినూత్నమైన ఫీచర్స్ ను అందిస్తోంది. ప్రతి 3వ పాలసీ సంవత్సరంలో నెలకు 15% స్టెప్-అప్ తో ఈ ప్లాన్ ద్రవ్యోల్బణాన్ని పరిష్కరిస్తుంది, అనగా కాల క్రమేణా, చెల్లింపులు ద్రవ్యోల్బణం సంబంధంలో పెరుగుతాయి, కాబట్టి పాలసీదారు కొనుగోలు శక్తికి సహాయం అందించబడుతోంది. సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మరియు మార్కెటింగ్ హెడ్ వినీత్ కపాహి మాట్లాడుతూ "అవివా సిగ్నేచర్ 3డి టెర్మ్ ప్లాన్ తో మా కస్టమర్ల రక్షణ అవసరాలను తీర్చిన తరువాత మరియు అవివా సిగ్నేచర్ ఇన్వెస్ట్ మెంట్ ప్లాన్-ప్లాటినమ్ ద్వారా సంపదను మెరుగుపరిచిన తరువాత, ఈ త్రైమాసికంలో మేము ప్రారంభించే 3వ ఉత్పత్తి గ్యారంటీడ్ పోస్ట్-రిటైర్మెంట్ ఆదాయం పొందడం కోసం రూపొందించబడింది. నేటి ఊహించలేని ఆర్థిక స్థితిలో, ఈ ప్లాన్ వృద్ధి, ద్రవ్యోల్బణం-ప్రూఫ్ గల ఆదాయ ప్రవాహాన్ని అందిస్తోంది, ఇది మా కస్టమర్లు సురక్షితమైన మరియు సౌకర్యవంతమైన రిటైర్మెంట్ ను ఆనందించడాన్ని నిర్ధారిస్తుంది. అవివా సిగ్నేచర్ ఇన్ క్రీజింగ్ ఇన్ కమ్ ప్లాన్ వినూత్నతకు మా నిబద్ధతకు చిహ్నంగా నిలిచింది మరియు మా కస్టమర్ల భవిష్య ఆర్థిక అవసరాలతో అనుసంధానంగా ఉంటుంది." అన్నారు.

## నమ్మశక్యం కాని ధరలతో టాటా మోటార్స్ 'కార్స్ పండుగ'




ముంబై : ప్రముఖ ఆటోమోటివ్ తయారీదారు అయిన టాటా మోటార్స్ ఈ పండుగ సీజన్ కోసం అద్భుతమైన ఆఫర్లతో తమ అతిపెద్ద 'ఫెస్టివల్ ఆఫ్ కార్స్'ని ప్రారంభించింది. మా షోరూమ్లలో లభించే అనేక ప్రసిద్ధ కార్లు మరియు ఎస్యువిలకు మునుపెన్నడూ లేని ధరలతో పాటు అదనపు వినియోగదారుల ప్రయోజనాల గుత్తితో, కస్టమర్లు ? 2.05 లక్షల వరకు సంచిత ప్రయోజనాలను ఆస్వాదించవచ్చు, తద్వారా కస్టమర్లు తమ కలల కారును కొనుగోలు చేయడానికి ఇది సరైన అవకాశం. కల ధరలకు మించి. పెట్రోల్, డీజిల్ మరియు సిఎన్జి తో నడిచే అన్ని కార్లు మరియుఎస్యువిలపై 31 అక్టోబర్ 2024 వరకు పరిమిత కాలానికి ప్రత్యేకమైన, పండుగ ఆఫర్లు అందుబాటులో ఉంటాయి. కార్ల పండుగను ప్రకటిస్తూ, టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్ చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ శ్రీ వివేక్ శ్రీవత్స మాట్లాడుతూ, "పండుగ సీజన్ ప్రారంభమైనందున, మా విలువైన కస్టమర్ల కోసం అద్భుతమైన ఆఫర్లను అందించడం పట్ల మేము సంతోషిస్తున్నాము. ఐస్వాహనాలపై ? 2.05 లక్షల వరకు మొత్తం ప్రయోజనాలతో, ఈ సంవత్సరం పండుగ వేడుకలో పరిమిత సమయం ఆకర్షణీయమైన ధర తగ్గింపులు, ఆకర్షణీయమైన మార్పిడి మరియు నగదు ప్రయోజనాలతో పాటు, కొత్త ప్రారంభాల స్ఫూర్తిని స్వీకరించడానికి ఇది సరైన క్షణం. టాటా కారును సొంతం చేసుకునేందుకు ఈ అసాధారణమైన అవకాశాన్ని కస్టమర్లు ఉపయోగించుకుంటారని, ఈ పండుగ సీజన్ను నిజంగా ప్రత్యేకంగా తీర్చిదిద్ది, అత్యుత్తమ భద్రత మరియు డిజైన్ను ఇంటికి తీసుకువస్తారని మేము విశ్వసిస్తున్నామన్నారు. అనేక ప్రసిద్ధ మోడళ్ల కొత్త ఎంట్రీ ధరలు టియాగో ? 4.99 లక్షలు,ఆల్ట్రోజ్ ? 6.49 లక్షలు, నెక్సాన్ ? 7.99 లక్షలు, హారియర్ ? 14.99 లక్షలు, ౣ సఫారీ ? 15.49 లక్షలు .గరిష్టంగా ? 45,000 వరకు ఎక్స్ఛేంజ్ ఆఫర్తో సహా ఇతర వినియోగదారు ప్రయోజనాలు అందుబాటులో ఉన్నాయి.

## సాఫ్ట్ వేర్ ఇంజనీర్ నుండి దర్శకురాలి దాకా



మీరు డెడ్లైన్లను వెంబడిస్తున్నా, 'ఆ' ఇన్బాక్స్తో వ్యవహరిస్తున్నా లేదా మీ బృందంతో జోకులు పేల్చినా, కార్పొరేట్ సంస్కృతి హెచ్చు తగ్గులను ఉల్లాసంగా, చక్కటి అనుభూతిని కలిగించే రైడ్గా మార్చడానికి 'బెంచ్ లైఫ్' ఉంది. ఆఫీస్ జీవితంలోని దైనందిన విచిత్రాలను సోనీలైవ్ తాజా తెలుగు ఒరిజినల్ హాస్య భరి తంగా ప్రదర్శిస్తుంది. ప్రతి ఉద్యోగి అది తమ కథే అని భావించే క్షణాలను ఆహ్లాదకరమైన ట్విస్ట్తో అందిస్తుంది. ఈ షో గురించి దర్శకురాలు మానస శర్మ మాట్లాడుతూ, "ఒక ఇంజనీర్గా, నేను ఎప్పుడూ నా చుట్టూ ఉన్న కథలకు ఆకర్షితురాలిని అవుతుంటాను. మా రాబోయే షో బెంచ్ లైఫ్ అటువంటి సిరీసే. ఇది నిజమైన వ్యక్తులు, వారి జీవితాల నుండి ప్రేరణ పొందింది. కార్పొరేట్ ఉద్యోగులకు మాత్రమే కాకుండా అన్ని వర్గాల ప్రజలకు సంబంధించిన ఒక షోను రూపొందించాలని, వారి జీవితాలను ఉత్సుకతతో, భావోద్వేగాలతో చూపించాలని మేం కోరుకున్నాం. అంతేకాదు, అలా చేయగలిగామని చెప్పడానికీ నేను సంతోషిస్తున్నాను. బెంచ్ లైఫ్తో దీన్ని విజయవంతంగా సాధించాను. ఈ ప్రయత్నం చాలా మంది వ్యక్తులతో మమేకమవుతుం దని అని నేను ఆశిస్తున్నాను. ఈ షో కామెడీ కి మించింది. అభిరుచి, స్నేహాన్ని వేడుక చేసుకునేది. సంతోషం అన్వేషణకు సంబంధించింది, కొత్త భావోద్వేగాలను కలిగించేది" అని అన్నారు. హాస్యం, గుండెను సృజించడం, సాపేక్ష పాత్రల కచ్చితమైన సమ్మేళనంతో, బెంచ్ లైఫ్ భారతీయ కార్యాల యాలపై తాజా దృక్పథాన్ని అందిస్తుంది. ఆకాంక్షలు మొదలుకొని విశ్రాంతి తీసుకునే వరకు, ఈ ధారా వాహిక కార్పొరేట్ నిచ్చెన మెట్లు ఎక్కే వ్యక్తుల విభిన్న అనుభవాలను అన్వేషిస్తుంది. బాలు, మీనాక్షి, ఇషా, రవి, వారితో సరదాగా ఉండే స్నేహితులు కార్పొరేట్ సంస్కృతి హెచ్చు తగ్గుల గుండా ప్రయాణిస్తున్నప్పుడు మీరూ వారితో చేరండి. వైభవ్ రెడ్డి, రితికా సింగ్, ఆకాంక్ష సింగ్, చరణ్ పేరి, రాజేంద్ర ప్రసాద్, తులసి, తనికెళ్ల భరణి వంటి ప్రముఖ నటీనటులతో బెంచ్ లైఫ్ మిమ్మల్ని నవ్విస్తూ, అలరిస్తుంది.

## ఆహారం సామూహికంగా మారకముందే, పాత నిబంధనలను మార్చాలి

ఆహారం నిజంగా మతపరమైనది కాగలదా? చికెన్ వంటి సార్వత్రికమైనది ఏదో ఒక మతానికి రిజర్వ్ చేయబడిందని, పప్పు మరియు రోటీ మరొక మతానికి రిజర్వ్ చేయబడిందని మనం ఊహించగలమా? ఆహారం, అన్నింటికంటే, వ్యక్తిగత అభిరుచికి సంబంధించినది, ఒకరి అంగిలిని సంతోషపెట్టేది. ఏది ఏమైనప్పటికీ, విస్తారా ఎయిర్లైన్స్కి సంబంధించిన ఇటీవలి వివాదం మరియు వారి "హిందూ భోజనం" మరియు "ముస్లిం భోజనం" అనేవి బహిరంగ చర్చను రేకెత్తించాయి మరియు ఇంతకు ముందు సమాజం యొక్క రాడార్లో లేని ప్రశ్నలను లేవనెత్తాయంటున్నారు - రాజకీయ వ్యూహకర్త, అతుల్ మలిక్రామ్,మతం వారీగా భోజనాన్ని వర్గీకరించడాన్ని హైలైట్ చేయడానికి ఒక మహిళా జర్నలిస్ట్ సోషల్ మీడియాకు వెళ్లడంతో ఈ విషయం బయటపడింది. విమానయాన సంస్థ తక్షణమే స్పందించనప్పటికీ, సోషల్ మీడియాలో నిపుణులు త్వరగా దూకారు, ఆందోళనలు నిరాధారమైనవిగా ఆయన పేర్కొన్నారు. ఎయిర్లైన్ అంతర్గత వ్యవస్థ ప్రకారం, "హిందూ భోజనం" కోడ్ తప్పనిసరిగా శాఖాహార ఆహారాన్ని సూచించదు, కానీ హలాల్ లేని మాంసం ఎంపికలను కూడా కలిగి ఉంటుంది. ఇంతలో, "ముస్లిం భోజనం" హలాల్ ప్రమాణాలను అనుసరిస్తుంది కానీ తప్పనిసరిగా మాంసాహారం కాదని ఆయన వివరించారు.అయినప్పటికీ, ఈ అన్ని చర్చల మధ్య, ఒక ముఖ్యమైన ప్రశ్న తలెత్తుతుంది: ఈ వ్యవస్థ ఎందుకు పాతది మరియు అనవసరంగా సంక్లిష్టమైనది? ఆహారాన్ని "వెజ్" మరియు "నాన్ వెజ్" ద్వారా వర్గీకరించడం సులభం కాదా? ఇటువంటి విధానం మరింత సూటిగా ఉంటుంది, ఎలాంటి గందరగోళాన్ని నివారిస్తుంది మరియు ముఖ్యంగా, ఆహార ఎంపికల వర్గీకరణను నిరోధించవచ్చు. నాకు తెలిసినట్లుగా, మతపరమైన కోడ్ల ప్రకారం భోజనాన్ని వర్గీకరించడానికి ఏ అంతర్జాతీయ విమానయాన సంస్థ బాధ్యత వహించదు. ప్రపంచవ్యాప్తంగా, అటువంటి వ్యత్యాసాలకు సరైన కారణం లేదు,



కాబట్టి మనం ఈ అభ్యాసాన్ని ఎందుకు కొనసాగించాలి? ఇటీవలి సంఘటన విమానయాన సంస్థలు మరియు వాటిని పర్యవేక్షించే అధికారులు ఈ పాత కోడ్లను పునఃపరిశీలించాల్సిన సమయం ఆసన్నమైందని సూచిస్తుంది. విశ్వవ్యాప్తంగా ఆమోదించబడిన "వెజ్" మరియు "నాన్-వెజ్" వ్యవస్థను అవలంబించడం ద్వారా, ఆహారం వలె అవసరమైన మరియు వ్యక్తిగతమైన వాటికి మరింత కలుపుకొని మరియు తటస్థ విధానాన్ని మేము నిర్ధారించగలమన్నారు.

## కేఎల్ యూనివర్సిటీతో నోవా అగ్రి గ్రూప్ ఒప్పందం

కేఎల్ యూనివర్సిటీ (కోనేరు లక్ష్మయ్య ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆంధ్రప్రదేశ్, గుంటూరు జిల్లా వడ్డేశ్వరం తో నోవా అగ్రి గ్రూప్ కీలక ఒప్పందం కుదుర్చుకుంది. నోవా ఆగ్రిగ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ ఏటుకూరి కిరణ్ కుమార్, కేఎల్ ఈఎఫ్ గౌరవాధ్యక్షుడు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కోనేరు సత్యనారాయణ, డాక్టర్ జి. పార్థ సారథి వర్మ లు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. కేఎల్ యూనివర్సిటీ విద్యార్థులకు ఉమ్మడి పరిశోధన, నియామకాలు, ఇంటర్న్‌షిప్ ఆఫర్‌లకు సంబంధించి నోవా గ్రూప్ ,యూనివర్సిటీల మధ్య అవగాహన కూర్చున్నారు. అనంతరం యూనివర్సిటీ విద్యార్థులను ఉద్దేశించి నోవా ఆగ్రి గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ కిరణ్ ప్రసంగించారు. విద్యార్థుల భవిష్యత్తుకు తగిన సలహాలు ఇచ్చారు. నోవా అగ్రిగ్రూప్, కేఎల్ యూనివర్సిటీ ల మధ్యఈ ఒప్పందం విద్యార్థులకు బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తుందన్నారు. వ్యవసాయా అనుబంధం రంగాలను ప్రోత్సహిస్తూ అన్నదాతల అభ్యున్నతికి నోవా అగ్రి గ్రూప్ విశేష కృషి చేస్తుందన్నారు. కోట్లాదిమందిరైతాంగానికి ప్రతినిత్యం సేవలందిస్తున్నట్లు పేర్కొన్నారు. అగ్రి ఉత్పత్తులలో నోవా అగ్రి గ్రూప్ అగ్రభాగాన నిలిచిందన్నారు. అనేకమంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించామని గుర్తు చేశారు. అనేకమంది అత్యుత్తమ ప్రతిభ కనబరిచి కార్పొరేట్ కంపెనీలలో వివిధ హోదాలలో పనిచేస్తున్నారని తెలిపారు. కృషి పట్టుదల విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి పేరు ప్రఖ్యాతలు పొందాలని విద్యార్థులకు సూచించారు. కేఎల్ ఈఎఫ్ గౌరవాధ్యక్షుడు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కోనేరు సత్యనారాయణ, డాక్టర్ జి. పార్థ సారథి వర్మ లు మాట్లాడుతూ కోనేరు లక్ష్మయ్య ఛారిటీస్ 1980 సంవత్సరంలో ట్రస్ట్‌గా స్థాపించబడిందన్నారు. 1980-81 విద్యా సంవత్సరంలో కెఎల్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌ను ప్రారంభించి అనేకమంది విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దినట్లు పేర్కొన్నారు.కేఎల్ఈఎఫ్ డీమ్డ్ యూనివర్శిటీ 1980-



81లో స్థాపించినట్లు తెలిపారు. 2006లో కె ఎల్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అటానమస్‌గా అప్‌గ్రేడ్ చేయబడిందన్నారు. యుజిసి, ఎమ్ హెచ్ ఆర్ డి ప్రభుత్వం ద్వారా 2009లో డీమ్డ్ టు బి యూనివర్శిటీగా ప్రకటించినట్లు పేర్కొన్నారు. 2012లో డీమ్డ్ టు బి యూనివర్శిటీగా ఈ సంస్థ A గ్రేడ్‌తో NAAC చేత గుర్తింపు పొందిందని,తరువాత 2018లో A++ గ్రేడ్‌తో NAAC ద్వారా మళ్లీ గుర్తింపు పొందిందన్నారు. 2019లో UGC, MHRD ఈ సంస్థను కేటగిరీ I ఇన్‌స్టిట్యూషన్‌గా ప్రకటించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో నోవా గ్రూప్ సౌత్ నేషనల్ మార్కెటింగ్ మేనేజర్ హర్షవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

సూర్య
విజయవాడ
బుధవారం
11 సెప్టెంబర్ 2024
6

# అంతరిక్షం నుంచి ప్రజలతో మాట్లాడనున్న సునీత

వాషింగ్టన్: బోయింగ్ స్టార్లైనర్ వ్యోమనౌక భూమిని చేరిన అనంతరం నాసా వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ మొదటిసారిగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడనున్నారు. స్టార్లైనర్ స్పేస్క్రాఫ్ట్లో సమస్య తలెత్తడంతో వారు అంతరిక్షంలో చిక్కుకుపోయారు. ఈనెల 13న ఎర్త్ టు స్పేస్ కాల్లో సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ మాట్లాడనున్నట్లు నాసా వర్గాలు తెలిపాయి. వారు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. ఇందుకోసం అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో న్యూస్ కాన్ఫరెన్స్ ఏర్పాటుచేశారు. ఈ మిషన్లో వారు ఎదుర్కొన్న సవాళ్లు, అనుభవాలను వ్యోమగాములు ప్రజలతో పంచుకుంటారు. ఐఎస్ఎస్లో ఉన్న ప్రయోగశాలలో వారు చేస్తున్న పరిశోధనల గురించి వెల్లడించే అవకాశం ఉంది. బోయింగ్ క్రూ ఫ్లైట్ టెస్ట్లో భాగంగా భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్, మరో వ్యోమగామి బుచ్ విల్మోర్ ఈ స్టార్లైనర్ వ్యోమనౌకలో జూన్ 5న అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకున్నారు. జూన్ 14న వీరిద్దరూ భూమికి తిరుగు పయనం కావాల్సిఉండగా..వ్యోమనౌకలో లోపాలు తలెత్తటంతో పాటు సాంకేతిక సమస్యలు ఎదురయ్యాయి. దీనిని సరిచేసే క్రమంలోనే వ్యోమగాముల తిరుగు ప్రయాణం ఆలస్యమవుతూ వస్తోంది. సాంకేతిక సమస్యను పరిష్కరించిన బోయింగ్.. వ్యోమగాము లను తిరిగి భూమిపైకి తీసుకొచ్చేందుకు స్టార్లైనర్ సురక్షితమే అని చెప్పింది.
కానీ, నాసా అందుకు అంగీకరించలేదు. దీంతో స్టార్లైనర్ బోయింగ్ న్యూ మెక్సికోలోని వైట్ శాండ్స్ స్పేస్ హార్బర్లో సురక్షితంగా కిందకు దిగింది.





ఢిల్లీ: స్వచ్ఛమైన, పర్యావరణహిత వాహనాలపై ఆటోమేకర్లు దృష్టిసారించాలని ప్రధాని నరేంద్ర మోడీ కోరారు. భారత ఆటోమొబైల్ మ్యానుఫ్యాక్చర్ సొసైటీ

# పర్యావరణానికి ప్రాధాన్యత ఇవ్వండి

**● ఆటోమొబైల్ ఉత్పత్తిదారుల సదస్సులో ప్రధాని మోడీ ● భారత ఆటోమొబైల్ రంగం ఇతరులకు ఆదర్శంగా నిలవాలి ● అధిక ఆర్థిక వృద్ధికి ఊతం, ఉత్తేజం కల్పించాలి ● 5 లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రూపొందించడమే లక్ష్యం**

64వ వార్షిక సదస్సులో ప్రధాని తన సందేశంలో కీలక అంశాలు ప్రస్తావించారు. భారత ఆటోమొబైల్ రంగం ఇతరులకు ఆదర్శంగా నిలవాలని పిలుపు ఇచ్చారు. ఈ రంగం అధిక ఆర్థిక వృద్ధికి ఊతం, ఉత్తేజం కల్పించాలని కోరారు. క్లీనర్, గ్రీనర్ మొబిలిటీ దిశగా ఆటోమొబైల్ రంగం దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. ఇక ఈ సదస్సులో కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ మాట్లాడుతూ దేశాన్ని ఐదు లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రూపొందించాలనే ప్రధాని నరేంద్ర మోడీ లక్ష్యాన్ని సాధించే క్రమంలో ఆటోమొబైల్ పరిశ్రమ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ దిశగా ప్రయత్నాలు సాగితే ప్రపంచంలోనే భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని చెప్పారు. ప్రపంచంలోనే మేటి ఆటో మ్యాన్యుఫ్యాక్చరింగ్ ఇండస్ట్రీగా మనం ఎదగాలని కోరారు. 2070 నాటికి కార్బన్ రహిత మొబిలిటీకి చేరుకోవాలనే లక్ష్యం సాకారం కావాలంటే ఆటోమొబైల్ రంగంలో వినూత్న ప్రక్రియలను ప్రవేశపెట్టడం కీలకమని చెప్పారు. కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి హెచ్డీ కుమారస్వామి మాట్లాడుతూ మేకిన్ ఇండియా వంటి కార్యక్రమాలతో మనం ఎలక్ట్రిక్ మొబిలిటీ వైపు మళ్లుతున్నామని, పరిశ్రమ వృద్ధికి, నిలకడతో కూడిన వృద్ధికి ఇది కీలకమని అన్నారు.

# నింగిలోకి దూసుకెళ్లిన స్పేస్ ఎక్స్ రాకెట్

**● కెన్నడీ స్పేస్ సెంటర్ నింగిలోకి ఫాల్కన్-9 రాకెట్**



ఫ్లోరిడా: ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ నేతృత్వంలోని 'స్పేస్ఎక్స్' అంతరిక్ష సంస్థ చరిత్ర సృష్టించేందుకు సిద్ధమైంది. తొలిసారి అంతరిక్షంలో ప్రైవేటు స్పేస్వాక్ నిర్వహించేందుకుగానూ.. 'పోలా రిస్ డాన్' ప్రాజెక్టు కింద నలుగురు వ్యోమగాములను నింగిలోకి పంపింది. ఈ మేరకు ఫ్లోరిడాలో కెన్నడీ స్పేస్ సెంటర్ నుంచి ఫాల్కన్-9 రాకెట్ దూసుకెళ్లింది. ఈ మొత్తం మిషన్కు వ్యాపారవేత్త జేర్డ్ ఇస్సాక్మన్ నేతృత్వం వహిస్తున్నారు. అమెరికా ఎయిర్ఫోర్స్ మాజీ ఉద్యోగి స్కాట్ కిడ్ దీనికి పైలట్గా వ్యవహరిస్తున్నారు. వారితోపాటు స్పేస్ఎక్స్కు చెందిన మిషన్ ఇంజినీర్లు సారా గిల్లి, అన్నా మెనోన్ ఉన్నారు. పోలారిస్ మిషన్లో తలపెట్టిన మూడు మానవసహిత యాత్రల్లో ఇది మొదటిది. ఈ ప్రాజెక్టులో మొత్తం స్పేస్ఎక్స్ పరికరాలనే వినియోగిస్తారు.

# వచ్చే ఐదేళ్లలో 5వేల సైబర్ కమాండోలు రెడీ

**● సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ తొలి ఆవిర్భావ దినోత్సవంలో అమిత్ షా ● సీఎఫ్ఎంసీని జాతికి అంకితం చేసిన అమిత్‌షా ● సైబర్ క్రైమ్ అరికట్టేందుకు అందుబాటులోకి 4 ప్లాట్‌ఫామ్‌లు ● సైబర్ భద్రత లేకుండా దేశాభివృద్ధి సాధ్యం కాదు: అమిత్ షా**

ఢిల్లీ: సైబర్ దాడులు నిరోధించేందుకు అత్యున్నత అధికారుల బృందాన్ని ఏర్పాటు చేస్తామని కేంద్రహోంమంత్రి అమిత్ షా వెల్లడించారు. ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ తొలి ఆవిర్భావ దినోత్సవంలో అమిత్ షా పాల్గొన్నారు. జాతీయ భద్రతలో సైబర్ సెక్యూరిటీ భాగమన్న ఆయన.. సైబర్ భద్రత లేకుండా దేశాభివృద్ధి సాధ్యం కాదన్నారు. సైబర్ నేరాలను ఎదుర్కొనేందుకు రానున్న ఐదేళ్లలో 5 వేల సైబర్ కమాండోలను శిక్షణ ద్వారా సిద్ధం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం యోచిస్తోందన్నారు. దేశంలో సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని.. వాటిని ఎదుర్కొనేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రణాళిక రచిస్తోందని తెలిపారు.
సైబర్ సెక్యూరిటీ ప్రాముఖ్యత గురించి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. దేశాభివృద్ధిలో సైబర్ సెక్యూరిటీ కీలక భూమిక పోషిస్తుందని.. మానవత్వానికి ఈ సాంకేతికత ఓ వరం లాంటిదన్నారు. సైబర్ నేరానికి హద్దులు లేవని.. దానివల్ల కలిగే ముప్పును కలిసి ఎదుర్కొనేందుకు వాటాదారులంతా ముందుకురావాలని అమిత్ షా పిలుపునిచ్చారు. "సైబర్ సెక్యూరిటీ జాతీయ భద్రతలో అంతర్భాగం. ప్రస్తుతం ఇది అత్యంత ప్రాధాన్యత గల అంశంగా మారింది. ఇది లేకపోతే దేశాభివృద్ధి సాధ్యం కాదు. అందుకోసం మనమంతా కలసికట్టుగా కృషి చేయాలి. ఈ సాంకేతికత మానవత్వానికి ఓ వరం లాంటిది. దేశ ఆర్థిక పురోగతికి ఇది ఎంతగానో దోహదపడుతుందనడంలో ఏ సందేహం లేదు" అని అమిత్ షా పేర్కొన్నారు.
**సైబర్ ప్రపంచం సురక్షితంగా:** దేశంలో సైబర్ నేరాలు పెరిగిపోతున్న నేపథ్యంలో వాటిని ఎదుర్కొనేందుకు కేంద్రప్రభుత్వం ప్రణాళిక రచిస్తోందని తెలిపారు. "సైబర్ నేరాలను ఎదుర్కొనేందుకు రానున్న ఐదేళ్లలో 5 వేల సైబర్ కమాండోలను శిక్షణ ద్వారా సిద్ధం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది. ప్రపంచంలో జరిగే లావాదేవీల్లో 46 శాతం భారత్లోనే జరుగుతున్నాయి. కాబట్టి, సైబర్ ప్రపంచాన్ని సురక్షితంగా మార్చాల్సిన అవసరం ఉంది" అని దాన్ని ప్రాముఖ్యతను షా నొక్కి చెప్పారు. దేశంలో జరుగుతున్న సైబర్ నేరాలపై పోరాడేందుకు ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ నేతృత్వంలో నాలుగు ఫ్లాట్ఫామ్లను కూడా షా ప్రారంభించారు. కాగా.. కేంద్ర హోంశాఖ ఆధ్వర్యంలో 14సిను 2018లో స్థాపించారు. దీనిద్వారా దేశంలోని సైబర్ నేరాలకు సంబంధించిన పలు సమస్యలను పరిష్కరించేందుకు వీలుగా జాతీయస్థాయిలో సమన్వయ కేంద్రాన్ని ఏర్పాటుచేయడం దీని లక్ష్యం. ఈ చట్టాన్ని అమలుచేసే సంస్థల సామర్థ్యాలను మెరుగుపరచడంతో పాటు వాటాదారుల మధ్య సమన్వయాన్ని పెంపొందించేందుకు 14సి దోహదపడుతుంది.



# ప్రపంచంలోనే ఉత్తమ దేశంగా స్విట్జర్లాండ్

**● రెండో స్థానంలో జపాన్ ●3,4,5 స్థానాల్లో అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా ● 33వ స్థానంలో నిలిచిన భారత్**



న్యూయార్క్: స్విట్జర్లాండ్.. ఈ పేరు వినగానే అందమైన ఆల్ప్స్ పర్వతాలు, ప్రకృతి సోయగాలు కళ్లముందు కదలాడుతాయి. స్విస్ అనగానే రాజకీయ నాయకుల 'బ్లాక్ మనీ' ఆరోపణలే గుర్తొస్తాయి. వీటన్నింటికి మించి పర్యటకులకు స్వర్గధామంగా నిలిచే ఈ చిన్న దేశం తాజాగా అరుదైన ఘనత సాధించింది. ప్రపంచంలోనే అత్యుత్తమ దేశంగా నిలిచింది. యూఎస్ న్యూస్ అండ్ వరల్డ్ రిపోర్ట్ విడుదల చేసిన 'బెస్ట్ కంట్రీస్ ర్యాంకింగ్ 2024'లో స్విట్జర్లాండ్ అగ్రస్థానం దక్కించుకుంది. వరుసగా మూడో ఏడాది ఈ దేశం నంబర్ వన్గా నిలవడం విశేషం. సాహసం, వారసత్వం, వ్యాపార అవకాశాలు, జీవన నాణ్యత పరిమాణాలు, సంస్కృతి, సంప్రదాయాలు తదితర అంశాల ఆధారంగా చేపట్టి ఈ ర్యాంకింగ్స్ను విడుదల చేశారు. మొత్తం 89 దేశాలతో జాబితాను రూపొందించారు. అత్యధిక విభాగాల్లో ఉన్నతంగా ఉన్న స్విట్జర్లాండ్.. ఈ జాబితాలో తొలి స్థానం దక్కించుకుంది. ఇప్పటివరకు మొత్తంగా ఏడుసార్లు ఈ దేశం 'బెస్ట్ కంట్రీ'గా నంబర్ వన్ ర్యాంక్ను సాధించింది.
ఇక, జపాన్ రెండో స్థానంలో నిలవగా.. అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా తర్వాతి స్థానాలను దక్కించుకున్నాయి. ఈ జాబితాలో భారత్ 33వ స్థానంలో ఉంది. గతేడాదితో పోలిస్తే మన దేశం మూడు స్థానాల కిందకు పడిపోవడం గమనార్హం. ఆసియా నుంచి జపాన్, సింగపూర్, చైనా, దక్షిణ కొరియా మాత్రమే ఇప్పటివరకు టాప్ 25లో చోటు దక్కించుకోగలిగాయి.



# మోడీని శత్రువుగా చూడలేదు

**● మోడీ అంటే ద్వేషం లేదు ● యూఎస్ పర్యటనలో రాహుల్ ఆసక్తికర వ్యాఖ్యలు ● మా అభిప్రాయాలు మాత్రమే వేరు ● ఆయన పనులను అర్థం చేసుకోగలను ● మంచి ఫలితాలు ఇస్తాయనుకోవడం లేదు: రాహుల్**

వాషింగ్టన్: మూడు రోజుల పర్యటనలో భాగంగా లోక్సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అమెరికాలో పర్యటిస్తున్నారు. అందులోభాగంగా వరుసగా వివిధ సభల్లో ఆయన పాల్గొని ప్రసంగిస్తున్నారు. ఆ క్రమంలో ప్రఖ్యాత జార్జ్ టౌన్ విశ్వవిద్యాలయంలోని విద్యార్థులతో మంగళవారం రాహుల్ గాంధీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. భారతీయ జనతా పార్టీతోపాటు దాని అనుబంధ సంస్థ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) పై ఆరోపణలు గుప్పించారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల వేళ.. బీజేపీ, ఆర్ఎస్ఎస్ వ్యవహరించిన తీరును ఈ సందర్భంగా ఆయన ఎండగట్టారు. ఈ ఎన్నిలకు ముందు విద్యా విధానం, మీడియా, దర్యాప్తు సంస్థలను ఈ రెండు ఎలా తమ అధీనంలోకి తీసుకుంది రాహుల్ గాంధీ వివరించారు. ఇదే విషయాన్ని తాము ఎన్నికల ముందు ప్రజలకు చెప్పాము. కానీ నాడు ప్రజలకు ఈ విషయం మాత్రం అర్థం కాలేదన్నారు. అంతేకాదు.. రాజ్యాంగం చదవాలంటూ నాడు బీజేపీ నేతలు తమకు సూచించారని తెలిపారు. రాజ్యాంగంలో ఉన్న అంశాలకు, బయట జరుగుతున్న అంశాలకు ఏ మాత్రం పొంతన లేకుండా ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలు స్వేచ్ఛగా నిష్పక్షపాతంగా జరగలేదన్నారు. అందుకే బీజేపీకి 240 సీట్లు దక్కాయని చెప్పారు. ఈ ఎన్నికలే స్వేచ్ఛగా నిష్పక్షపాతంగా జరిగి ఉంటే ఆ పార్టీకి అన్ని సీట్లు వచ్చి ఉండేవి కావని ఆయన తెలిపారు. ఎన్నికల వేళ.. తమ బ్యాంక్ ఖాతాలను స్తంభించ చేసి.. వారు మాత్రం ఆర్థికంగా లబ్ది పొందారని చెప్పారు. అదీకాక వారికి ఎలా కావాలో అలా కేంద్ర ఎన్నికల సంఘం వ్యవహరిస్తుందని విమర్శించారు. దేశంలోని వివిధ రాష్ట్రంలో ఎన్నికల ప్రచారాన్ని ప్రధాని నరేంద్ర మోదీ అజెండా మేరకే చేశారన్నారు. అందులోభాగంగా వివిధ రాష్ట్రాల్లో పలు విధాలుగా ప్రచారం సాగిందని రాహుల్ గాంధీ ఈ సందర్భంగా గుర్తు చేశారు. రానున్న రెండు మూడు మాసాల్లో జరిగే అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని రాహుల్ గాంధీ ధీమా వ్యక్తం చేశారు. దీంతో బీజేపీ భ్రష్టు పట్టించిన సంస్థలను మళ్లీ గాడిలోకి తీసుకు వస్తామని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ఇక ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా రాహుల్ గాంధీ గుర్తు చేశారు. ఆ క్రమంలో బీజేపీ 300 నుంచి 400 సీట్లు గెలుస్తుందంటూ ఆయన ప్రకటించారన్నారు. కానీ ఈ ఎన్నికల్లో బీజేపీకి 240 స్థానాలకే పరిమితమైందని చెప్పారు. అలాగే తాను దేవునితో నేరుగా సంభాషిస్తానంటూ మోదీ చేసిన నాటి వ్యాఖ్యలను ఈ సందర్భంగా రాహుల్ గాంధీ ప్రస్తావించారు. మోదీ మానసిక పరిస్థితిపై రాహుల్ కీలక వ్యాఖ్యలు చేశారు. అయితే ప్రధాని మోదీ అంటే తనకు కోపం లేదన్నారు. కానీ ఆయన చూసే దృకోణంపైనే తన ఆగ్రహమంతా అని రాహుల్ గాంధీ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ మూడు రోజుల పర్యటనలో భాగంగా అమెరికాలో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. అందులోభాగంగా సోమవారం టెక్సాస్లోని ఓ సభలో రాహుల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత్లో లెక్కలేనంత ప్రతిభ ఉందన్నారు. కానీ ఆ ప్రతిభకు మాత్రం దేశంలో చోటు లేదన్నారు. రాహుల్ చేసిన ఈ వ్యాఖ్యలపై బీజేపీ మండిపడింది. భారత్ పరువు తీయడానికి రాహుల్ విదేశాల్లో పర్యటిస్తున్నారని బీజేపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం విధితమే.

# అమెరికా ఎన్నికల్లో వెనుకబడిన కమల

**● ప్రముఖ విశ్లేషకుడు నేట్ సిల్వర్ విశ్లేషణ**



వాషింగ్టన్: అమెరికా ఎన్నికల్లో గెలుపు డెమోక్రటిక్ అభ్యర్థి కమలా హారిస్ చేజారుతున్నట్లు ప్రముఖ పోల్ అనలిస్ట్ నేట్ సిల్వర్ ప్రకటించాడు. వారం రోజుల వ్యవధిలోనే ఆమె పాపులారిటీ గణనీయంగా తగ్గిందని.. ప్రజాభిప్రాయ సేకరణల్లో ట్రంప్ బలంగా పుంజుకొన్నట్లు పేర్కొన్నాడు. సిల్వర్ బులెటిన్ పేరిట తాను రాసిన బ్లాగ్లో పలు కీలక విషయాలను ప్రస్తావించాడు. న్యూయార్క్ టైమ్స్-సియాన కాలేజ్ పోల్స్ను విశ్లేషిస్తూ ఈ విషయాన్ని తెలిపాడు. అమెరికాలో ఉత్తమమైన ఎన్నికల విశ్లేషకుడిగా పేరున్న నేట్ సిల్వర్ కమలా హారిస్కు చేదువార్త అందించారు. ఎన్నికల రేసులో ఓ బలమైన మార్పు కనిపిస్తోందని పేర్కొన్నాడు. పెన్సిల్వేనియా గవర్నర్ జోష్ షాపిరోను కాదని మిన్నోసోటా గవర్నర్ టిమ్ వాల్జ్ ఉపాధ్యక్ష అభ్యర్థిగా ఎంపిక చేయడమే కమలా చేసిన భారీ తప్పిదమని పేర్కొన్నాడు. పెన్సిల్వేనియా వంటి స్వింగ్స్టేట్ డెమోక్రాట్ల చేజారే పరిస్థితి నెలకొందన్నాడు. పెన్సిల్వేనియాలో షాపిరో బలమైన పాపులారిటీ ఉన్న నాయకుడని సిల్వర్ అభిప్రాయపడ్డాడు. తటస్థ ఓటర్లను ఆకర్షించడానికి అతడు బలమైన ఎంపికగా పేర్కొన్నాడు. అతడి ఇజ్రాయెల్ మద్దతు విధానాలను వామపక్ష నేతలు వ్యతిరేకిస్తున్నట్లు పేర్కొన్నాడు. ఏమైనా జరిగితే అతడు తిరిగి రేసులోకి రావచ్చని ప్రచారం జరుగుతున్నట్లు వెల్లడించాడు. పెన్సిల్వేనియా రాష్ట్రంలో 19 ఎలక్టోరల్ ఓట్లు ఉన్నాయి. ఎన్నికల్లో ఇవి అత్యంత కీలకమైనవి. న్యూయార్క్ టైమ్స్-సియాన కాలేజ్ పోల్స్లో 47శాతం మంది ఆమె మరీ ఉదారవాదిగా అభిప్రాయపడుతున్నట్లు సిల్వర్ పేర్కొన్నాడు. ముఖ్యంగా డిగ్రీ లేని శ్వేతజాతి ఓటర్లు, గ్రామీణ ప్రాంతాల్లో, వృద్ధుల్లో హారిస్కు పాపులారిటీ లేదని పేర్కొన్నాడు. వీరే స్వింగ్ స్టేట్స్లో అత్యధిక జనాభా అని వెల్లడించాడు. తాజాగా ప్రజాభిప్రాయ సేకరణల ఫలితాలు ఆమెకు ఓ మేలుకొలుపు కావాలని సిల్వర్ వ్యాఖ్యానించాడు. కమలా హారిస్ ఎన్నికల్లో భాగంగా తన ప్రత్యర్థి డొనాల్డ్ ట్రంప్తో నేడు తొలి డిబేట్కు సిద్ధమవుతున్నారు. దీనికి ఫిలడెల్ఫియా వేదిక కానుంది.


# బెంగాల్‌లో కొనసాగుతున్న నిరసనలు

**● సుప్రీం కోర్టు చెప్పినా విధుల్లో చేరని వైద్యులు ● బాధితురాలికి న్యాయం జరిగేంత వరకు విధుల్లో చేరే ప్రసక్తేలేదు ● డిమాండ్లు నెరవేరే వరకు నిరసనలు కొనసాగిస్తాం ● తేల్చి చెప్పిన బెంగాల్ వైద్యులు**

కోల్ కతా: కోల్ కతాలోని ఆర్జీ కర్ ప్రభుత్వ కళాశాల ఆసుపత్రిలో జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన ప్రకంపనలు సృష్టిస్తోంది. నిరసన చేస్తున్న వైద్యులు నేటి సాయంత్రంలోగా విధుల్లో చేరాలని సుప్రీం కోర్టు ఆదేశించినా.. ఇంకా ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. బాధితురాలికి న్యాయం జరిగేంత వరకు విధుల్లో చేరే ప్రసక్తేలేదంటూ వైద్యులు చెబుతున్నారు.
**అప్పటివరకు నిరసనలు కొనసాగింపు:** "మా డిమాండ్లు నెరవేరేంత వరకు ఈ నిరసనలు కొనసాగుతూనే ఉంటాయి. కోల్కతా పోలీస్ కమిషనర్, ఆరోగ్య కార్యదర్శి, హెల్త్ సర్వీసెస్ డైరెక్టర్, వైద్య విద్య డైరెక్టర్లను తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరాము. బాధితురాలికి న్యాయం జరిగేంత వరకు ఈ ఆందోళనలు కొనసాగుతూనే ఉంటాయి" అని వైద్యులు తేల్చి చెప్పారు. కాగా.. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్కతా హత్యాచార ఘటనపై ఇటీవల విచారణ చేపట్టిన సుప్రీం కోర్టు.. పశ్చిమ బెంగాల్ ఆరోగ్య శాఖ సమర్పించిన నివేదికను పరిశీలించిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో వైద్యుల నిరసనలతో ఇప్పటివరకు 23 మంది ప్రాణాలు కోల్పోయారని అందులో తెలిపింది. మరోవైపు, కేసు దర్యాప్తుపై కొత్తగా మరో నివేదిక ఇవ్వాలని సీబీఐని న్యాయస్థానం ఆదేశించింది. అదే విధంగా వైద్యురాలిపై జరిగిన హత్యాచారానికి నిరసనగా ఆందోళనలు చేస్తున్న వైద్యులు మంగళవారం సాయంత్రం 5 గంటల్లోపు విధుల్లోకి చేరాలని సోమవారం సుప్రీంకోర్టు ఆదేశించింది. లేకపోతే కఠిన చర్యలు తప్పవని ధర్మాసనం హెచ్చరించింది. ఏ నిరసన అయినా, ఆందోళనలు అయినా.. విధులను విస్మరించి చేయడం సరికాదని.. తక్షణమే విధుల్లోకి చేరి రోగులకు సేవలందించాలని సూచించింది. మంగళవారం సాయంత్రం 5 గంటల లోపు విధులకు హాజరైన వారిపై ఎలాంటి క్రమశిక్షణ చర్యలు ఉండవని.. నిరసనలు కొనసాగిస్తే మాత్రం కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేసింది. న్యాయస్థానం విధించిన డెడ్లైన్ పూర్తి అయినా.. వైద్యులు మాత్రం ఇంకా నిరసనలు కొనసాగిస్తూనే ఉన్నారు. బాధితురాలికి న్యాయం జరిగేంత వరకు ఆందోళనలను కొనసాగిస్తామని వైద్యులు తేల్చి చెప్పారు.



# రష్యాలో భారీగా తగ్గిన జనన రేటు



మాస్కో: రష్యాకు కొత్త చిక్కులు వచ్చిపడుతున్నాయి. గత కొన్నేళ్లుగా రష్యాలో జనన-మరణాల్లో అంతరం భారీగా పెరుగుతున్నట్లు తాజాగా విడుదలైన అధికారిక డేటా వెల్లడించింది. ఇందులో వెల్లడించిన గణాంకాల ప్రకారం రష్యాలో ఈ ఏడాదిలో జూన్ వరకు 5,99,600 మంది పిల్లలు జన్మించారు. 2023 జూన్తో పోలిస్తే దాదాపు 16,000 పిల్లలు తక్కువగా పుట్టారు. 2024 జూన్లో లక్ష కంటే తక్కువ మంది శిశువులు జన్మించినట్లు. దీంతో నవజాత శిశువుల సంఖ్య 6 శాతం తగ్గినట్లుగా ఇటీవల రష్యన్ మీడియా వర్గాలు వెల్లడించాయి. 1999 నుంచి జననాల రేటులో తగ్గుదల కనిపిస్తున్నట్లుగా నివేదిక పేర్కొంటోంది. అంతేకాకుండా 2024 జనవరి నుంచి జూన్ మధ్య 3,25,100 మరణాలు నమోదయ్యాయని, గత ఏడాదితో పోలిస్తే ఇవి 49,000 అధికమని పేర్కొంది. రష్యాకు వచ్చిన వలసదారుల జనాభా 20.1 శాతం ఉండటంతో ఈ క్షీణత కొంతవరకు భర్తీ అయినట్లు గణాంకాలు తెలుపుతున్నాయి. దేశంలో తక్కువ జననాలు నమోదవడాన్ని క్రెమ్లిన్ ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ ఓ విపత్తుగా అభివర్ణించారు. ఇటీవల రష్యా దిగువ సభ డూమాలోని కుటుంబాల రక్షణ కమిటీ అధిపతి నినా ఒస్టానినా మాట్లాడుతూ జననాల రేటు తగ్గుదలపై ఆందోళన వ్యక్తంచేశారు. దీనికోసం "ప్రత్యేక జనాభా ఆపరేషన్" చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. కొన్నేళ్లుగా దేశంలో జనాభా పెరగడానికి సోవియట్ కాలంలో అమల్లో ఉన్న ఓ పురస్కారాన్ని 2022లో అధ్యక్షుడు పుతిన్ మళ్లీ పునరుద్ధరించారు. 10, అంతకంటే ఎక్కువమంది పిల్లల్ని కనే మహిళలకు మిలియన్ రూబెల్స్ (భారత కరెన్సీలో దాదాపు రూ.13లక్షలకు పైన) నజరానా, 'మదర్ హీరోయిన్' అవార్డును ఇస్తామని పుతిన్ సర్కారు ప్రకటించింది. అయితే 10వ బిడ్డ మొదటి పుట్టినరోజు నాడు ఈ నగదు చెల్లిస్తామని పేర్కొంది. అప్పటికి మిగతా 9 మంది పిల్లలు జీవించి ఉండాలని షరతు పెట్టారు. ఈ అవార్డుకు సంబంధించి అప్పట్లో రష్యా మీడియాలో పలు కథనాలు వెలువరించాయి. అయినా జనాభాలో పెరుగుదల కనిపించకపోవడంతో ప్రభుత్వం ఆందోళన వ్యక్తంచేస్తోంది. యుద్ధం వల్ల భారీగా సైనికులు, ప్రజలు ప్రాణాలు కోల్పోతుండటంతో జనన-మరణాల్లో అంతరం భారీగా పెరుగుతుందనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి.

# కేరళ ప్రభుత్వంపై హైకోర్టు ఆగ్రహం

**● జస్టిస్ హేమ కమిటీ నివేదిక ఇచ్చినా ఎందుకు చర్యలు తీసుకోలేదు ● నాలుగేళ్లు ఖాళీగా కూర్చున్నారా..? అంటూ ప్రభుత్వంపై తీవ్ర వ్యాఖ్యలు ● సమస్యల పరిష్కారానికి ఏం చేస్తున్నారు? ● ఇలాంటి పరిస్థితి ఉండటం దారుణం ● అన్నింటినీ పరిగణలోకి తీసుకోవాలని సిట్‌కు ఆదేశం**




తిరువనంతపురం: హేమ కమిటీ రిపోర్ట్ గత కొన్ని రోజులుగా మలయాళ చిత్ర పరిశ్రమను కుదిపేస్తోన్న విషయం తెలిసిందే. ఎంతోమంది నటీమణులు చిత్ర పరిశ్రమలో తాము ఎదుర్కొన్న పరిస్థితులను బయటకు వెళ్లగక్కుతున్నారు. ఈ తరుణంలో కేరళ హైకోర్టు, రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తంచేసింది. మలయాళ చిత్ర పరిశ్రమలో లైంగిక వేధింపులను ఆ కమిటీ బయటపెట్టిన తర్వాత కూడా ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంపై తీవ్ర వ్యాఖ్యలు చేసింది. "మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు మీరు ఏం చేస్తున్నారు..?" అని ప్రశ్నించింది. "నాలుగేళ్లు ఖాళీగా కూర్చున్నారా..?" అంటూప్రభుత్వం తీరుపై ఆందోళన వ్యక్తంచేసింది. "రాష్ట్రం ఉదాసీన వైఖరి మమ్మల్ని ఆందోళనకు గురిచేస్తోంది. ఒక కమిటీ వేసి, నాలుగేళ్లు ఖాళీగా కూర్చున్నారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు మీరు ఏం చేస్తున్నారు..? మనలాంటి రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితి ఉండటం దారుణం. మన రాష్ట్రంలో మహిళల జనాభానే అధికం. ఈ వేధింపుల వ్యవహారం చిన్న విషయం కాదు. సిట్ అన్ని విషయాలను పరిగణనలోకి తీసుకోవాలి" అని కోర్టు పేర్కొంది. అలాగే ప్రభుత్వం మౌనాన్ని ఒక అవకాశంగా చూడొద్దని, ఈ వివక్షాపూరిత పరిస్థితులు మారాలని స్పష్టం చేసింది. ప్రస్తుతం ఉన్న చట్టాలతో సమస్యలకు పరిష్కారం లభించకపోతే.. కొత్త చట్టాలను తీసుకురావడం గురించి ప్రభుత్వాలు యోచించాలని సూచించింది. 2017లో కొచ్చిలో మలయాళ నటి కిడ్నాప్ కేసు సంచలనం సృష్టించింది. రౌడీలతో ఆమెపై లైంగిక వేధింపులు జరిపినట్లు నటుడు దిలీప్పై ఆరోపణలు వచ్చాయి. ఆ కేసులో అతడు అరెస్టు అయ్యాడు. ఈ నేపథ్యంలో మాలీవుడ్లో మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలపై అధ్యయనం చేసేందుకు కేరళ ప్రభుత్వం 2019లో జస్టిస్ హేమ నేతృత్వంలో కమిటీని ఏర్పాటుచేసింది.

# సీతారాం ఏచూరి పరిస్థితి విషమం

**● ఎయిమ్స్ లో వెంటిలేటర్ పై ట్రీట్మెంట్ ● ఆగస్టు 19 నుంచి చికిత్స పొందుతున్న సీతారాం ఏచూరి ● ఏచూరిని నిరంతరం పర్యవేక్షిస్తున్న డాక్టర్ల బృందం ● ఎక్స్ వేదికగా వెల్లడించిన సీపీఎం పార్టీ**



ఢిల్లీ: సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి పరిస్థితి విషమంగా ఉంది. ఢిల్లీ ఎయిమ్స్ లో 72 ఏళ్ల ఏచూరికి వెంటిలేటర్ పైన ట్రీట్మెంట్ జరుగుతోంది. ఆయనకు తీవ్రమైన శ్వాసకోశ ఇన్ ఫెక్షన్ జరిగిందని సీపీఎం పార్టీ ప్రకటించింది. "సీతారాం ఏచూరి తీవ్రమైన శ్వాసకోస ఇన్ఫెక్షన్ తో బాధపడుతున్నారు. ప్రస్తుతం ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. ఆయన పరిస్థితి విషమంగా ఉంది. డాక్టర్ల బృందం ఏచూరిని నిశితంగా, నిరంతరం పర్యవేక్షిస్తోంది" అని సోషల్ మీడియా ఎక్స్ లో సీపీఎం పార్టీ పోస్టు పెట్టింది. ఆగస్టు 19వ తేదీన ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్లో చేరారు. న్యుమోనియా లాంటి ఛాతి ఇన్ఫెక్షన్తో ఏచూరి బాధపడుతున్నట్లు తేలింది. అప్పట్నుంచి ఆయన అక్కడే ట్రీట్మెంట్ తీసుకుంటున్నారు. కాగా.. ఆయన పరిస్థితి ఇబ్బందికరంగా మారడంతో వైద్యుల నిర్ణయం మేరకు వెంటిలేటర్ పైన చికిత్స పొందుతున్నారు. ఆ తర్వాత ఆరోగ్య పరిస్థితి నిలకడగా మారిందదని.. చికిత్సకు ఆయన సానుకూలంగా స్పందిస్తున్నట్లు పార్టీ పేర్కొంది. దీంతో, ఆయన కోలుకుంటున్నారని అందరూ భావించారు. కాగా.. మంగళవారం ఆయన పరిస్థితి మరింత దిగజారిందని పార్టీ ప్రకటించింది. ఏచూరి ఆరోగ్య పరిస్థితిపై సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ స్పందించారు. వామపక్ష ఉద్యమాలకు ఏచూరి ఒక ఐకాన్.. ఆయన త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నానని ప్రకటించారు. ఎన్నో సమస్యలపై పోరాడిన ఆయన.. ఇప్పుడు తన శరీరంతోనే పోరాడుతున్నాడని అన్నారు.



# వరద నష్టంపై ఆందోళన వద్దు

**ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి:** వరద వల్ల జరిగిన నష్టాన్ని సచివాలయ ఉద్యోగులు ఇంటింటికీ వచ్చి నమోదు చేస్తారని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యుఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖాశామాత్యులు ఎస్.సవిత భరోసా ఇచ్చారు. మంగళవారం విజయవాడ నగరంలోని 54, 55, 56 డివిజన్లలో టీడీపీ నాయకులు ఎంఎస్ బేగ్ , సుబ్బారావు జగన్ మోహన్ తో మంత్రి పర్యటించారు. ముందుగా 54, 55 డివిజన్లలో...తరవాత 56 డివిజన్ వరద ప్రభావిత ప్రాంతాల్లో కలియ తిరిగారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికీ, షాపులకు వెళ్లి బాధితులతో మాట్లాడారు. వరదల వల్ల అన్నీ కోల్పోయి రోడ్డున పడ్డామని బాధితులు వాపోయారు. కట్టుకున్న బట్టలు సైతం బురదలో తడిచిపోయి, వాడుకోడానికి వీలులేకుండా పోయాయని, గృహోపకరణాలు, వాహనాలు పాడైపోయాయన్నారు. దీనిపై మంత్రి సవిత స్పందిస్తూ...ఎవరూ ఆందోళన చెందొద్దని, సీఎం చంద్రబాబునాయుడు అన్ని విధాలా ఆదుకుంటారని భరోసా ఇచ్చారు. ఇంటింటికీ వచ్చి సచివాలయ ఉద్యోగులు వచ్చి... ఎంత నష్టం జరిగిందో నమోదు చేసుకుంటారన్నారు. ఆయా నష్టాల బట్టి ప్రభుత్వం సాయమందిస్తుందని మంత్రి తెలిపారు. ఫైరింజన్లతో ఇళ్లు, షాపులు శుభ్రం చేయించుకోవాలని సూచించారు. అనంతరం నిత్యావసర సరుకులను బాధితులకు మంత్రి పంపిణీ చేశారు. రేషన్ కార్డులేకున్నా...ఆధార్ కార్డు ఆధారంగా సరకులు పంపిణీ చేయాలని అధికారులకు మంత్రి స్పష్టంచేశారు.

**మమ్మల్ని గుండెల్లో పెట్టి చూసుకున్నేరు...** సీఎం చంద్రబాబు తమను గుండెల్లో పెట్టుకుని కాపాడుకున్నారని..అన్ని విధాలా ఆదుకున్నారని 56 డివిజన్ పాత రాజరాజేశ్వరిపేట కొత్త మసీదు వాసులు మంత్రి సవితకి తెలిపారు. వరదలు వచ్చిన రోజు నుంచి నేటి వరకూ అన్ని విధాలా తమకు సాయమందిస్తూ వస్తున్నారన్నారు. మోడల్ విలేజ్ గా సీఎం రేవంత్డొమోడల్

# సత్వరం గృహనష్టం గణన పూర్తి

● కలెక్టర్ లతో చరవాణి సదస్సులో ఆర్ పి సిసోడియా ఆదేశాలు ● బాధిత జిల్లాల పరిపాలనాధికారులకు నూతన యాప్ యాక్సిస్ ● 14వ తేదీకి వ్యవసాయ అధారిత నష్టం గణనకు అదేశాలు ● 48 అడుగులకు చేరితే గోదావరిపై రెండో ప్రమాద హెచ్చరిక ● సిఎం ఆదేశాల మేరకు బాధితులకు బాసటగా నిలిచేలా నష్టం గణన

**ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి:** ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రంలో వర్షాలు, వరద ప్రభావిత జిల్లాలలో బుధవారం సాయంత్రానికి గృహనష్టం గణన పూర్తి కావాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (రెవిన్యూ, విపత్తుల నిర్వహణ, భూపరిపాలన, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్) ఆర్ పి సిసోడియా స్పష్టం చేసారు. మంగళవారం విపత్తుల నిర్వహణ కార్యాలయం నుండి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, ఎఎస్ఆర్, కాకినాడ, ఏలూరు, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల కలెక్టర్ లతో చరవాణి అధారిత సదస్సును నిర్వహించారు. ప్రస్తుతం ఎన్ టి ఆర్ జిల్లాలో వాడుతున్న గణన యాప్ లో మాత్రమే వివరాలు నమోదు చేయాలని, అన్ని జిల్లాల కలెక్టర్లుకు యాప్ వినియోగానికి సంబంధించి యాక్సిస్ ఇవ్వటం జరగుతుందని తెలిపారు. యాప్ వినియోగంపై నైపుణ్యాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శౌరభ్ గౌర్ కలెక్టర్ లతో సమన్వయం చేస్తారన్నారు. వరద నష్టం అంచనాకు కేంద్రబృందం రాష్ట్రానికి వచ్చి ఉన్నందున, సమయాభావాన్ని దృష్టిలో ఉంచుకుని ఎక్కువ సంఖ్యలో గణన బృందాలను ఏర్పాటు చేసి పనిపూర్తి చేయాలని ఆదేశించారు. కృష్ణా జిల్లా కలెక్టర్ డికె బాలాజీ మాట్లాడుతూ లంక గ్రామాలకు రవాణా సౌకర్యం మెరుగు కానందున మరో రోజు సమయం కావాలని కోరగా, సిసోడియా అంగీకరించారు. గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ప్రస్తావనపై మాట్లాడుతూ బాధితులకు బాసటగా నిలిచేదిగా నష్టం గణన ఉండాలని సిఎం స్పష్టం చేసారని తదనుగుణంగా గృహ నష్టం అంచనాలు సానుభూతితో పూర్తి చేయాలన్నారు. మరోవైపు వ్యవసాయం, అధారిత రంగాల నష్టం గణన కూడా ఈ నెల 14వ తేదీకి పూర్తి కావాలని సిసోడియా కలెక్టర్లకు సూచించారు. ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయంతో పాటు ఉద్యానవన, మత్స్య, పశుసంవర్ధక శాఖల పరంగా జరిగిన నష్టం అంచానాలను నమోదు చేసేందుకు అధునీకరించిన యాప్ ను బుధవారం సాయంత్రానికి అందుబాటులోకి తీసుకువస్తామని, తదనుగుణ ఏర్పాట్లలలో జిల్లా యంత్రాంగాలు ఉండాలని ఆదేశించారు. మాన్యువల్ నమోదును ఎట్టిపరిస్థితులలో అంగీకరించే ప్రసక్తే లేదని సిసోడియా స్పష్టం చేసారు. రాష్టంలోని వివిధ ప్రాంతాలలో ప్రవహిస్తున్న నాగావళి, తోటపల్లి, వంశధార, ఏలేశ్వరం తదితర నదులలో నీటి ప్రవాహాల గురించి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (రెవిన్యూ, విపత్తుల నిర్వహణ, భూపరిపాలన, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్) అక్కడి కలెక్టర్లతో అరా తీసారు. శ్రీకాకుళం కలెక్టర్ స్వప్నిల్ దినకర్ జిల్లాలోని నదుల ప్రవాహా పరిస్దితులను వివరించారు. గోదావరి ప్రస్తుతం 47 అడుగులు దాటి ప్రవహిస్తున్న నేపథ్యంలో, 48 అడుగులకు చేరే అవకాశం ఉన్నందున రెండో ప్రమాద హెచ్చరిక జారీ అయ్యే పరిస్దితులు కనిపిస్తున్నాయని, అంతా అప్రమత్తంగా ఉండాలని కోరారు. చరవాణి సదస్సులో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఇన్ స్పెక్టర్ జనరల్, కమీషనర్ శేషగిరి బాబు, విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ నిర్వహణ సంచాలకులు రోణంకి కూర్మనాధ్, అయా జిల్లాల కలెక్టర్లు హరీంద్ర ప్రసాద్, డాక్టర్ బిఆర్ అంబేద్కర్, స్వప్నిల్ దినకర్. విజయ కృష్ణన్, దినేష్ కుమార్, షాన్ మోహన్, వెట్రిసెల్వి, చదలవాడ నాగరాణి, ప్రశాంతి, ప్రఖర్ జైన్, అరుణ్ బాబు తదితరులు పాల్గొన్నారు.



# వదర బాధితులకు శ్రీకాళహస్తి ప్రజల వితరణ

## బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి



**ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి:** వరద బాధితులకు సాయం అందించేందుకు శ్రీకాళహస్తి నియోజకవర్గానికి చెందిన పలువురు విరాళాలు అందచేశారని ఆ నియోజకవర్గ శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మంగళవారం విజయవాడలో మీడియాకు వివరించారు. ప్రధానంగా విష్ణు కెమికల్స్ ఇండస్ట్రీ రూ.25 లక్షలు, రేజ్ పవర్ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ రూ.50 లక్షలు డొనేట్ చేశారని చెప్పారు. ముఖ్యమంత్రి విజయవాడలో వరద బాధితులకు సహాయక చర్యలు అందించడానికి ప్రతి ఎమ్మెల్యేకు ఒక డివిజన్ బాధ్యతలు అప్పగించారని, తాను నేను 64వ డివిజన్లో సహాయక చర్యలు, శానిటేషన్, నిత్యవసర వస్తువుల సరఫరా వంటి పనులు చూశానని చెప్పారు. నా భార్య, అమ్మ కూడా వరద బాధితుల నిమిత్తం విరాళాలు సేకరిస్తున్నారని, మా అమ్మ రెండు వేల చీరలు పంచి పెట్టారని చెప్పారు. శ్రీకాళహస్తి ఇండస్ట్రీస్ తరఫున రూ.1.3 కోట్లు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ తరఫున రూ.25 లక్షలు అందించారని చెప్పారు.

# విద్యుత్ ఉద్యోగుల వితరణ రూ.10.81 కోట్లు

## గొట్టిపాటి రవికుమార్



**ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి:** ఏపీ విద్యుత్ ఉద్యోగులు తమ ఒక రోజు జీతం రూ. 10,61,81,614 సిఎం సహాయ నిధికి అందచేశారని ఆ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మీడియాకు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యుత్ ఉద్యోగులు వరద ప్రభావిత ప్రాంతాల్లో పనిచేస్తూనే తమ సేవలు అందిస్తున్నారని, 3-4 లక్షల విద్యుత్ కనెక్షన్ల పునరుద్ధరణ చేశారని తెలిపారు. ఏపీ విద్యుత్ జెఎసి చైర్మన్ సాన కృష్ణయ్య మాట్లాడుతూ, విద్యుత్ ఉద్యోగులకు మొదటి నుంచి ముఖ్యమంత్రి ఎంతో సహకరిస్తున్నారని,విభజన సమయంలో విద్యుత్ ఉద్యోగులకు ముఖ్యమంత్రి సహకారం మరువలేనిదన్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితులలో ఉద్యోగులు అండగా నిలబడాలని కోరారు.

# హజ్ యాత్ర -2025 కు దరఖాస్తు గడువు పెంపు

● ఈ నెల 23వ తేదీ వరకు ఆన్లైన్ దరఖాస్తు పొడిగింపు ●ఏపీ మైనార్టీ సంక్షేమ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్



**ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి:** హజ్ యాత్ర కోసం హజ్ కమిటీ ఆఫ్ ఇండియా హజ్-2025 కు ఆన్లైన్ దరఖాస్తు నమోదు గడువు ను ను ఈనెల 23వ తేదీ వరకు పెంచినట్లు రాష్ట్ర మైనార్టీ సంక్షేమ,న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు.హజ్ దరఖాస్తుల ఫారమ్లను పూరించడానికి కేంద్ర హజ్ కమిటీ మొదట ఆగస్టు 13వ తేదీ నుంచి ప్రారంభించి చివరి తేదీ సెప్టెంబర్ 9వ తేదీ వరకు నిర్ణయించిందని, ప్రస్తుతం గడువు పొడిగించినట్లు తెలిపారు. హజ్ యాత్ర కోసం దరఖాస్తులు అన్నీ ఆన్లైన్ ద్వారా మాత్రమే స్వీకరించడం కోసం కేంద్రహజ్ కమిటీ దేశవ్యాప్త ప్రకటన చేయడం జరిగిందని తెలిపారు .ప్రతి యాత్రికుడు తన మెషిన్ రీడబుల్ ఇండియన్ ఇంటర్నేషనల్ పాస్పోర్ట్ వ్యాలిడిటీ హజ్ దరఖాస్తు ముగింపు తేదీకి ముందే జారీ చేయబడి ఉండాలని, 15-01-2026 వరకు చెల్లుబాటు అయ్యేలా ఉండాలని తెలిపారు. వయస్సు వయో పరిమితి లేదని,అయితే శిశువుల ప్రయాణం ఉచితం కాదని,పూర్తి విమాన ఛార్జీలో 10% వసూలు చేయబడుతుందని పేర్కొన్నారు. 2 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న దరఖాస్తుదారుకు వయోజన యాత్రికుడుగా ఛార్జీ విధించబడుతుందన్నారు.హజ్ కమిటీ ఆఫ్ ఇండియాద్వారా హజ్కు అర్హత జీవితకాలంలో ఒక్కసారి మాత్రమే ఉంటుందని తెలిపారు.మెహ్రమ్ లేకుండా కేటగిరీలో, 45 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు గల స్త్రీలు 4 లేదా అంతకంటే ఎక్కువ మంది మహిళల సమూహాలలో ప్రయాణించడానికి నిబంధనల ప్రకారం అనుమతించబడతారని తెలిపారు. లిహజ్-2025కు ఎంపికైన హజ్ యాత్రికులు మెడికల్ స్క్రీనింగ్ మరియు ఫిట్నెస్ సర్టిఫికేట్ సమర్పించాల్సి ఉంటుందన్నారు అంతేకాకుండా, యాత్రికులు ఎంబార్కేషన్ పాయింట్కి ప్రాధాన్యతా క్రమంలో రెండు ప్రాధాన్యతలను ఇవ్వాలని మరియు యాత్రికుల బస వ్యవధి 40-45 రోజుల వరకు ఉండవచ్చునని తెలిపారు. హజ్ యాత్ర -2025లో ఒక యూనిట్ కు కనీసం ఒకరు,గరిష్టంగా ఐదుగురు పెద్దలు, ఇద్దరు శిశువులు ఉండవచ్చని తెలిపారు హజ్ కమిటీ ఆఫ్ ఇండియా హజ్-2024 నుండి ప్రత్యేక 'హజ్ సువిధ' యాప్ను ప్రారంభించిందని తెలిపారు.దరఖాస్తుల పరిశీలనను, యాత్రకు సంబంధించి ఇతర వివరాలను తెలియజేయడం,యాత్రకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాల కల్పన విషయాలు తెలియపరిచేందుకు సులభతరం చేయడం కోసం భారతీయ హజ్ చేపట్టిన చర్యలతో యాత్రికులకు ఎక్కువ సౌలభ్యం,సౌకర్యాన్ని అందించడానికి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.సమాచార సాంకేతికతను ఉపయోగించాలనే లక్ష్యంతో ఆన్లైన్ విధానం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. దరఖాస్తుదారులు హజ్ కమిటీ సైట్ www.haj-committee.gov.in / www.apstatehajcommittee.com లో ఆన్లైన్ దరఖాస్తులను సమర్పించడానికి మరియు O/o A.P. రాష్ట్ర హజ్ కమిటీ ద్వారా సహాయాన్ని, వ్యక్తిగతంగా లేదా టోల్ ఫ్రీ నెం.1800-4257873, 0866- 2471786 లేదా మెయిల్ ద్వారా:aphajcommittee@gmail.com.పొందవచ్చునని తెలిపారు.రాష్ట్రానికి చెందిన హజ్ యాత్రికులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, పొడిగించిన నిర్ణీత గడువు ప్రకారం ఈనెల 23వ తేదీ లోపు సమయానికి హజ్ కోసం దరఖాస్తు చేసుకోవాలని మంత్రి ఫరూక్ విజ్ఞప్తి చేశారు.ఏపీ నుంచి హజ్ యాత్రకు వెళ్లాలనుకునే యాత్రికులు అందరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ,న్యాయశాఖ మంత్రి ఎన్ఎమ్ డి ఫరూక్ కోరారు.

# దుర్గమ్మ ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు మంత్రి ఆనం



**ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి:** ఇంద్రకీలాద్రి పై వున్న దుర్గమల్లేశ్వర స్వామివార్ల దసరా ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని దేవస్థానం అధికారులను దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశించారు. మంగళవారం నాడు కనకదుర్గ ఆలయాన్ని సందర్శించిన మంత్రి కొండ పై నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ పనులను పరిశీలించారు. నిర్మాణం పనుల పురోగతి అడిగి తెలుసుకున్నారు. అమ్మ వారి ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగ కుండా దేవస్థానం అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏర్పాట్లు విషయంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలిగిన తీవ్రమైన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. గతంలో జరిగిన ఇబ్బ%శీ%దులను దృష్టిలో ఉంచుకుని అవి పురావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. కొండా పై నిర్మిస్తున్న రి టైనింగ్ వాల్ పనులను త్వరిత్తగాతిన పూర్తి చేయాలనీ మంత్రి ఆనం ఆదేశించారు. దసరా ఉత్సవాల నిర్వాహణ కు సంబంధించి కార్యాచరణ ప్రణాళికను రెండు రోజుల్లో రూపొందించుకుని రావాలని దేవస్థానం అధికారులను ఆదేశించారు. ఈ సారి అమ్మవారి ఉత్సవాలను గతం లోకన్నా మిన్నగా నిర్వహించడం ద్వారా భక్తుల మనోభావాలను గెలుచుకో వా లని మంత్రి ఆదేశించారు. భక్తులకు ఈ మాత్రం అసౌకర్యం కలుగకుండా చూసుకోవాలని సూచించారు. ఈసమీక్ష సమావేశంలో దేవాదాయ శాఖా కమిషనర్ ఎస్. సత్యనారాయణ, దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రామారావు, దేవస్థానం ఇంజనీరింగ్ విభాగమికి చెందిన చీఫ్ ఇంజనీర్లు, టెక్నికల్ అడ్వైజ ర్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు వైసీపీ కుట్ర

● ప్రకాశం బ్యారేజ్ విధ్వంసానికి ఇసుక బోట్లతో ప్లాన్ ● కుట్ర వెనుక జగన్ రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, నందిగం సురేష్, తలశిల రఘురాం ● పాత్రధారులతో పాటు సూత్రధారులను అరెస్ట్ చేయాలని వర్ల రామయ్య డిమాండ్

**ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి:** జాతీయ సంపదైన ప్రకాశం బ్యారేజ్ విధ్వంసానికి ఇసుక బోట్లతో కుట్రపన్ని.. ప్రజల ధన మాన ప్రాణాలు తీసి.. చట్టబద్ధంగా ఎన్నికైన కూటమి ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయాలని వైసీపీ నేతలు ప్లాన్ చేశారని.. టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మండిపడ్డారు. ఈ కుట్ర వెనుక జగన్ మోహన్ రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, నందిగం సురేష్, తలశిల రఘురాంల కుట్ర ఉందని.. పాత్ర దారులతో పాటు సూత్రదారులను కూడా అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో నేడు ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

**వర్ల రామయ్య మాట్లాడుతూ..** వరదకు ముందు రోజు ఉద్దండరాయుని పాలెంలో ఉన్న పడవలను కావాలనే ప్రకాశం బ్యారేజ్ వైపుకు తెచ్చి.. బ్యారేజ్ ను ఢీ కొనే విధంగా నిలబెట్టారు. ఆ బోట్లు సరిగ్గా బ్యారేజ్ ను ఢీకొని ఉంటే.. దివిసీమ ఉప్పెన కంటే ప్రమాదం ఘోరంగా ఉండేది.. వందల ఊర్లు వరద ఉధృతికి కొట్టుకుపోయేవి. దాదాపు 20 లక్ష ఎకరాల సాగును నాశనం చేసేందుకు కుట్ర చేశారు. వైసీపీ నేతల అధికార దాహానికి ప్రజల ప్రాణాలను బలిచేయాలని చూశారు. దీనిపై అధికారులు సీరియస్ గా దర్యాప్తు చేయాలి. దీన్ని దేశ ద్రోహ నేరంతో సమానంగా భావించి ప్రత్యేకంగా దర్యాప్తు చేయాలి. ఈ కుట్రపై డీజీపీ ప్రత్యేక దృష్టిపెట్టాలి. ఇంత విధ్వంసానికి కుట్ర చేసిన వారిని విడిచిపెట్టకూడదు. జగన్ గత ఐదేళ్ల పరిపాలన అంతా అరాచకం, అస్తవ్యస్తం. కుట్రలు కుతంత్రాలతోనే జగన్ పాలన సాగింది. ఆయన పాలన అంతా నేరపూరితమే. గతంలో అధికారంలోకి రావడానికి జగన్ ఎన్నో క్రిమినల్ ఆలోచనలు చేశారు. ఎన్నికల్లో గెలుపు కోసం బాబాయిని గొడ్డలి వేటుకు బలిచేశారు.. ఆ కేసును అడ్డుకునేందుకు సీబీఐ అధికారులపై కూడా కేసులు పెట్టించారు. కోడి కత్తి కేసులో దళిత యువకున్ని బలిచేశారు.. ఐదేళు శీను జైల్లో మగ్గటానికి జగన్ రెడ్డే కారణం. తునిలో రైలును దగ్ధం చేశారు.. ఇవి జగన్ రెడ్డి, సజ్జలకు తెలియకుండా జరగలేదు. అధికారం నిలబెట్టుకోవడానికి నానా గడ్డి తినేలా 2024 ఎన్నికల ముందు గులకరాయి డ్రామాకు తెరలేపారు. ఏదైనా చేసి అధికారం పొందాలని పన్నాగం పన్నారు. ఎప్పుడు లేని విధంగా రికార్డులను తగలబెట్టి.. తప్పుల నుండి తప్పించుకోవాలని చూశారు. రాజకీయ లబ్ధీ కోసం పింఛన్ లు ఇవ్వకుండా ఎండల్లో తిప్పి 33 మంది అవ్వాతాతల చావుకు కారణం అయ్యారు. ఈ క్రిమినల్ ఆలోచనలతోనే నేడు ప్రకాశం బ్యారేజ్ కు ఎసరు పెట్టాలని చూశారు. ప్రకాశం బ్యారేజ్ ను ఢీకొట్టిన పడవలకు వైసీపీ రంగులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. దేవాలయం లాంటి టీడీపీ కార్యాలయంపై దాడిచేయించడానికి వెనుకాడని వ్యక్తి బ్యారేజ్ పై కుట్ర చేయలేదంటే ఎవరు నమ్ముతారు? నేడు వరద బాధితులకు చంద్రబాబు ఆపన్న హస్తం ఇచ్చి ఆదుకున్నారు.. బురదలో తిరిగి ఆయన బాధితులకు భరోసా కల్పించారు. జగన్ అధికారంలో ఉంటే అల్లాడే వాళ్లమని బాధితులే అంటున్నారు. ముద్రగడ పద్మనాభంను కులం మార్చుకునేలా చేసిన ఘనత జగన్ రెడ్డిదే. అంతే కాకుండా ప్రకాశం బ్యారేజ్ విధ్వంసానికి కుట్ర పన్నిన మాజీ ఎంపీ నందిగం సురేష్ కటకటాల్లో ఉంటే... జగన్ వెళ్లి ఆయన్ను పరామర్శించాలనుకోవడం సిగ్గుచేటు.. సరేష్ ను పరామర్శించడంపై జగన్ మరోసారి పునరాలోచించాలి. ప్రకాశం బ్యారేజ్ కు ఎసరు పెట్టిన వ్యక్తులు మునుముందు ఏదైనా చేయవచ్చు. అధికారులు, ప్రజలు వారి కుట్రపూరితమైన ఆలోచనలపై అప్రమత్తంగా ఉండాలి. పోలీసుల రిమాండ్ రిపోర్టులో కూడా ఇది కుట్ర అని.. ఇసుక పడవలు ఢీ కొన్నదాని వెనుక ఎవరు ఉన్నా శిక్షిస్తామని స్పష్టం చేశారు.



# త్రిబుల్ ఐటీ సమస్యలు పరిష్కరించండి




**తెలంగాణ బ్యూరో ప్రతినిధి:** త్రిబుల్ ఐటీ లో నెలకొన్న విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని టీజీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మాసంపల్లి అరుణ్ కుమార్ కోరారు. ఈ మేరకు బాసర త్రిబుల్ ఐటీ సమస్యలపై విద్యార్థి జన సమితి రాష్ట్ర అధ్యక్షులు మాసంపల్లి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రో.లింబాద్రి కి వినతి పత్రం సమర్పించారు. వెంటనే ప్రొఫెసర్ లింబాద్రి స్పందించి వైస్ చైర్మన్ వెంకటరమణ కు ఆదేశాలు జారీచేసి ఐఐఐటీ లో ఉన్న విద్యార్థుల సమస్యలపై స్పందించాలని బాసరకు పంపడం జరిగింది. ఈ సందర్భంగా మాసంపల్లి అరుణ్ కుమార్ పలు డిమాండ్లను పేర్కొంటూ ప్రొఫెసర్ లింబాద్రి కి వినతిపత్రం సమర్పించారు.తక్షణమే శాశ్వత వైస్ ఛాన్సలర్, డైరెక్టర్స్ ని నియమించాలి. ఫీజు రీయింబర్స్మెంట్ వె జంటనే చెల్లించాలి. పర్మినెంట్ స్టాఫ్ అపాయింమెంట్స్ టీచింగ్ & నాన్ టీచింగ్. విద్యార్థుల ఆత్మహత్య లపై పూర్తి విచారణ జరిపించాలి. లైబ్రరీ వనరులు పెంచాలి. మెరుగైన క్రీడా సౌకర్యాలు. మౌలిక సదుపాయాల అభివృద్ధి(కొత్త బాలికల హాస్టళ్లు మరియు అకడమిక్ బ్లాకులు తదితర డిమాండ్లతో మెరుగైన ఆరోగ్య సేవలందించాలని కోరుతూ తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ జన సమితి పార్టీ తరపున వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో లిరాష్ట్ర ఉపాధ్యక్షుడు మాలోతు రవి కుమార్,రాష్ట్ర నాయకులు డప్పు గోపి, జగిత్యాల జిల్లా అధ్యక్షులు దిలీప్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎటేలి శేఖర్ యాదవ్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఐలమ్మ పేరిట మహిళా రక్షణ కమిషన్

● చాకలి ఐలమ్మ స్ఫూర్తితో మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత ఇవ్వాలి
● మహిళా బిల్లులో బీసీమహిళల సబ్ కోటాకై ● తెలంగాణ ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తేవాలి
● రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్

**తెలంగాణ బ్యూరో ప్రతినిధి:** బీసీ రాజ్యాధికారి సమితి కేంద్ర కార్యాలయంలో ఈరోజు చాకలి ఐలమ్మ వర్ధంతి ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంలో బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్ మాట్లాడుతూ, తెలంగాణ సాయుధ పోరాటంలో వీరనారి చాకలి ఐలమ్మ భూమికోసం, భుక్తికోసం దొరలను తరిమిన స్ఫూర్తితో ప్రభుత్వం మహిళలకు అన్ని రకాల అవకాశాలను మెరుగుపరచాలని, మరియు రాజకీయంగా ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు సాధ్యమైనా, బీసీ మహిళలకు తగినంత అవకాశం లేకపోవడం బాధాకరం. ప్రభుత్వం వెంటనే మంత్రివర్గ తీర్మానం చేసి, ఈ మహిళా బిల్లులో బీసీ మహిళలకు అవకాశాలు కల్పిస్తూ, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలి. అదేవిధంగా, తెలంగాణ ప్రభుత్వంలో నామినేటెడ్ పదవుల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు అమలు చేయాలి. మహిళల రక్షణ కోసం రాష్ట్రంలో చట్టాలను కఠినం చేయాలి," అని ఆయన సూచించారు. అనంతరం ఆయన చాకలి ఐలమ్మ పేరుతో ఒక ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసి, అగ్రవర్ణ అట్టడుగు వర్గాల మహిళలపై జరుగుతున్న అరాచకాలను అరికట్టాలని అభిప్రాయపడ్డారు. చపర్తి కుమార్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ గత 17 రోజుల నుండి ఆమరణ నిరహార దీక్ష చేయడంతో, ఈ రోజు దీక్ష విరమించారు. ఇది బీసీ ఉద్యమంలో ఒక ముఖ్యమైన ఘట్టంగా ఉండబోతుందని, ఈ పోరాటం సమాజంలో బీసీల హక్కుల పరిరక్షణకు ఒక నూతన దిశలో వెళ్తుందని దాసు సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి గ్రేటర్ హైదరాబాద్ మహిళా అధ్యక్షురాలు బండారు పద్మావతి, యువజన వర్కింగ్ ప్రెసిడెంట్, ప్రధాన కార్యదర్శి మరిపల్లి అనిల్ , రంగారెడ్డి జిల్లా కో ఆర్డినేటర్ కర్నాటి మనోహర్ , మెహబూబ్ నగర్ జిల్లా కన్వీనర్ రాజు ముదిరాజ్ , యువజన సెక్రటరీ సాయిగౌడ్ , తెలంగాణ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎలగందుల మల్లేశ్ నేత, సికింద్రాబాద్ కన్వీనర్ బొమ్మ నరేందర్ , మ్యారేజ్ బ్యూరో అధ్యక్షులు బొమ్మ అశోక్ మరియు దాసి దయానంద్ , పొదిల రాజు , వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు



# మోడల్ విలేజ్ గా

## సీఎం రేవంత్ రెడ్డి స్వగ్రామం

● 100 శాతం సౌరశక్తి గ్రామంగా ● కొండారెడ్డిపల్లిని ప్రోత్సహించాలని నిర్ణయం ● ప్రక్రియను ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వం ● గ్రామంలో పర్యటించి ఇంటింటి సర్వే చేపట్టిన అధికారులు



**తెలంగాణ బ్యూరో ప్రతినిధి:** తెలంగాణలో పూర్తి సౌరశక్తితో నడిచే తొలి గ్రామంగా కొండారెడ్డిపల్లి రూపుదిద్దుకోనుంది. ఈ గ్రామం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వగ్రామం. 100 శాతం సౌరశక్తితో నడిచే ఆవాసాలకు నమూనాగా నాగర్కర్నూల్ జిల్లాలోని ఈ గ్రామాన్ని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అధికారిక ప్రక్రియను ప్రారంభించింది. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అధికారుల బృందం ఈ రోజు గ్రామంలో ఇంటింటి సర్వే చేపట్టింది. టీజీఎస్పీడీసీఎల్ చైర్మన్, ఎండీ ముషారఫ్ ఫరూఖీ, నాగర్కర్నూల్ జిల్లా కలెక్టర్ సంతోష్, రెడ్కో వీసీ, ఎండీ అనిల్, సంస్థ డైరెక్టర్ కె.రాములు, ఇతర శాఖల ముఖ్య అధికారులు ఈరోజు కొండారెడ్డిపల్లి గ్రామంలో పర్యటించారు. గ్రామస్తులు, రైతులు, స్థానిక ప్రజాప్రతినిధులతో అధికారులు మాట్లాడి, ఈ పైలట్ ప్రాజెక్టు వివరాలు తెలిపారు. ఈ గ్రామంలో దాదాపు 499 గృహ వినియోగదారులు, 66 వాణిజ్య వినియోగదారులు, 867 వ్యవసాయ వినియోగదారులు, ఇతర కేటగిరిలతో కలుపుకుని మొత్తం 1,451 వినియోగదారులు ఉన్నారు. ఈ మోడల్ ప్రాజెక్ట్ అమలు చేసేందుకు నేడు ఇంటింటి సర్వేను ప్రారంభించారు. ఈ సర్వే ద్వారా గ్రామానికి అవసరమైన సౌర విద్యుత్ కెపాసిటీని అంచనా వేసి డీపీఆర్ తయారు చేసి, ఇతర ప్రక్రియలను ముందుకు తీసుకెళ్లనున్నారు.

# టీజీవో నేతకు ఘన సత్కారం



**తెలంగాణ బ్యూరో ప్రతినిధి:** అధ్యాపక రంగం సమాజానికి విశేష సేవలు అదిస్తుందని టీజీవో హైదరాబాద్ శాఖ అధ్యక్షుడు ఎం బి కృష్ణ యాదవ్ అన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో టీచర్స్ డే సెలబ్రేషన్ ప్రోగ్రాం లో భాగంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మెంబర్స్ కు సన్మానించారు. ఈ సందర్భంగా ఎం బి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ సమాజంలో అన్ని రంగాల కంటే అధ్యాపక రంగం ఎంతో గొప్పదని సమాజానికి విశేషంగా సేవలందిస్తున్న అధ్యాపక రంగంలో ఉన్న వారిని ప్రత్యేకంగా సన్మానించడం అభినందనీయమన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సమాజానికి దశాబ్దాలుగా సేవలందించడం అభినందనీయమన్నారు.




# భారత్ - బంగ్లాల బంధాలు ఎందాక?

## భారత్ కు వ్యతిరేకంగా పావులు కదుపుతున్న ఇస్లామిక్ గ్రూప్‌లు
## అసలు హాసినాకు ఆశ్రయమే ఇవ్వద్దంటున్న నేటి పాలకులు

**బంగ్లాలో ఇస్లామిస్టుల కొత్త కూటమి భారత్ ను ప్రమాదంలోకి నెడుతుందన్న భావన ఇప్పుడు సర్వత్రా కలుగుతోంది. ప్రస్తుతం ఢాకాలో పరిస్థితులన్నీంటినీ ఓ సారి బేరీజువేసుకుంటే న్యూఢిల్లీకి వ్యతిరేకంగా కనిపిస్తున్నాయన్నది విశ్లేషకుల మాట. ఇందుకు ప్రధాన కారణం చాలాకాలంగా హసీనా పాలనలో తమ ప్రాభావాన్ని కోల్పోయిన ఇస్లామిక్ గ్రూపులు చర్చలు ప్రారంభించమేనని , మన పొరుగు దేశం బంగ్లాదేశ్ లో మాజీ ప్రధాని షేక్ హసీనా రాజీనామా చేసిన తరువాత అక్కడి పరిస్థితులు మొత్తం క్షీణించాయన్నది వాస్తం. ఆమె అధికారంలో ఉన్నన్నాళ్లూ. చాలా కాలంగా ఎక్కడోక్కడో తలదాచుకున్న ఆమె ప్రత్యర్థులు దేశ వ్యాప్తంగడా అల్లకల్లోలాలు సృష్టించి ఒక్కసారిగా లైమ్ లైట్లోకి వచ్చి తమ శక్తియుక్తులను కూడదీసుకోవాలని ప్రయత్నించారు. ఆమెను అధికారం నుంచి తొలగించి తమ ప్రాభవాన్ని చాటుకునే యత్నం చేస్తున్నారన్నది నిజం. ఈ క్రమంలోనే భారత్నైనా తమ అక్కసును వెళ్లగక్కుతునే ఉన్నారు. దీంతో భారత్ కూడా తనదైన శైలిలో స్పందించే ఆస్కారం లేకపోలేదన్నది విశ్లేషకులు చెపుతున్న మాట. ఈ నేపధ్యంలో భారత్ - బంగ్లా ల నడుమ బంధాలపై చర్చనడుస్తోంది. మరిన్ని వివరాలలోకి వెళితే....**

ఇస్లామిస్టుల కొత్త కూటమి భారత్ ను ప్రమాదంలోకి నెడుతుందా? ఢాకాలో పరిస్థితులన్నీ న్యూఢిల్లీకి వ్యతిరేకంగా కనిపిస్తున్నాయి. చాలాకాలంగా హసీనా పాలనలో తమ ప్రాభావాన్ని కోల్పోయిన



ఇస్లామిక్ గ్రూపులు చర్చలు ప్రారంభించాయి. మన పొరుగు దేశం బంగ్లాదేశ్ లో మాజీ ప్రధాని షేక్ హసీనా రాజీనామా చేసిన తరువాత అక్కడి పరిస్థితులు మొత్తం క్షీణించాయి. చాలా కాలంగా ఎక్కడోక్కడో తలదాచుకున్న ఆమె ప్రత్యర్థులు ఒక్కసారిగా లైమ్ లైట్లోకి వచ్చి తమ శక్తియుక్తులను కూడదీసుకోవాలని ప్రయత్నిస్తున్నారు. మారిన పరిస్థితులలో, బంగ్లాదేశ్లో ఎన్నికలు జరిగినప్పుడు తమ బలాన్ని పెంపొందించుకోవడానికి, తమను తాము సిద్ధం చేసుకోవడానికి అనేక మంది కొత్త భాగస్వాముల కోసం వేటాడటం, భావసారూప్యత గల పార్టీలతో పొత్తు పెట్టుకోవడం వంటి చర్యలకు తెరతీశారు.

### సెక్యులర్ దేశంగా

నిజానికి బంగ్లాదేశ్ తనను తాను సెక్యులర్ దేశంగా ప్రకటించుకుంది. కానీ షేక్ హసీనాను దించిన ఇస్లామిక్ శక్తులు దేశంలో కఠినమైన షరియా చట్టాన్ని ప్రవేశపెట్టాలని భావిస్తున్నాయి. అందులో ఇప్పుడు అనేక రాజకీయా పార్టీలు ఐక్యంగా దీనిని అమలు చేయాలని ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇప్పుడు హసీనా రాజకీయ రంగానికి దూరంగా ఉండటంతో, ఇతర రాజకీయ నాయకులు వారి ఎజెండా ప్రకారం బంగ్లాదేశ్ను రూపొందించడానికి పూనుకుంటున్నారు. వీరి లక్ష్యం ఒక్కటే దేశాన్ని ఇస్లామిక్ దేశంగా మార్చడం.

### ప్రధాన చొరవ

దేశాన్ని ఇస్లామిక్ దేశంగా మార్చడానికి ప్రధానంగా రెండు పార్టీలు చొరవ తీసుకుంటున్నాయి. వాటిలో ప్రధానమైంది జమాతే ఏ ఇస్లామి బంగ్లాదేశ్. దీనితో పాటు ఇస్లామీ



ఆండోలోన్ లు చేతులు కలుపుతున్నాయి. జమాతే ఇస్లామీ చరిత్ర చూస్తే ఇది పాకిస్తాన్ కు పూర్తిస్థాయిలో మద్ధతు తెలిపి, వేలాది మంది బంగ్లాదేశీయులను 1971 లో ఊచకోత కోసింది. స్వాత్రంత్యం వద్దని బంగ్లాలో ప్రచారం చేసింది.

ఈ రెండు పార్టీలు గత వారం రోజులుగా వరుస సమావేశాలు నిర్వహించి బంగ్లాదేశ్లోని ఇతర ఇస్లామిస్ట్ పార్టీలతో ప్రతిపాదిత ఐక్య ఫ్రంట్ను రూపొందించే ఉద్దేశ్యంతో చర్చలు జరిపాయి.



### ఇస్లామిక్ రాజ్యం కోసం మహా కూటమి

గత 50 ఏళ్లుగా రాజకీయ, సైద్ధాంతిక విభేదాల కారణంగా ఒక్కటవ్వలేకపోయారు. కానీ ఇప్పుడు పెద్ద ఇస్లామిస్ట్ పార్టీల మధ్య ఉన్న ప్రయత్నమేమిటంటే, తమ విభేదాలను పరిష్కరించుకోవడం, బంగ్లాదేశ్లో ఇస్లామిక్ స్టేట్ను సృష్టించడానికి సమాన ఆలోచనలు ఉన్న పార్టీలన్నింటినీ కలిపి ఒక మహా కూటమిని ఏర్పాటు చేయడం. “మా” అనైక్యత కారణంగా వారు గత 15 సంవత్సరాలుగా “ఫాసిస్ట్ పాలన” నుంచి అణచివేతకు, హింసకు గురయ్యారని ఇస్లామీ ఆండోలోన్ పార్టీ ప్రధాన కార్యదర్శి యూనస్ అహ్మద్ కలేర్ కొంతోతో అన్నారు. “ఇస్లామిక్ స్టేట్ను రూపొందించడానికి, మా విభేదాలను ముగించడానికి చర్చలలో చేరాలని మేము అందరినీ ఆహ్వానించాము. నిజమైన ఇస్లామిక్ రాజకీయ నిర్మాణాన్ని సృష్టించడం మా ఏకైక లక్ష్యం, ” అని అహ్మద్ ఎత్తి చూపారు.

బెంగాలీ జాతీయ దినపత్రిక కలేర్ కొంటోలో ఒక నివేదిక ప్రకారం, ఆగస్ట్ 20న జమాతే ఇస్లామీ అమీర్ డాక్టర్ షఫీకర్ రెహమాన్ ఇతర ఆరు ప్రధాన స్రవంతి ఇస్లామిస్ట్ పార్టీలను ఒకే గొడుగు కిందకు తీసుకురావడానికి వారితో సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఖిలాఫత్ ఆందోళన్, బంగ్లాదేశ్ ఖిలాఫత్ మజ్లిస్, జమాత్-ఎ-ఉలేమా-ఇస్లాం బంగ్లాదేశ్, ఖిలాఫత్ మజ్లిస్ వంటి ఇతర పార్టీలతో ఐక్య ఫ్రంట్ కోసం చర్చలు జరుగుతున్నాయి. అనేక ఇతర చిన్న ఇస్లామిస్ట్ పార్టీలు కూడా ఒకే బ్యానర్ క్రిందకు సారూప్యత కలిగిన పార్టీలన్నింటినీ తీసుకువచ్చే ప్రయత్నంలో చేరేందుకు సంప్రదింపులు జరుపుతున్నాయి. గతంలో, బంగ్లాదేశ్లోని రెండు ప్రధాన పార్టీలు, అవామీ లీగ్, దాని ప్రత్యర్థి బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ జమాత్-ఎ-ఇస్లామీ, ఇతర ఇస్లామిస్ట్ పార్టీలను తమ ప్రభుత్వాలలో సంకీర్ణ భాగస్వాములుగా చేర్చుకున్నాయి. అయితే గతంలో జరిగిన అన్ని ప్రధాన నిరసనల సమయంలో వీధి పోరాటాలు అందించడానికి సాంప్రదాయకంగా జమాత్ను ఉపయోగించుకునే BNP కంటే ఇస్లాంవాదుల పట్ల హసీనా వైఖరి కఠినంగా ఉంది.




బంగ్లాదేశ్ వ్యవస్థాపకుడు, హసీనా తండ్రి షేక్ ముజిబుర్ రెహమాన్ జమాతే ఏ ఇస్లాం ను నిషేధించారు. అయితే బంగ్లాదేశ్ లో 1975 లో సైనిక తిరుగుబాటు జరిగి షేక్ ముజిబుర్ రెహమాన్ ఆయన కుటుంబంతో సహ హత్య చేయబడ్డారు. కేవలం షేక్ హసీనా, తన చెల్లి మాత్రమే ఇందులో మిగిలారు.

తరువాత బంగ్లాదేశ్ లో అధికారంలోకి వచ్చిన బీఎన్పీ నేతృత్వంలోని జియావుర్ రెహమాన్ సర్కార్ జమాతే ఇస్లామ్ ఉన్న నిషేధాన్ని ఎత్తివేశారు. పాముకు పాలు పోసి పెంచే ప్రయత్నం చేశారు. జియావుర్ రెహమాన్ కూడా 1981లో హత్య చేయబడ్డాడు. ప్రస్తుతం అతని భార్య ఖలీదా జియా తన కుమారుడు తారిఖ్ రెహమాన్తో కలిసి పార్టీకి నాయకత్వం వహిస్తున్నారు.

హసీనా కొన్ని ఇస్లామిస్ట్ పార్టీలతో పొత్తు కొనసాగించినప్పటికీ, జమాత్, ఇతర ప్రధాన సమూహాలు విపరీతమైన ఒత్తిడికి లోనయ్యాయి. ఆమె పాలనలో బంగ్లాదేశ్ భూభాగంలో ఇస్లామిక్ మూకలు పూర్తి ప్రాధాన్యం లేని సంస్థలుగా మారిపోయాయి.

### భారత్‌కు సవాల్



ఇస్లామిక్ పార్టీల మధ్య ప్రస్తుత చర్చలు రాబోయే రోజుల్లో ఎలా పురోగమిస్తాయో స్పష్టంగా లేదు. చిల్లర శత్రుత్వం, సైద్ధాంతిక విభేదాలు అని పిలవబడే వాటిని ఇప్పటివరకు దూరంగా ఉంచారు. ఐక్యత కోసం గతంలో చర్చలు జరిగినప్పటికీ వారు కలిసి రాలేకపోయారు. అయితే, గత 15 ఏళ్లలో వారు హసీనా ప్రభుత్వం నుంచి తీవ్ర ఒత్తిళ్లతో రాజకీ యాల నుంచి దూరమయ్యారు. ఇది వారి భవిష్యత్తు వ్యూహాన్ని పాజ్ చేయడానికి, మళ్లీ ఆలోచించడానికి వారికి సమయం ఇచ్చి ఉండవచ్చు. ఇది భవిష్యత్తులో అన్ని ఇస్లామిస్ట్ పార్టీల మధ్య మహా కూటమికి దారితీస్తుందా అనేది ఇంకా స్పష్టంగా తెలియలేదు కానీ ప్రస్తుత సమిష్టి ప్రయత్నం ఖచ్చితంగా న్యూఢిల్లీలోని విధాన ప్రణాళికదారులకు కొత్త ఆందోళనను తీసుకొస్తుంది.

### పునరాగమనాన్ని ప్రదర్శిస్తోంది

ఇప్పుడు హసీనా నిష్క్రమణతో, వారందరూ దేశ రాజకీయ కేంద్రానికి తిరిగి రావాలని నిర్ణయించుకున్నారు. అయితే గతంలో మాదిరిగా కాకుండా, బంగ్లాదేశ్ భవిష్యత్తు, ఉమ్మడి రాజకీయ, సామాజిక ఎజెండా గురించి ఒకే విధమైన అభిప్రాయాన్ని పంచుకునే అన్ని ఇస్లామిస్ట్ పార్టీలు ఇప్పుడు %దీచీూ% లేదా అవామీ లీగ్తో కాకుండా ఒకదానితో ఒకటి పొత్తు పెట్టుకోవాలని ప్లాన్ చేస్తున్నాయి.దేశంలో హసీనా వ్యతిరేక సెంటిమెంట్లు ఇప్పటికీ చాలా బలంగా ఉన్నందున, ప్రధాన ఇస్లామిస్ట్ పార్టీలు గత ఎన్నికల్లో అవామీ లీగ్తో పొత్తు పెట్టుకున్న వారిని విడిచిపెట్టాలని నిర్ణయించుకున్నాయి. 44 కంటే ఎక్కువ రాజకీయ పార్టీలను బంగ్లాదేశ్ ఎన్నికల సంఘం గుర్తించింది, వాటిలో 11 ఇస్లామిస్ట్ పార్టీలు, సంస్థలు ఉన్నాయి. కానీ దేశంలో దాదాపు 70 ఇస్లామిస్ట్ పార్టీలు వివిధ పరిమాణాలు, సంస్థాగత సామర్థ్యాలను కలిగి ఉన్నాయి.

### అస్థిర వాతావరణం

హసీనా నిష్క్రమణ, బంగ్లాదేశ్లోని మతపరమైన మైనారిటీలపై దాడుల సంఘటనలు భారతదేశంలో తీవ్ర ఆందోళన కలిగించాయి. సోషల్ మీడియాలో కొన్ని బలమైన బంగ్లాదేశీ వ్యతిరేక వ్యాఖ్యలకు దారితీశాయి. ఇది గత వారాల్లో రెండు దేశాల మధ్య నెలకొన్న అస్థిరత, అనిశ్చితి వాతావరణానికి తోడు తీసుకొచ్చాయి.

కానీ హసీనా యొక్క తెలివిగల నిర్వహణ, పరిపాలనపై పూర్తి నియంత్రణ అటువంటి వ్యాఖ్యలు దారిలో నిలబడకుండా, ఇండో-బంగ్లాదేశ్ సంబంధాలలో పురోగతిని దెబ్బతీసేలా చేసింది. ఇప్పుడు, బంగ్లాదేశ్లో రూపాంతరం చెందిన రాజకీయ వాతావరణంలో, భారతదేశంలో అలాంటి సంఘటన ఏదైనా పొరుగు దేశంలో పెద్ద ప్రభావాన్ని చూపడమే కాకుండా వ్యవహారాల్లో మార్పులకు కారణవ-ువుతుంది. అది కూడా వ్యతిరేకంగానే అని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. భారత్ కూడా పొరుగున ఉన్న దేశాలతో చాలా జాగ్రత్తగా అడుగులు వేయాలి. ఢాకాతో సాధ్యమైనంత వరకూ సంబంధాలను సాధారణ చేసేందుకు ప్రయత్నించాలి.

- సత్యగోపాల్, హైదరాబాద్



# విరాట్ కోహ్లీ భారత జట్టులో ఉన్న ఆస్ట్రేలియన్: స్టీవ్ స్మిత్

ముంబయి: నవంబర్ 22 నుంచి ఆస్ట్రేలియా వేదికగా బోర్డర్- గవాస్కర్ ట్రోఫీ ప్రారంభం కానుంది. ఈ సిరీస్లో గత రెండు పర్యటనల్లోనూ టీమ్ఇండియానే విజయం సాధించింది. ఇప్పుడు కూడా సిరీస్ను నిలబెట్టుకుని హ్యాట్రిక్ సాధించాలని భారత జట్టు చూస్తోంది. ఈ సారి భారత్ దూకుడుకు కళ్లెం వేయాలని కంగారులు ప్రణాళికలు రచిస్తున్నారు. ఈ క్రమంలోనే భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ పై ఆస్ట్రేలియా ఆటగాడు స్టీవ్ స్మిత్ ప్రశంసలు కురిపించాడు. ఇద్దరి మధ్య ఉన్న ఫ్రెండ్షిప్ గురించి మాట్లాడాడు. కోహ్లీ అద్భుతమైన బ్యాటర్ అని, గొప్ప వ్యక్తి అని పేర్కొన్నాడు. మా ఇద్దరి మధ్య ఫ్రెండ్షిప్ ఉంది. తరచూ మెసేజ్లు చేసుకుంటూ టచ్లో ఉంటాం. కోహ్లీ గొప్ప వ్యక్తి, అద్భుతమైన బ్యాటర్. మాటలు, చేతల్లో కోహ్లీ ఆస్ట్రేలియన్ అని నమ్ముతాను. ఈ సమ్మర్లో (బోర్డర్-గావస్కర్ ట్రోఫీ) అతనితో పోటీ కోసం ఎదురుచూస్తున్నా. అతను బరిలోకి దిగే విధానం, సవాళ్లను స్వీకరించే తీరు, ప్రత్యర్థిపై పైచేయి సాధించడానికి చేసే పోరాటం ఆస్ట్రేలియన్లా ఉంటుంది. అతను బహుశా భారత జట్టులో ఉన్న ఆస్ట్రేలియన్ అని చెప్తా. కోహ్లీ కంటే మెరుగైన ప్రదర్శన చేయాలని, అతడిని అధిగమించాలనే ఆలోచన నాకు ఉండదు. మైదానంలోకి వెళ్లి సాధ్యమైనన్ని ఎక్కువ పరుగులు చేసి జట్టు విజయంలో నా పాత్ర పోషించడానికి ప్రయత్నిస్తాను అని స్టీవ్ స్మిత్ వివరించాడు.

## పారాలింపిక్స్లో పతకాలు సాధించిన

# అథ్లెట్లకు కేంద్రం భారీ నజరానా



ఢిల్లీః ఇటీవలే ముగిసిన పారిస్ పారాలింపిక్స్లో పతకాలు సాధించిన భారత అథ్లెట్లకు కేంద్ర ప్రభుత్వం గుడ్న్యూస్ చెప్పింది. పతక విజేతలకు భారీ నగదు నజరానా ప్రకటించింది. స్వర్ణ పతక విజేతలకు రూ.75 లక్షలు, రజత పతక విజేతలకు రూ. 50 లక్షలు, కాంస్యం సాధించిన అథ్లెట్లకు రూ.30 లక్షలు చొప్పున నగదు రివార్డులు అందించనున్నట్టు ప్రకటించింది. ఈ మేరకు కేంద్ర క్రీడా శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ మంగళవారం కీలక ప్రకటన చేశారు. ఆర్చర్ శీతల్ దేవి మాదిరిగా మిక్స్ టీమ్ ఈవెంట్లలో రాణించిన అథ్లెట్లకు రూ. 22.5 లక్షల చొప్పున అందించనున్నట్టు ఆయన పేర్కొన్నారు. పారాలింపిక్స్లో పతకాలు సాధించిన అథ్లెట్లకు సన్మానం చేసేందుకు ఏర్పాటు కార్యక్రమంలో ఆయన ఈ ప్రకటన చేశారు. లాస్ ఏంజెల్స్ వేదికగా జరగనున్న 2028 పారాలింపిక్స్లో మన పారా అథ్లెట్లు మరిన్ని పతకాలు సాధించేలా ప్రోత్సాహిస్తామని, ఈ మేరకు అన్ని విధాలా మద్దతు ఇస్తామని చెప్పారు. అథ్లెట్లకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని ఈ సందర్భంగా మాండవీయ హామీ ఇచ్చారు. పారాలింపిక్స్, పారా స్పోర్ట్స్లో భారత్ మెరుగుపడుతోందని ఆయన అన్నారు. భారత్ 2016లో 4 పతకాల నుంచి టోక్యోలో 19 పతకాలకు, పారిస్లో 29 పతకాలు సాధించి 18వ స్థానంలో నిలిచిందని మన్సుఖ్ మాండవీయ హర్షం వ్యక్తం చేశారు.

కాగా పారిస్ పారాలింపిక్స్లో భారత అథ్లెట్లు చారిత్రాత్మక ప్రదర్శన చేశారు. అంచనాలకు మించి 7 స్వర్ణాలు, 9 రజతాలు, 13 కాంస్యాలు కలుపుకొని మొత్తం 29 పతకాలు సాధించారు. మన పారా అథ్లెట్లు అత్యధిక పతకాలు సాధించిన పారాలింపిక్స్ ఇదే కావడం విశేషం. కాగా ఈ చారిత్రాత్మక ప్రదర్శనతో పారాలింపిక్స్లో భారత్ సాధించిన మొత్తం పతకాల సంఖ్య 50 మైలురాయిని దాటింది. కాగా పారిస్ పారాలింపిక్స్లో రాణించిన భారత అథ్లెట్ల బృందం మంగళవారం భారత్ చేరుకుంది. అథ్లెట్లకు వందలాది మంది సపోర్టర్లు అపూర్వ స్వాగతం పలికారు.

# అడ్డంకులు దాటి.. ఆధిపత్యం చాటి

ఢిల్లీ:ఒక క్రీడాకారుడు రెండుసార్లు డోపింగ్లో దొరికిపోతే.. ఇక అతడి కెరీర్పై నీలి నీడలు కమ్ముకున్నట్లే! కెరీర్ ఆసాంతం డోపీ అనే ముద్రను మోయాల్సిందే! తక్కువ కెరీర్ ఉండే టెన్నిస్లో అయితే ఇక చెప్పక్కర్లేదు. కానీ ఇలాంటి పరిస్థితిని ఎదుర్కొని కూడా బయటపడడమే కాదు.. ఒత్తిడిని తట్టుకుంటూ గ్రాండ్స్లామ్ టైటిల్ గెలవడం అంటే తేలికేం కాదు. ఇటలీ కుర్రాడు సినర్ దీన్ని సాధ్యం చేశాడు. ఈ ఏడాది మార్చిలో ఓ టోర్నీలో ఆడుతుండగా సినర్కు గాయమైంది. ఈ సందర్భంగా సినర్ ఫిజియో స్ప్రే రూపంలో ఉండే మందును వాడాడు. ఈ మందులోనే నిషేధిత ఉత్ప్రేరకం ఉందని డోప్ పరీక్షలో తేలింది. రెండు శాంపిల్స్లోనూ అతడు డోపీగా నిర్ధరణ అయ్యాడు. అయితే ఉద్దేశపూర్వకంగా డోపింగ్కు పాల్పడలేదని సినర్ వాదనను అంగీకరించిన ప్రపంచ టెన్నిస్ డోపింగ్ వ్యతిరేక సంస్థ అతడిపై నిషేధాన్ని విధించలేదు. ఈ నిర్ణయం టెన్నిస్ వర్గాల్లో కలకలం రేపింది. గతంలో ఇలాంటి పరిస్థితుల్లోనే డోపీలుగా పట్టుబడిన క్రీడాకారుల పట్ల కఠినంగా వ్యవహరించిన సమాఖ్య.. టాప్ ర్యాంకు ఆటగాడు అయిన సినర్కు అనుకూలంగా వ్యవహరించిందని కొందరు క్రీడాకారులు విమర్శించారు. ప్లేయర్లందరికి ఒకలాంటి నిబంధనలే ఉండాలని స్టార్ ఆటగాళ్లు జకోవిచ్, అల్కరాస్ సైతం వ్యాఖ్యానించారు. దీంతో సినర్ తీవ్ర ఒత్తిడి ఎదుర్కొన్నాడు. ఇలాంటి స్థితిలో యుఎస్ ఓపెన్ బరిలో దిగిన అతడు ఫామ్ కొనసాగించగలడా అనుకున్నారు. కానీ ఆరంభంలో కాస్త తడబడిన అతడు నెమ్మదిగా కుదురుకుని ఆడాడు. రౌండ్ రౌండ్కి ఆటను మెరుగుపరుచుకుంటూ దూసుకెళ్లాడు. సెమీస్, ఫైనల్ దశల్లో జకోవిచ్, అల్కరాస్ లాంటోళ్లు ఎదురు పడకపోవడం కూడా సినర్ పనిని తేలిక చేసింది. తుది పోరులో కొంత ప్రతిఘటన ఎదురైనా తట్టుకుని విజేతగా నిలిచాడు.మరో తరం మొదలు: సినర్ తాజా విజయంతో పురుషుల టెన్నిస్లో కొత్త తరం హవా మొదలైనట్లు స్పష్టంగా కనిపిస్తోంది. ఇప్పటికే స్విస్ మాస్టర్ రోజర్ ఫెదరర్ ఆటకు వీడ్కోలు పలికాడు. స్పెయిన్ దిగ్గజం రఫెల్ నాదల్ కెరీర్ చివరి దశలో ఉన్నాడు. నొవాక్ జకోవిచ్ ఒక్కడే కుర్రాళ్లను తట్టుకుంటూ ఇంకా కొనసాగుతున్నాడు. కానీ 2024 సీజన్లో అతడు ఒక్క టైటిల్ కూడా గెలవలేకపోయాడు. సినర్, అల్కరాసే ఇందుకు కారణం. పాత తరాన్ని తోసిరాజంటూ ఈ యువ కెరటాలు దూసుకొచ్చాయి. ఈ సీజన్లో నాలుగు గ్రాండ్స్లామ్ టైటిళ్లను సినర్, అల్కరాస్ చెరో రెండూ పంచుకున్నారు. యుఎస్ ఓపెన్లో మూడో రౌండ్లోనే జకో ఇంటిముఖం పట్టాడు. గత సీజన్లో మూడు టైటిళ్లు గెలిచిన నొవాక్.. ఈసారి వింబుల్డన్లో మాత్రమే తుదిపోరుకు చేరి అల్కరాస్ చేతిలో ఓడాడు. ఈ నేపథ్యంలో సినర్,



అల్కరాస్ జోరును తట్టుకుని జకో మున్ముందు టైటిళ్లు సాధించగలడా అన్నది చూడాలి. వయసుకు తోడు గాయాలు అతడికి ప్రతిబంధకాలుగా మారుతున్నాయి. హార్డ్ కోర్టుల్లో సినర్ అదరగొడుతుంటే.. గ్రాస్, మట్టికోర్టుల్లో అల్కరాస్ సత్తా చాటుతున్నాడు. అల్కరాస్తో పోలిస్తే సినర్ కాస్త ఆలస్యంగా అందుకున్నాడు. అల్కరాస్ ఇప్పటికే నాలుగు గ్రాండ్స్లామ్ టైటిళ్లు గెలవగా.. సినర్ రెండే సాధించాడు. మున్ముందు వీళ్లిద్దరి పోరాటం ఎలా ఉంటుందో చూడాలి. ఫెదరర్, నాదల్, జకోవిచ్ మాదిరి వీరిలో ఎవరు అన్ని కోర్టుల్లోనూ సత్తా చాటే ఆల్రౌండ్ ఆటగాడిగా ఎదుగుతారనేది ఆసక్తికరం.



# నీరజ్తో మాట్లాడిన క్షణాలు నాకు ప్రత్యేకం: మను బాకర్

ఢిల్లీ: నీరజ్ చోప్రాతో మాట్లాడిన క్షణాలు ప్రత్యేకమని ఒలింపిక్ డబుల్ మెడలిస్ట్ మను బాకర్ అభిప్రాయడ్డారు. ఆమె ఆంగ్ల వార్త సంస్థ ఎన్డీటీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని పంచుకొన్నారు. చరిత్ర సృష్టించిన చాలామందితో మీరు మాట్లాడారు. వాటిల్లో ప్రత్యేకమైంది ఏది అని ప్రశ్నించగా.. నీరజ్తో భేటీ అని ఆమె పేర్కొన్నారు. పారిస్ ఒలింపిక్స్ ముగిసిన తర్వాత నీరజ్తో మాట్లాడాను. అతడు జీవితంలో ఎన్నో విజయాలు సాధించి.. చాలామందికి స్ఫూర్తిదాతగా నిలిచాడు. పోటీల వేళ ఆటగాళ్లపై నెలకొనే ఒత్తిడి.. మానసిక బలం ప్రాధాన్యంపై మేము మాట్లాడుకొన్నాం. ఆ సంభాషణ నన్నెంతో ప్రభావితం చేసింది. అథ్లెట్లుగా మేము ఒకే లాంటి అనుభవాలను, సవాళ్లను ఎదుర్కొంటున్నట్లు అర్థమైంది అని మను పేర్కొంది. ఒలింపిక్స్లో తొలి పతకం సాధించిన సందర్భం తన జీవితంలో సంతోషకరమైనదని మను పేర్కొంది. ఆ క్షణంలో భావోద్వేగాలు, దేశానికి ప్రాతినిధ్యం వహించడం, నా కుటుంబం, మిత్రుల సహకారం పూర్తిగా మర్చిపోలేనివన్నారు. తన రోజువారీ దినచర్య ట్రైనింగ్, రికవరీ (కోలుకోవడం), వ్యక్తిగత జీవితానికి సమయం కేటాయింపును బ్యాలెన్స్ చేస్తుంటుందని మను పేర్కొంది. యోగాతో తన రోజువారీ షెడ్యూల్ మొదలవుతుందన్నారు. తాను షూటర్ కాకపోతే.. టీచర్ అయ్యేదాన్ని అని ఆమె వెల్లడించారు. ఇక చీట్ మీల్ కింద పిజ్జా తినడమంటే తనకు చాలా ఇష్టమని పేర్కొన్నారు. బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు తనకు రోల్మోడల్ అని చెప్పారు.

పారిస్ ఒలింపిక్స్లో దేశం తరవున అద్భుత ప్రదర్శన చేసిన స్టార్స్ నీరజ్ చోప్రా, మను బాకర్కు సంబంధించిన ఓ వార్త ఇటీవల వైరల్గా మారింది. నీరజ్, మను పారిస్ ఒలింపిక్స్ సందర్భంగా సన్నిహితంగా మెలగడం చర్చనీయాంశం అయింది. వీరి మధ్య ఏదో ఉందంటూ పత్రికలు రాసేయడంతో.. చివరికి మను తండ్రి రామ్కిషన్ బాకర్ వివరణ ఇవ్వాల్సి వచ్చింది. మను ఇంకా చిన్నపిల్లేనని ఆయన చెప్పారు. తాజా ఇంటర్వ్యూలో మను తాను నీరజ్తో పోటీల్లో మానసిక ఒత్తిడిపై మాట్లాడినట్లు పేర్కొన్నారు.

# దోనీ విరాట్ రోహిత్


## వీరేంద్ర సెహ్వాగ్ ఎవరిని ఎంచుకున్నాడంటే?



బెంగళూరు: ఇది లేదా అది అనే ఛాలెంజ్ ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండింగ్లో ఉంది. ఈ ఛాలెంజ్లో ర్యాపిడ్ ఫైర్ రౌండ్లో భాగంగా సెలబ్రిటీలకు కొంతమంది వివిధ రంగాల్లోని ప్రముఖుల పేర్లను సూచించి వారిలో ఒకరిని ఎంచుకోవాలని కోరతారు. ఈ ఛాలెంజ్ను ఎక్కువగా సినీ, క్రీడా రంగాలకు చెందిన వారితో నిర్వహిస్తున్నారు. తాజాగా భారత మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ దిల్లీ ప్రీమియర్ లీగ్లో ర్యాపిడ్ ఫైర్ రౌండ్లో పాల్గొన్నాడు. టీమ్ఇండియాకు చాలాకాలంపాటు కెప్టెన్గా ఉన్న ఎంఎస్ ధోనీ, స్టార్ క్రికెటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ పేర్లను సెహ్వాగ్ ముందుంచి వీరిలో ఒకరిని ఎంచుకోవాలని కోరారు. భారత్కు రెండు ప్రపంచకప్లు అందించిన ధోనీ, బ్యాటర్గా ఎన్నో రికార్డులు సృష్టించిన కోహ్లీని కాకుండా ప్రస్తుత వన్డే, టెస్టు కెప్టెన్ రోహిత్ శర్మను ఎంచుకున్నాడు. టీమ్ఇండియా సారథిగా హిట్మ్యాన్ దూసుకుపోతున్న విషయం తెలిసిందే. వన్డే ప్రపంచకప్లో జట్టును ఫైనల్కు తీసుకెళ్లిన అతడు.. ఈ ఏడాది జరిగిన టీ20 ప్రపంచకప్లో జట్టును ఛాంపియన్గా నిలిపాడు.

ఈ ఛాలెంజ్లో మిగతా ప్రశ్నలు-జవాబులు
ఎంఎస్ ధోనీ బెన్స్టోక్స్- ధోనీ
ధోనీ ఏబీ డివిలియర్స్- డివిలియర్స్
విరాట్ కోహ్లీ డివిలియర్స్- కోహ్లీ
పాట్ కమిన్స్ కోహ్లీ - కోహ్లీ
రోహిత్ శర్మ కోహ్లీ - రోహిత్
డేవిడ్ వార్నర్ రోహిత్ - రోహిత్
డేయిల్ స్టెయిన్ రోహిత్ - రోహిత్

# దులీప్ ట్రోఫీకి ఎంపికైన రింకు సింగ్..



ఢిల్లీ: దులీప్ ట్రోఫీలో రెండో రౌండ్ మ్యాచ్లు సెప్టెంబరు 12 నుంచి ప్రారంభంకానున్నాయి. ఈ మ్యాచ్ల కోసం బీసీసీఐ మంగళవారం జట్లను ప్రకటించింది. బంగ్లాదేశ్తో సెప్టెంబరు 19న మొదలవనున్న తొలి టెస్టుకు ఎంపికైన ఇండియా ఎ కెప్టెన్ శుభ్మన్ గిల్, కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్, ధ్రువ్ జురెల్, కుల్దీప్ యాదవ్, ఆకాశ్ దీప్ దులీప్ ట్రోఫీ తర్వాతి రౌండ్ మ్యాచ్కు అందుబాటులో ఉండరు. ఇండియా బికి ప్రాతినిధ్యం వహిస్తున్న సర్ఫరాజ్ ఖాన్ రెండో రౌండ్ మ్యాచ్ ఆడి అనంతరం టీమ్ఇండియాతో కలుస్తాడు. ఇండియా ఎ కెప్టెన్గా గిల్ స్థానంలో మయాంక్ అగర్వాల్ను నియమించారు. ఇండియా బి జట్టులోకి రింకు సింగ్, సుయాశ్ ప్రభ్దేశాయ్లను ఎంపిక చేశారు. ఇండియా సి జట్టులో ఎలాంటి మార్పులు లేవు. కుడి చేతి బొటనవేలు గాయం నుంచి కోలుకుంటున్న సూర్యకుమార్ రెండో రౌండ్ మ్యాచ్కు అందుబాటులో ఉండట్లేదు.

రెండో రౌండ్ మ్యాచ్లకు జట్లు

ఇండియా ఎ: మయాంక్ అగర్వాల్ (కెప్టెన్), రియాన్ పరాగ్, తిలక్ వర్మ, శివమ్ దూబె, తనుష్ కొటియన్, ప్రసిద్ధ్ కృష్ణ, ఖలీల్ అహ్మద్, అవేశ్ ఖాన్, కుమార్ కుశాగ్రా, శాశ్వత్రావత్, ప్రథమ్సింగ్,అక్షయ్ వాడ్కర్, ఎస్కె రషీద్, శామ్స్ ములానీ, ఆకిబ్ ఖాన్.

ఇండియా బి: అభిమన్యు ఈశ్వరన్ (కెప్టెన్), సర్ఫరాజ్ ఖాన్, ముషీర్ ఖాన్, నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, నవదీప్ సైనీ, ముకేశ్ కుమార్, రాహుల్ చాహర్, సాయి కిషోర్, మోహిత్ అవస్తీ, జగదీశ్ నారాయణ్ (వికెట్ కీపర్), సుయాశ్ ప్రభుదేశాయ్, రింకు సింగ్, హిమాన్షు మంత్రి (వికెట్ కీపర్).

ఇండియా సి: రుతురాజ్ గైక్వాడ్ (కెప్టెన్), సాయి సుదర్శన్, రజత్ పటీదార్, హిమాన్షు చౌహాన్, హృతిక్ షోకిన్, అభిషేక్ పొరెల్, బాబా ఇంద్రజిత్, ఆర్యన్ జుయల్, మానవ్ సుతార్, విజయ్కుమార్ వైశాఖ్, అన్షుల్ కాబోజ్, మయాంక్ మార్కండే, సందీప్ వారియర్, గౌరవ్ యాదవ్.

ఇండియా డి: శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), అథర్వ తైడే, యశ్ దూబె, దేవదత్ పడిక్కల్, రికీ భుయ్, శరాంశ్ జైన్, అర్ష్దీప్ సింగ్, ఆదిత్య ఠాక్రే, హర్షిత్ రాణా, ఆకాశ్ సేన్గుప్తా, కేఎస్ భరత్ (వికెట్ కీపర్), సౌరభ్ కుమార్, సంజు శాంసన్ (వికెట్ కీపర్), నిశాంత్ సంధు, విద్వత్ కావేరప్ప.

# ఎన్ని సవాళ్లు ఎదురైనా క్రికెట్ వదల్లేదు..



చెన్నై: చెన్నై వేదికగా సెప్టెంబర్ 19-23 మధ్య భారత్, బంగ్లాదేశ్ జట్ల మధ్య ప్రారంభంకానున్న తొలి టెస్టుకు యశ్ దయాళ్ ఎంపికయ్యాడు. తన కుమారుడు జాతీయ జట్టుకు ఎంపికైనందుకు తండ్రి చంద్రపాల్ ఆనందం వ్యక్తం చేశాడు. క్రికెట్లో ఎదగడానికి యశ్ పడిన కష్టాలు, ఎదుర్కొన్న సవాళ్లను గుర్తు చేసుకున్నాడు. యశ్ భారత జట్టులో ఎంపికవ్వడం మా కుటుంబానికి గర్వకారణం. స్వతహాగా నేను క్రికెటర్ని. కాబట్టి నేను ఆడటం చూసి తాను ఆడేవాడు. చిన్నప్పటి నుంచి దేశానికి ప్రాతినిధ్యం వహించాలని కలలు కంటూ ఉండేవాడు. ఎన్ని సవాళ్లు ఎదురైనా క్రికెట్ని మాత్రం వదల్లేదు.ఇక తన కోరిక ఇప్పుడు నెరవేరనుంది. 2018లో అండర్-23కి ఎంపికై, ఇప్పటి వరకూ రంజీ ట్రోఫీ, ఐపీఎల్.. ఇలా వివిధ టోర్నీల్లో అద్భుత ప్రదర్శనలు ఇస్తూ క్రికెట్లో పురోగతి సాధిస్తున్నాడు అంటూ యశ్ని ప్రశంసించాడు చంద్రపాల్. మరోవైపు యశ్ దయాళ్ తల్లి రాధా దయాళ్ కూడా తన కొడుకు జాతీయ జట్టుకు ఎంపికవ్వడంపై ఆనందం వ్యక్తం చేసింది. 2022లో ఐపీఎల్లో అరంగేట్రం చేసిన యశ్ దయాళ్.. గుజరాత్కు ప్రాతినిధ్యం వహించాడు. తొమ్మిది మ్యాచ్లో 11 వికెట్లు పడగొట్టి మంచి ప్రదర్శన ఇచ్చాడు. కాగా, 2023 ఐపీఎల్ చివరి లీగ్లో కేకేఆర్ ఆటగాడు రింకూ సింగ్ అతని బౌలింగ్లో వరుసగా 5 సిక్సు బాదిన విషయం తెలిసిందే. దీంతో యశ్ తీవ్ర నిరాశకు గురైయ్యాడు. అయినప్పటికీ 2024లో ఆర్సీబీకి ప్రాతినిధ్యం వహిస్తూ ఆ జట్టు ప్లేఆఫ్కు అర్హత సాధించడంలో కీలకపాత్ర పోషించాడు. ఇటీవలే జరిగిన దులీప్ ట్రోఫీ తొలి మ్యాచ్లో యశ్ మంచి ప్రదర్శన చేశాడు. రెండు ఇన్నింగ్స్లో 89 పరుగులు ఇచ్చి నాలుగు వికెట్లు తీశాడు. తన కెరీర్లో ఆడిన 24 మ్యాచ్లో 28.89సగటుతో 76 వికెట్లు తీశాడు. అందులో ఐదు వికెట్ల ప్రదర్శన కూడా ఒకటి. బంగ్లాదేశ్తో జరిగే టెస్ట్ మ్యాచ్లో ఇప్పటికే సీనియర్లు బుమ్రా, సిరాజ్ ఉన్నారు. ఇక టెస్ట్లో యశ్ అరంగేట్రం ఎలా ఉండనుందో అని అందరిలో ఆసక్తి నెలకొంది.

# 'దేవర' థియేట్రికల్ ట్రైలర్

మ్యాన్ ఆఫ్ మాసెస్ టైటిల్ పాత్రలో నటిస్తోన్న భారీ బడ్జెట్ చిత్రం 'దేవర'. కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్నారు. అభిమానులు సహా అందరూ ఎంతో ఆతృతగా ఈ సినిమా కోసం వెయిట్ చేస్తున్నారు. నందమూరి కళ్యాణ్ రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువ సుధ ఆర్ట్స్ పతాకాలపై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ.కె ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సినిమాటోగ్రాఫర్ ఆర్.రత్నవేలు, ఎడిటర్ శ్రీకర్ ప్రసాద్, ప్రొడక్షన్ డిజైనర్ సాబు శిరిల్ వంటి స్టార్ టెక్నీషియన్స్ ఈ చిత్రానికి వర్క్ చేస్తున్నారు. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోన్న ఈ సినిమాలో మరో బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీఖాన్ కీలక పాత్రలో నటించారు. ఇప్పటి వరకు ఈ సినిమా నుంచి విడుదలైన మూడు సాంగ్స్‌కు ఎక్స్‌ట్రార్డినరీ రెస్పాన్స్ వచ్చింది. ఈ క్రమంలో మంగళవారం మేకర్స్ 'దేవర' మూవీని థియేట్రికల్ ట్రైలర్‌ను ముంబైలో ఘనంగా నిర్వహించారు. నిర్మాత కరణ్ జోహార్, అనిల్ తడాని సహా పలువురు ప్రముఖులు వేడుకకు హాజరయ్యారు. 2 నిమిషాల 35 సెకన్లున్న ఈ ట్రైలర్ మాస్ ఎలిమెంట్స్ ప్యాక్డ్‌గా ఉంది. ఎన్టీఆర్ అభిమానులకు, యాక్షన్ మూవీ లవర్స్ కోరుకునే అంశాలతో నిండి ఉంది. ఈ మూవీ కోసం దర్శకుడు కొరటాల శివ క్రియేట్ చేసిన ప్రత్యేకమైన ప్రపంచం, ఆయన విజన్ అద్భుతంగా ఉన్నాయి. ట్రైలర్‌ను గమనిస్తే ప్రకాష్ రాజ్ గంభీరమైన వాయిస్ ఓవర్‌తో ప్రారంభమైంది. తీరప్రాంతంలో ఎలాంటి భయాలు లేని ప్రజలు నివసిస్తుంటారు. అక్కడ ఉండే భైరా (సైఫ్ అలీఖాన్) ఓ క్రూరమైన గ్యాంగ్‌తో ఆకృత్యాలకు పాల్పడుతుంటాడు. ఇలాంటి కొంత మంది కరుడుగట్టిన గ్రామస్థులకు భయాన్ని పరిచయం చేస్తాడు 'దేవర' (ఎన్టీఆర్) . ఆ గ్రామాన్ని పెను ప్రమాదం నుంచి రక్షించే పవర్‌ఫుల్ పాత్రలో ఎన్టీఆర్ పాత్ర మనకు పరిచయం అవుతుంది.





మెరుపై వచ్చిండే.. మడత పెట్ట వచ్చిండే.. మనసు పెట్టి వచ్చిండే.. అంటూ పక్కా మాస్ బీట్‌తో అమ్మాయి పాడే పాట వింటుంటే అందరూ స్టెప్పులేయాలనిపిస్తోంది. ఇంతకీ అంతలా అందరినీ మడత పెట్టేలా వచ్చిందెవరో తెలుసుకోవాలంటే 'వేట్టైయాన్ – ది హంటర్' సినిమా చూసేయాల్సిందేనంటున్నారు మేకర్స్. సూపర్‌స్టార్ రజినీకాంత్ హీరోగా భారీ బడ్జెట్ చిత్రాలను రూపొందిస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తోన్న ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపొందుతోన్న భారీ బడ్జెట్ చిత్రం 'వేట్టైయాన్ – ది హంటర్'. 'వేట్టైయాన్ – ది

## 'వేట్టైయాన్ – ది హంటర్' లిరికల్

హంటర్' సినిమాను ప్రపంచ వ్యాప్తంగా అక్టోబర్ 10న భారీ ఎత్తున విడుదల చేస్తున్నారు. టి.జె.జ్ఞానవేల్ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. బ్లాక్ బస్టర్ చిత్రాలు 2.0, దర్బార్, లాల్ సలామ్ వంటి చిత్రాల తర్వాత రజినీకాంత్, లైకా ప్రొడక్షన్స్ కలయికలో రాబోతున్న నాలుగో సినిమా 'వేట్టైయాన్– ది హంటర్'. పేట, దర్బార్, జైలర్ చిత్రాలకు పుట్ స్టాపింగ్ ట్యూన్ అందించి మెప్పించిన మ్యూజిక్ డైరెక్టర్ అనిరుద్ రవిచందర్ నాలుగో సారి రజినీకాంత్ వేట్టైయాన్ సినిమాకు మ్యూజిక్ అందిస్తున్నారు. 'మనసిలాయో..' అంటూ సాగే ఈ పాట వింటుంటే ఎనర్జిటిక్ బీట్‌తో సాగుతుంది. రజినీకాంత్, మంజు వారియర్ మధ్య వచ్చే పాట అని తెలుస్తుంది.

## 'సారంగపాణి జాతకం' షూటింగ్ పూర్తి

'జెంటిల్‌మన్', 'సమ్మోహనం' వంటి విజయవంతమైన సినిమాల తర్వాత మోహనకృష్ణ ఇంద్రగంటి, శివలెంక కృష్ణప్రసాద్ కలయికలో రూపొందుతున్న చిత్ర%శీ% 'సారంగపాణి జాతకం'. ప్రియదర్శి , రూప కొడువాయూర్ జంటగా నటించారు. సినిమా చిత్రీకరణ పూర్తి అయ్యింది. చిత్ర నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ మాట్లాడుతూ... "ఇటీవల ప్రియదర్శి బర్త్ డే సందర్భంగా విడుదల చేసిన ఫస్ట్ లుక్, టైటిల్ పోస్టర్‌కు అద్భుతమైన స్పందన లభించింది. మనిషి భవిష్యత్తు అతని చేతి రేఖల్లో ఉంటుందా? లేదా అతను చేసే చేతల్లో ఉంటుందా? అనే ప్రశ్నకు జవాబు ఇచ్చే ఓ పరిపూర్ణ హాస్యరస



చిత్రం 'సారంగపాణి జాతకం'. నేటితో చిత్రీకరణ పూర్తయింది. హైదరాబాద్, రామోజీ ఫిల్మ్ సిటీ, విశాఖ పరిసర ప్రాంతాల్లో 5 షెడ్యూళ్లలో సినిమా పూర్తి చేశాం. ఈ నెల 12 నుంచి డబ్బింగ్ కార్యక్రమాలు ప్రారంభిస్తాం. నాకు ఎప్పటి నుంచో పూర్తి స్థాయి వినోదాత్మక సినిమా తీయాలని ఉండేది. మా సంస్థలో జంధ్యాల గారి డైరెక్షన్‌లో ఓ సినిమా చేయాలని అనుకున్నాను. కానీ, కుదరలేదు. ఆయన మా సంస్థలో రెండు విజయవంతమైన చిత్రాలు 'చిన్నోడు – పెద్దోడు', 'ఆదిత్య 369' సినిమాలకు డైలాగ్స్ రాశారు కానీ, సినిమా చేయించుకోలేకపోయా. ఆ లోటు ఇన్నేళ్లకు భర్తీ అయ్యింది. మా సంస్థలో రెండు విజయవంతమైన సినిమాలు తీసిన మోహనకృష్ణ ఇంద్రగంటితో పూర్తిస్థాయి వినోదాత్మక సినిమా చేయడం మాకు ఆనందంగా ఉంది. మా సంస్థలో 'సారంగపాణి జాతకం' గుర్తుండిపోయే సినిమా అవుతుంది. ఖర్చు పరంగానూ, టెక్నికల్ పరంగానూ ఎక్కడా రాజీ పడకుండా ఈ సినిమా చేస్తున్నాం " అని చెప్పారు.

## వరద బాధితులకు అండగా నిలిచిన తొలి తమిళ హీరో



ఆపదలో వున్న వారికి ఆపన్నహస్తం అందించడానికి బాషా పరిమితులు, ప్రాంతీయ భేదాలు వుండవు. కష్టాల్లో వున్న వారిని ఆదుకోవాలనే మంచి హృదయం వుంటే చాలు. ఇప్పుడు అలాంటి కోవలోకి వస్తాడు తమిళ కథానాయకుడు శింబు. గతంలో కూడా పలు సార్లు తన మంచితనాన్ని సహృదయతను చాటుకున్న ఈ తమిళ కథానాయకుడు మరోసారి తన ఉదారతను చాటాడు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు, వరద ముంపులో చిక్కుక్కుని సహాయం కోసం ఎదురు చూస్తున్న వరద బాధితులకు కోసం రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు అహర్నిశాలు శ్రమిస్తూ వారిని ఆదుకుంటున్నారు. ఇక వారి వరద వల్ల సర్వం కోల్పోయిన బాధితుల కోసం హీరో శింబు ఏపీ, తెలంగాణ రాష్ట్రాల ముఖ్యమంత్రుల సహాయనిధికి తన వంతు సహాయంగా ఆరు లక్షల విరాళం ప్రకటించారు. వరదల వల్ల త్రీవం గా నష్టం పోవడం తనకు ఎంతో భాదను కలిగిస్తుందని, అందరూ త్వరిత గతిన ఈ విపత్తను నుండి బయటపడాలని ఆ దేవుడ్ని కోరుకుంటున్నానని తెలిపారు శింబు.

## వీఎన్ ఆదిత్య, ఓ. ఎం. జీ ప్రొడక్షన్స్ మూవీ స్పెషల్ పోస్టర్



టాలీవుడ్‌కు పలు సూపర్ హిట్ చిత్రాలను అందించిన టాలెంటెడ్ డైరెక్టర్ వీఎన్ ఆదిత్య కొత్త చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈ సినిమాను ఓ. ఎం. జీ ప్రొడక్షన్స్ బ్యానర్ పై, ఏయు ఐ సమర్పణలో డాక్టర్ మీనాక్షి అనిపిండి నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో బ్యూటిఫుల్ హీరోయిన్ కేథరీన్ ట్రెసా కీలక పాత్రలో నటిస్తున్నారు. ఈ రోజు కేథరీన్ ట్రెసా పుట్టినరోజు సందర్భంగా ఆమెకు బర్త్ డే విశెస్ చెబుతూ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌లో కేథరీన్ ట్రెసా అందంగా కనిపిస్తూ ఆకట్టుకుంటోంది. ప్రేక్షకులకు నచ్చే అన్ని అంశాలతో స్ట్రాంగ్ కంటెంట్ తో ఈ సినిమాను దర్శకుడు వీఎన్ ఆదిత్య రూపొందిస్తున్నారు. ఈ చిత్రంలో ఎంతోమంది దేశ, విదేశాల కొత్త నటీనటులకు అవకాశం కల్పిస్తున్నారు.

## 13న స్ట్రీమింగ్ కానున్న 'రఘు తాత'

మహానటి కీర్తి సురేష్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం రఘు తాత. హొంబళే ఫిల్మ్స్ బ్యానర్ మీద విజయ్ కిరగందూర్ నిర్మించిన ఈ చిత్రానికి సుమన్ కుమార్ దర్శకత్వం వహించారు. ఈ మూవీకి ఆడియెన్స్ థియేటర్లో మంచి రెస్పాన్స్‌ను ఇచ్చారు. ప్రస్తుతం ఈ చిత్రం ఓటీటీలోకి రాబోతోంది. సెప్టెంబర్ 13 నుంచి ఈ చిత్రం జీ5లో స్ట్రీమింగ్ కాబోతోంది. తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో అందుబాటులో ఉండనుంది. ఓటీటీ రిలీజ్ డేట్ ప్రకటించిన ఈ తరుణంలో కీర్తి సురేశ్ మాట్లాడుతూ.. 'నమ్మిన దాని కోసం నిలబడే ఓ ధైర్యశాలి పాత్రను రఘు తాత చిత్రంలో పోషించడం ఆనందంగా ఉంది. ఆ పాత్రకు జీవం పోయడం ఓ సవాలుగా అనిపించింది. జీ5లో ఈ ఆకర్షణీయమైన కథనం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులకు చేరువ అవుతుండటం సంతోషంగా ఉంది' అని అన్నారు.



## సెప్టెంబర్ 12న ఈటీవి విన్ లో మా 'కమిటీ కుర్రోళ్ళు' రీరిలీజ్

నిహారిక కొణిదెల సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ ఎల్.ఎల్.పి, శ్రీరాధా దామోదర్ స్టూడియోస్ బ్యానర్స్‌పై రూపొందిన చిత్రం 'కమిటీ కుర్రోళ్ళు'. ఈ సినిమాకు యదు వంశీ దర్శకత్వం వహించారు. ఆగస్ట్ 9న విడుదలైన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకుల ఆదరణతో బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకుంది. ఈ చిత్రం సెప్టెంబర్ 12నుంచి ఈటీవి విన్ ఓటీటీలో స్ట్రీమింగ్ కానుంది. ఈ



సందర్భంగా 'కమిటీ కుర్రోళ్ళు' టీం ప్రీ స్ట్రీమింగ్ సెలబ్రేషన్స్ ని గ్రాండ్ గా నిర్వహించింది. నిహారిక కొణిదెల మాట్లాడుతూ.. మా సినిమాని ఇంత పెద్ద హిట్ చేసిన ఆడియన్స్ కి మరోసారి థాంక్ యూ సో మచ్. నా ఇండస్ట్రీ జర్నీ ఈటీవీ డీ జూనియర్స్ షో తో స్టార్ట్ చేశాను. నన్ను ఆడియన్స్ కి పరిచయం చేసిన ఈటీవీకి థాంక్ యూ సో మచ్. ఈటీవిలో వచ్చే కంటెంట్ మీ మా మన అనుకునేలా వుంటుంది.'కమిటీ కుర్రోళ్ళు' అలాంటి సినిమానే. మీ సినిమాలా అనుకొని తీశాం. ఈ సినిమా ఈటీవీలో రావడం మేము తీసుకున్న బెస్ట్ డెసిషన్. సెప్టెంబర్ 12న ఈటీవి విన్ లో మా 'కమిటీ కుర్రోళ్ళు' రీరిలీజ్ అవుతుంది. థియేటర్ లో ఎలా అయితే పండగ, జాతరలా ఎంజాయ్ చేశారో, ఈటీవీ విన్ లో కూడా చూసి అలానే ఆదరిస్తారని కోరుకుంటున్నాను' అన్నారు.

## 'ఉత్సవం' కమర్షియల్ ఎలిమెంట్స్ వున్న రూటెడ్ స్టోరీ

దిలీప్ ప్రకాష్, రెజీనా కసాండ్రా లీడ్ రోల్స్ లో అర్జున్ సాయి రచన, దర్శకత్వం వహించిన తెలుగు డ్రామా 'ఉత్సవం'. హార్న్‌బిల్ పిక్చర్స్‌పై సురేష్ పాటిల్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రకాష్ రాజ్ , నాజర్, రాజేంద్రప్రసాద్, బ్రహ్మానందం కీలక పాత్రలు పోషిస్తున్నారు. టీజర్, ట్రైలర్ సాంగ్స్ తో ఈ సినిమా ఇప్పటికే పాజిటివ్ బజ్ క్రియేట్ చేసింది. మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా ఈ సినిమా ఏపీ, తెలంగాణలో గ్రాండ్ గా రిలీజ్ కాబోతోంది. సెప్టెంబర్ 13న సినిమా ప్రేక్షుకుల ముందుకు వస్తోంది.



ఈ నేపథ్యంలో హీరోయిన్ రెజీనా కసాండ్రా విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

'ఉత్సవం'లో మిమ్మల్ని ఆకట్టుకున్న ఎలిమెంట్స్ ఏమిటి ?,

డైరెక్టర్ అర్జున్ సాయి ఈ కథ నెరేటివ్ చేసినప్పుడు వెరీ బ్యూటీఫుల్ గా అనిపించింది. ఈ కథలో సోల్ వుంది. నాటక రంగం గురించి ఆయన చాలా రిసెర్చ్ ఈ కథని రాసుకున్నారు. అలాగని ఇది సందేశాత్మక చిత్రం కాదు. అన్నీ కమర్షియల్ ఎలిమెంట్స్ వున్న రూటెడ్ స్టోరీ ఇది. అది నాకు చాలా నచ్చింది. అర్జున్ సాయి సెన్సిబుల్ డైరెక్టర్. ఆడియన్స్‌కి థియేటర్స్‌కి తీసుకురావడానికి ఎలిమెంట్స్ కావాలో తెలిసిన డైరెక్టర్. చాలా అద్భుతమైన నటులు ఇందులో వున్నారు. అలాగే డీవోపీగా రసూల్ గారు, మ్యూజిక్ అనూప్ రూబెన్స్.. ఇలా అన్నీ చక్కగా కుదిరాయి.

ఇందులో మీ క్యారెక్టర్ ఎలా వుండబోతోంది?

ఇందులో నేను కార్పోరేట్ ఎంప్లాయ్‌గా కనిపిస్తాను. తనకి లవ్ మీద పెద్ద ఇంప్రెషన్ వుండదు. చాలా ఇండిపెండెంట్. నా క్యారెక్టర్ ఇండిపెండెంట్ విమెన్ రిలేట్ చేసుకునేలా వుంటుంది. కథలో చాలా కీలకంగా వుంటుంది. ఈ క్యారెక్టర్ చేయడం చాలా రిఫ్రెషింగ్ గా అనిపించింది.

మీరు చిన్నప్పుడు స్టేజ్ ప్లేస్ చేసేవారా?

నాకు చిన్నప్పటి నుంచి స్టేజ్ ప్లేస్ ఇష్టం. స్కూల్, కాలేజ్ డేస్ లో ప్లేస్ చేశాను. ఈ సినిమాలో రంగస్థలం నటులు గురించి చాలా అద్భుతమైన సన్నివేశాలు వున్నాయి. అవన్నీ ఆడియన్స్ ని హత్తుకునేలా వుంటాయి.

దిలీప్ ప్రకాష్ గురించి ?

దిలీప్ హార్డ్ వర్కింగ్ యాక్టర్. చాలా పాజిటివ్ సోల్. ఎప్పుడూ పాజిటివ్ మైండ్ సెట్ తో వుంటారు. ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డారు. తనతో వర్క్ చేయడం చాలా ఎంజాయ్ చేశాను. తనకి మంచి సక్సెస్ రావాలని కోరుకుంటున్నాను. ఈ సినిమాలో పని చేసిన అందరూ చాలా సిన్సియర్ గా పని చేశారు.

## 'ARM' విజువల్ ఫీస్ట్‌లా వుంటుంది హీరో టోవినో థామస్

స్టార్ హీరో టోవినో థామస్ మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా పాంటసీ ప్రాజెక్ట్"తో ప్రేక్షకులను ఎంటర్ టైన్ చేయడానికి సిద్ధంగా వున్నారు. టోవినో థామస్ 50మైల్ స్టోన్ మూవీగా వస్తున్న ఈ చిత్రంలో కృతి శెట్టి, ఐశ్వర్య రాజేష్, సురభి లక్ష్మి హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. డెబ్యు



టెంట్ జితిన్ లాల్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని డాక్టర్ జకారియా థామస్‌తో కలిసి మ్యాజిక్ ఫ్రేమ్స్, యుజిఎమ్ మోషన్ పిక్చర్స్ బ్యానర్లపై లిస్టిన్ స్టీఫెన్ నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రాన్ని తెలుగులో మైత్రీ మూవీ మేకర్స్ డిస్ట్రిబ్యూటర్స్ గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. సెప్టెంబర్ 12న విడుదల కానుంది. ఈ సందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్ చాలా గ్రాండ్ గా జరిగింది. హీరో టోవినో థామస్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. మైత్రీ మూవీ మేకర్స్ అంటే ఒక బ్రాండ్. వారు మా సినిమాని తెలుగులో రిలీజ్ చేయడం హానర్ గా భావిస్తున్నాం. దర్శకుడు ఈ కథ చెప్పి మూడు క్యారెక్టర్స్ ప్లే చేయమని అడిగినప్పుడు.. మూడు క్యారెక్టర్స్ ని చేయగలనా ? అని అలోచించాను. మరో ఇద్దరు యాక్టర్స్‌ని తీసుకోవచ్చు కదా అని అడిగాను. మూడు పాత్రలని నేనే ఎందుకు చేయాలో వారు చెప్పిన తర్వాత కన్విన్స్ అయ్యాను. ఆక్కడ నుంచి ఈ సినిమా ఒక డ్రీంలా జరిగింది. మరో మూడు రోజుల్లో ఆ డ్రీం నిజం కాబోతోంది. ఈ సినిమాపై మేమంతా చాలా నమ్మకంగా వున్నాం. సినిమా మీకు నచ్చుతుంది. సినిమా మీకు నచ్చితే ప్లీజ్ స్ప్రెడ్ ది వర్డ్. అది మాకు చాలా హెల్ప్ అవుతుంది. థాంక్ యూ సో మచ్' అన్నారు.

## అక్టోబర్ 12న 'జనక అయితే గనక'

వెర్సటైల్ యాక్టర్ సుహాస్, సంగీర్తన హీరో హీరోయిన్లుగా రూపొందిన చిత్రం 'జనక అయితే గనక'. శిరీష్ సమర్పణలో దిల్‌రాజు ప్రొడక్షన్స్ పతాకంపై హర్షిత్‌రెడ్డి, హన్షితరెడ్డి నిర్మించారు. వెర్సటైల్ యాక్టర్ సుహాస్ హీరోగా నటించారు. సందీప్ రెడ్డి బండ్ల డైరక్ట్ చేశారు. ఈ సినిమా కొత్త రిలీజ్ డేట్‌ను మేకర్స్ ప్రకటించారు. దసరా సందర్భంగా 'జనక అయితే గనక' చిత్రాన్ని అక్టోబర్ 12న విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా ఇంట్రెస్టింగ్ వీడియో క్రియేట్ చేసి రిలీజ్ చేశారు. వీడియో గమనిస్తే..'జనక అయితే గనక' ఓవర్‌సీస్ హక్కులు సొంతం చేసుకున్న



హీరో సుహాస్‌కి అందరూ ఫోన్ చేసి సినిమా రిలీజ్ డేట్ ఎప్పుడని అడుగుతుంటారు. వీరి గోల భరించలేక.. నిర్మాత దిల్ రాజుకి సుహాస్ ఫోన్ చేసి రిలీజ్ డేట్ గురించి అడగటం.. ఆయన దానికి మాట్లాడుతూ మన సినిమా ఫ్యామిలీ ఆడియెన్స్‌కు కనెక్ట్ అయ్యే సబ్జెక్ట్ కాబట్టి దసరా సందర్భంగా అక్టోబర్ 12న 'జనక అయితే గనక' చిత్రాన్ని విడుదల చేయబోతున్నట్లు తెలియజేశారు.

## సామాన్య జీవితాలకు దగ్గరగా ఉండే 'లైఫ్ స్టోరీస్'

అక్షన్ ఎంటర్‌టైన్‌మెంట్ సమర్పణలో వస్తున్న సినిమా లైఫ్ స్టోరీస్. జీవితంలోని చిన్న, రోజు వారీ క్షణాల్ని మనసుకు హత్తుకునే విధంగా చిత్రీకరణతో ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా తీసిన ఒక సంకలన చిత్రం. సెప్టెంబరు 14న విడుదలవుతున్న ఈ చిత్రం ప్రేమ, స్థితిస్థాపకత మరియు అనుబంధం యొక్క చిన్న చిన్న విషయాలను ప్రతిబింబించే వివిధ వయసుల వ్యక్తుల నుండి విభిన్న కథలను తీసుకుని తీసిన సినిమా. సాంప్రదాయక కథనాలలా కాకుండా, లైఫ్ స్టోరీస్ సింప్లిసిటీగా ఉండే సాధారణ విషయాలలో అందాన్ని కనుగొంటుంది, సాధారణ సంఘటనలు మన జీవితాలపై ఎలా తీవ్ర ప్రభావం చూపగలవో చూపిస్తుంది. యాని మేటర్ నుంచి లైవ్–యాక్షన్ ఫిల్మ్ మేకింగ్‌లో తన నైపుణ్యాన్ని చూపిస్తూ ఉజ్వల్ కశ్యప్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం దృశ్యమాన కథనాన్ని భావోద్వేగ లోతుతో మిళితం చేసింది.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044